అనుదినం... జనస్వరం

మెదక్-సంగారెడ్డి-సిద్దిపేట

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ప్రత్యేక సంచిక

8 పేజీలు

మంగళవారం 12 సెప్టెంబర్ 2023

నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మీ ఇంటి బిడ్డనై వస్తున్న..

ఆశీర్వదించండి





నవతెలంగాణ దుబ్బాక, దుబ్బాక రూరల్

కాంగ్రెస్ పార్టీ పెద్దల ఆశిస్సులు, నియోజకవర్గం ప్రజల అండదండలు తనపై మెండుగా ఉన్నాయని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ వస్తుందని కత్తి కార్తీకగౌడ్ ధీమా వ్యక్తంచేశారు. పార్టీలో చిన్న, పెద్ద కార్యకర్తలను కలుపుకుంటూ ప్రజల్లో మంచి గుర్తింపు సంపాదించుకున్న కత్తి కార్తీక గౌడ్ అనతి కాలంలోనే తనకంటూ నియోకవర్గస్థాయిలో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ నాయకురాలు, ఎన్నికల బరిలో తనకే అధిష్టానం టికెట్ ఇస్తానంటున్న కత్తి కార్తీక గౌడ్‌తో నవతెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూ..

బాల్యం- విద్యాభ్యాసం

ఉమ్మడి మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం పరిధిలోని ముసాయిపేట మండలానికి చెందిన రవిజ్యోతి సికింద్రాబాద్‌కు చెందిన ప్రముఖ వాలీబాల్ క్రీడాకారుడు, సౌత్ సెంట్రల్ రైల్వే రిటైర్డ్ అధికారి బైరగౌనీ రామ్మోహన్‌ల కూతురు కార్తీక గౌడ్ తేదీ: 4-01-1981లో జన్మించారు. టెన్త్, ఇంటర్ పూర్తి చేశారు. బీఆర్ ఆర్కీటెక్ చేసి లండన్లోని యునివర్సిటీ ఆఫ్ గ్రీన్విజ్ ఎంఎస్సీ పూర్తీ చేసి ఆర్కీటెక్ విభాగంలో బిల్డింగ్ ప్లానింగ్ చేస్తూ వృత్తిలో రాణించారు కార్తీక గౌడ్.

తెలంగాణ యాస భాషాతో యాంకర్‌గా పరిచయం

2011లో వీ6 ఛానల్ ద్వారా నా తెలంగాణ యాస- భాషా ద్వారా యాంకర్‌గా బుల్లితెరపై అరగెట్రం చేశారు బైరగౌని కార్తీకగౌడ్. తెలంగాణ ఉద్యమ సమయంలో సమాజానికి తెలంగాణ భాషాను అనర్గళంగా మాట్లాడి పలు రకాల టీవీ షోల ద్వారా తెలంగాణ



ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాలను సమాజానికి తెలియజేశారు. చురగ్గా తన షోలకు మంచి ఫాలోయింగ్ పెంచుకుంటూ వచ్చారు. ఆమెకు తెలంగాణ ప్రజలు పెట్టిన పేరు కత్తి కార్తీక. సమాజంలో జరుగుతున్న రుగ్మతలను షోల ద్వారా ఆకట్టుకుంటూ వచ్చారు. విద్యార్థులతో సైతం ఫన్ మస్తీ విత్ కత్తి కార్తీక షో లు చేసి టెలివిజన్ రంగంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు. ఇప్పటికీ ఆమెను తెలంగాణలో గుర్తు పట్టని వారంటూ ఉండరు బహుశా..

యాంకర్ నుంచి రాజకీయంలోకి ఇలా..

2020 దుబ్బాక ఉప ఎన్నికల్లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. తర్వాత 2022 ఫిబ్రవరి లో గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ద్వారా రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు కత్తి కార్తీక గౌడ్. తరవాత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తో కలిసి కన్యా కుమారీ టూ కాశ్మీర్ వరకు 4వేల 79కిలో మీటర్లు భారత్ జొడో యాత్రలో పాల్గొన్నారు. తదుపరి దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి అనునిత్యం కృషి చేస్తున్నారు కత్తి కార్తీకగౌడ్. కార్తీక ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరోనా సమయంలో కన్స్ట్రక్షన్ విభాగంలో పని చేసే కూలీలకు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి భోజన సదుపాయాలు కల్పించారు. ట్రైనింగ్ వర్కర్లకు, ప్రయాణాలు చేసే వారికి సైతం కరోనా క్లిష్ట పరిస్థితుల్లో ప్రజలకు తన ఫౌండేషన్ ద్వారా సేవలు చేస్తూ న్యుట్రియేషన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా తన మంచి మనసును చాటుకున్నారు. ఇటీవల నియోజకవర్గంలో రాజీవ్ గాంధీ జన్మదిన సందర్భంగా హైదరాబాద్‌లో పేరొందిన హాస్పటల్ యాజమాన్యంతో మాట్లాడి 15 మంది నిపుణులతో కలిసి ఇక్కడి ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి సుమారు 1500 లకుపైగా ప్రజలకు ఉచిత మందులు అద్దాలను పంపిణీ చేసి అందరి మనసు గెలుచుకున్నారు కత్తి కార్తీక గౌడ్.

ఇలా 108గా పేరు..

పేద మధ్య తరగతి ప్రజలు నిత్యం ఏదో ఒక ఇబ్బందులతో ఓ పక్క సతమతం అవుతూ.. మరో పక్క దురదృష్టవశాత్తు దుబ్బాక నియోజకవర్గంలో అనారోగ్యంతో పాటు పలు కారణాలతో మృతి చెందుతున్నారు. ఈ విషయం తెలుసుకుని పార్టీ కుటుంబాలను కలిసి పరామర్శిస్తూ తగినంత సహాయం చేస్తూ నేనున్నానంటూ వారింట్లో కూతురిగా వారీ కష్ట సుఖాలను పంచుకుంటున్నారు కత్తి కార్తీక గౌడ్. ఎవరికీ ఎప్పుడూ ఏ ఆపద వచ్చినా 108 లాగా తన సేవను ఫౌండేషన్ ద్వారా చేస్తున్నారు. అంబులెన్స్ ఐనా కొన్ని పరిస్థితుల రీత్యా లేటుగా వస్తుండొచ్చు.. కత్తి కార్తీక మాత్రం పోన్ కొట్టగానే వాలిపోతున్నారనే టాక్ జనాల్లో వినిపిస్తోంది.







ఎమ్మెల్యే టికెట్ బరిలో కత్తి



నవతెలంగాణ దుబ్బాక, దుబ్బాక రూరల్

కాంగ్రెస్ పార్టీలో చేరిన 8 నెలల్లోనే కార్యకర్తలను, దుబ్బాక నియోజకవర్గం ప్రజలను మచ్చిక చేసుకోవడంలో నిత్య నూతన ప్రయత్నాలు చేస్తున్నారు కత్తి కార్తీక గౌడ్. ఆర్కిటెక్ విభాగంలో బిల్డింగ్ ప్లానింగ్ వృత్తి ఎంచుకుని ఆ రంగంలో తనదైన ముద్ర వేసుకున్నారు. కత్తి కార్తీక ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలో ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు చేయించి వారి మన్ననలు పొందారు. కాంగ్రెస్ పార్టీలో దుబ్బాక నియోజకవర్గం నాయకురాలిగా క్రియాశీలకంగా పని చేస్తూ ఎల్లప్పుడు పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. మరోపక్క బీజేపీ. బీఆర్ఎస్ పార్టీల్లో అసమ్మతి నేతలతో చర్చలు జరుపుతూ కాంగ్రెస్‌లోకి చేర్చుకుంటున్నారు. తాజాగా దుబ్బాక నియోజకవర్గంలో తన ముఖచిత్రంతో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పెరిగినట్లు భావిస్తున్నారు. దుబ్బాక ఎమ్మెల్యే టికెట్ రేసులో ఉన్న కత్తి కార్తీకగౌడ్‌తో నవతెలంగాణ ముఖాముఖీ..

ప్రశ్న: రానున్న ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని భావిస్తున్నారా?

జవాబు: అవును కచ్చితంగా వస్తుంది. దీంట్లో ఇలాంటి సందేహం అక్కర్లేదు

ప్రశ్న: నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత పరిస్థితి ఎలా ఉంది?

జవాబు: కాంగ్రెస్‌కు క్యాడర్ ఉంది. ప్రజలను ఉత్తేజ పరిచేలా ప్రయత్నాలు గట్టిగా చేస్తున్నాం.

ప్రశ్న: దుబ్బాక టికెట్ మీకే వస్తుందని అనుకోవచ్చా?

జవాబు: కచ్చితంగా మాకే వస్తుందని ఆశిస్తున్నాం. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పార్లమెంట్ వైజ్‌గా చూస్తే బీసీల వారీగా చూస్తే రెండు అవకాశాలు ఉన్నాయి.

ప్రశ్న: 20 ఏళ్లుగా ఇక్కడ కాంగ్రెస్ గెలిచిన సందర్భాలు లేవు..

జవాబు: అవును వాస్తవమే. వైయస్సార్ ఉన్న సమయంలో టీడీపీ గెలిచింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో గెలుపు కాంగ్రెస్ ముందుంది.

ప్రశ్న: ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలంటే ఏయే అంశాలు చూపదల్చుకున్ననారు?

జవాబు: బీసీ మహిళగా అవకాశం ఉంది. 8 నెలల్లోనే తిరిగి క్యాడర్‌ను పుంజుకునేలా ప్రయత్నం చేశాం.

ప్రశ్న: వ్యక్తిగతంగా మీరు చేస్తున్న సేవా కార్యక్రమం ఏంటి?

జవాబు: కరోనా సమయంలో ఆహార పదార్థాలను పంచాం. తాజాగా కత్తి కార్తీక ఫౌండేషన్ ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నాం. పార్టీలో కూడా క్రియాశీలకంగా పని చేస్తున్నా.

ప్రశ్న: ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మీరు ప్రాధాన్యత ఇచ్చి పనులేవి?

జవాబు: బీఆర్ఎస్ పాలనలో విద్యా, వైద్యం, రోడ్లు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయి. నియోజకవర్గంలో చేసిన పర్యటనలో మా దృష్టికి చాలా సమస్యలు వచ్చాయి. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ఈ అంశాలతో పాటు ప్రజలకు మా పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తా

ప్రశ్న:: తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనపై మీ అభిప్రాయం?

జవాబు: రైతులు, పెన్షన్‌దారులను టార్గెట్ చేసుకొని బీఆర్ఎస్ పాలన సాగిస్తోంది. తొమ్మిదేళ్ల ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ఈ ప్రభుత్వం విఫలమైంది. కేజీ టు పీజీ విద్య ఈ నియోజవర్గంలో లేదు. ఇక మన ఊరు మన బడి పనులు నత్తనడన సాగుతున్నాయి. జెడ్పీహెచ్ ఎస్ నార్సింగ్ స్కూల్లో 450 మంది చదువుతున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు ప్రభుత్వం కల్పించలేక పోవడం సిగ్గు చేటు. విద్యార్థులకు సరిపడా టీచర్లు లేరు. బీడీలు చేసే మహిళలకు హెల్త్ ఇన్సూరెన్స్, ఇంటికి రెండేసి పెన్షన్ ఇస్తే వారు చేస్తున్న కష్టానికి ఎంతో కొంత చేయూత నిచ్చే ఆస్కారం ఉండేది. 51 శాతం ఉన్న ఇక్కడి ఓటర్లకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలి. ఇంటికో ఉద్యోగం,బీడీ కార్మికులు చేస్తున్న 500 బీడిలకు 100 రూపాయలు చెల్లించడం సరైంది కాదు. ఇంకా అదనంగా రేట్లు పెంచి వారి జీవితాల్లో వెలుగులు నింపాల్సిన అవసరం ఉంది.

ప్రశ్న:: దళిత బంధు, బీసీ బంధు పథకాలపై మీరేమి అనుకుంటున్నారు?

జవాబు: హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో భాగంగా దళిత బంధుకు సీఎం కేసిఆర్ ప్రతి దళితులకు రూ. 10 లక్షలు ఇస్తానని చెప్పి ఇచ్చిన దరఖాస్తులో ఒక్కరిద్దరికి ఇచ్చి పబ్బం గడుపుతున్నారు. బీసీ బంధు ఈ నియోజకవర్గంలో 245 మందికి మాత్రమే ఇచ్చారు. మిగతా వారికీ అన్యాయం చేశారు. తెలంగాణాలో జరుగుతున్న మరోసారి ఎన్నికల్లో గెలిచేందుకే ఈ నిర్ణయం తీసుకుంది. ఇదంతా ఎలక్షన్ స్టంట్.

ప్రశ్న: ఉప ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేపై మీ అభిప్రాయం?

జవాబు: ఎన్నికల ముందు యువతకు, దుబ్బాక ప్రజలకు బోలెడు వాగ్దానాలు చేసి గద్దనెక్కిండు. యువతకు ఉద్యోగ అవకాశాలు, నిరుద్యోగులకు పెన్షన్, రైతులకు జొడేఎడ్ల నాగలి ఉత్తముచ్చాటే. ఆయన మేనిఫెస్టోలో ఏ ఒక్కటీ నెరవేర్చలేదు.

ప్రశ్న: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకు ఏం చేయనుంది?

జవాబు: మహిళలకు రూ.4 వేల పెన్షన్, రూ.500లకే గ్యాస్, ఉచిత బస్సు సౌకర్యం, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.


నవతెలంగాణ 8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
నవతెలంగాణ
నవతెలంగాణ 8వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభ సందర్భంగా విలేఖరులకు
సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు
నవతెలంగాణ
2015-2023
ANNIVERSARY CELEBRATIONS
కిషోర్ కుమార్
1వ వార్డు కౌన్సిలర్


నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అనుదినం జనస్వరం అనే నినాదంతో ముందుకు సాగుతూ...
పేద బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడుతూ...
ప్రజా సమస్యల ను ఎప్పటికప్పుడు ప్రభుత్వం
దృష్టికి తీసుకు వస్తున్న
నవతెలంగాణ 8వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభసందర్భంగా విలేఖరులకు సిబ్బందికి
వార్షికోత్సవ శుభాకాంక్షలు
మామిండ్ల చైతన్య
మామిండ్ల స్ఫూర్తి
నవతెలంగాణ
నవతెలంగాణ
2015-2023
ANNIVERSARY CELEBRATIONS
మీ శ్రేయోభిలాషి... సిద్దిపేట జిల్లా


GMR HIGH SCHOOL
Recognised by Govt. of T.S
(CO-EDUCATION)
NURSERY to X CLASS
English Medium
Cell: 9866775959
7658955544
గుటికే మనీష్ - Ma bed
కరస్పాండెంట్ - సెక్రెటరీ


నవతెలంగాణ 8వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
అనుదినం జనస్వరం అనే నినాదంతో ముందుకు సాగుతూ...
పేద బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడుతూ...
ప్రజా సమస్యలను
ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్న
నవతెలంగాణ 8వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభసందర్భంగా విలేఖరులకు
సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు
సుధాకర్ మాయి కోడ్
రఘురామ్
సెక్రెటరీ మాయి కోడ్


నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అనుదినం జనస్వరం అనే నినాదంతో ముందుకు సాగుతూ...
పేద బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడుతూ... ప్రజా సమస్యలను
ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్న
నవతెలంగాణ 8వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభసందర్భంగా విలేఖరులకు సిబ్బందికి
వార్షికోత్సవ శుభాకాంక్షలు
నవతెలంగాణ
2015-2023
ANNIVERSARY CELEBRATIONS
నవజీవన్ స్కూల్
నర్సరి టు 7వ తరగతి వరకు
గ్రా॥ రంగంపేట, మం॥ కొల్చారం, జిల్లా మెదక్
సెల్: 9494602851


నవతెలంగాణ 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నవతెలంగాణ
2015-2023
ANNIVERSARY CELEBRATIONS
నవతెలంగాణ
అనుదినం జనస్వరం అనే నినాదంతో ముందుకు సాగుతూ...
పేద బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడుతూ... ప్రజా సమస్యలను
ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్న
నవతెలంగాణ 8వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభసందర్భంగా విలేఖరులకు సిబ్బందికి
వార్షికోత్సవ శుభాకాంక్షలు
పులిమామిడి స్రవంతి నవీన్ గుప్త
శివ్వంపేట మాజీ సర్పంచ్
గ్రా॥ & మం॥ శివ్వంపేట, మెదక్ జిల్లా













నిజాయితీకి మారుపేరు

నవతెలంగాణ-మర్కుక్



సమాజంలో నిజాలను నిర్భయంగా రాస్తూ నిజాయితీకి మారుపేరుగా నిలిచింది నవతెలంగాణ దినపత్రిక. కార్మిక, కర్షకుల పక్షాన నిలిచి నిష్పక్షపాతంగా వార్తలను ప్రచురిస్తున్నారు. నవతెలంగాణ పత్రికలో ప్రచురితమైన వార్తలు, వ్యాసాలు అందరికీ ఉపయోగపడే విధంగా ఉంటాయి. జాతీయ, అంతర్జాతీయ అంశాల పట్ల సరైన దృక్పథాన్ని ఎంచుకోవడంలో కీలక భూమిక పోషిస్తున్నది. ఎన్నో వాస్తవా లను బహిర్గతం చేస్తూ ప్రపంచ మానవాళి, సౌభాగ్యం కోసం పాటుపడుతూ, ప్రకృతి సంపదను, మానవ శ్రమ ను దోచుకునే స్వార్థపరుల గుండెల్లో గుణపంగా నిలుస్తుంది. నిష్పక్షపాతమైన ప్రజాస్వామ్యమైన వ్యవహార శైలిలో వార్తలను, కథనాలను అందిస్తూ అత్యంత ప్రజాదరణ పొందింది. ప్రభుత్వ తప్పులను, అధికారుల అవినీతిని వెలికి తీస్తూ ప్రజల పక్షాన నిలిచి కష్ట జీవులు సమస్యలను అక్షర తెలియజేస్తున్న రూపంలో నవతెలంగాణ పత్రికకు, పాత్రికేయులకు, సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు. అనేక అంశాల్ని వెలికి తీసి వాటిని వార్తల రూపంలో ప్రచురించి పరిష్కారానికి కృషి చేస్తున్న నవ తెలంగాణ దినపత్రికకు అభినందనలు.

– బబ్బూరి రాందాస్ గౌడ్,
వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్

























సామాజిక వర్గాల గొంతుక




నవతెలంగాణ-మర్కుక్

సామాజిక నవతెలంగాణ తన వార్తలు, కథనాలను వినిపిస్తోంది. రాష్ట్రంలో కొనసాగుతున్న సామాజిక వివక్షతను అణచివేత, దాడులు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలను బలపరుస్తూ వార్తలు ఇస్తుంది. సామాజిక న్యాయం కోసం జరిగే ఉద్యమాలను బలపరుస్తోంది. నవతెలంగాణ పత్రిక ప్రజా గొంతుక పత్రిక, సమాజంలో సమస్యలు ఎదుర్కొంటున్న సమస్త ప్రజల బాధలను బయటకు తీస్తున్న పత్రిక నవతెలంగాణ పత్రిక.

– అప్పాల ప్రవీణ్, సర్పంచుల ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు

ప్రజాదారణతో ముందుకు..



నవతెలంగాణ దినపత్రిక అత్యంత ప్రజాదారణ పొందింది. రాజకీయ పార్టీలే కాకుండా ప్రజా సంఘాల నాయకులకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం శుభపరిణామం. మరింత గొప్పగా ప్రజాదారణ పొంది ఇతర పత్రికలకు దీటుగా ముందుకు వెళ్తోంది. ప్రజా సమస్యల పరిష్కరించేల నవతెలంగాణ దినపత్రిక పని చేయాలి. 8వ వార్షికోత్సవం జరుపుకుంటున్న నవతెలంగాణ దినపత్రికకు హృదయ పూర్వక శుభాకాంక్షలు.

– దీటీ బాలనర్స్,
ఏఐఏవైఎస్ మండలాధ్యక్షుడు బెజ్జంకి

నిర్భయంగా రాసే పత్రిక



ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేసే పత్రిక నవతెలంగాణ దినపత్రిక. నిజాలను నిష్పక్షపాతంగా అందించడంలో నవతెలంగాణ దినపత్రిక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని ప్రజల అదరణను పొందింది. పార్టీలకతీతంగా వార్తలను, సమస్యలను కథనాత్మక రూపంలో అందజేస్తూ పరిష్కారకోసం పనిచేస్తున్న పత్రిక. నవతెలంగాణ దినపత్రికకు 8వ పత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.

– కనగండ్ల కవిత,
జెడ్పీటీసీ బెజ్జంకి

అభివృద్ధి పథంలో గజ్వేల్





నవతెలంగాణ,- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుంది. సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టితో మున్సిపల్ అభివృద్ధి చెర విధంగా జరుగుతుంది. నిధుల కేటాయింపు తో పాటు అభివృద్ధి పనుల విషయంలో ఎప్పటికప్పుడు అధికారులు స్పందించి పనులు పూర్తి చేస్తున్నారు. మరిన్ని అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 2012లో ఏర్పడ్డ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 2014 తర్వాత ఈ తొమ్మిది సంవత్సరాలు అనేక అభివృద్ధి పనులను పూర్తి చేశారు. నాణ్యత ప్రమాణాల్లో రాజీ పడకుండా పనులు సాగుతున్నాయి.

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ భవనం నూతనంగా రూ 8.30 కోట్లతో నిర్మాణం పూర్తి చేసి తెలంగాణ రాష్ట్రంలోనే ప్రత్యేక మోడల్ భవనాన్ని నిర్మించారు. డంపింగ్ యార్డ్ రీసైకిల్ చేసేందుకు ఐదు కోట్లతో నిర్మాణాలు చివరి దశకు వచ్చాయి. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ పరిధిలోని స్వాగత ద్వారాలు రూ 45 లక్షల ఖర్చుతో ఏర్పాటుచేసి పట్టణానికి శోభితం వచ్చేలా ఏర్పాటు చేశారు. పట్టణంలో రాజు పార్క్ పునరుద్ధరణకు 1.50 కోట్ల రూపాయలతో పనులు పూర్తి చేశారు. పట్టణానికి రాజీవ్ పార్క్ మణిహారంగా మారింది. తెలంగాణ ప్రాంతంలో అండర్ డ్రైనేజీ సిస్టమ్ పూర్తి చేసుకున్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో రూ 100 కోట్లతో అండర్ డ్రైనేజీ పనులు జరుగుతున్నాయి. మరో 45 కోట్లు అవసరం ఉన్నట్లు ప్రతిపాదనలు పంపారు. రూ 23 కోట్లతో సిసి రోడ్లు నిర్మాణాలు జరుగుతున్నాయి. అండర్ డ్రైనేజ్ మూలంగా అనేక రోడ్లు నష్టపోగా కొత్త కాలనీలకు సీసీ రోడ్ల మోక్షం కలుగుతుంది. కేవలం 23 కోట్లు సరిపోవటం లేదని మరో వంద కోట్లు ఇవ్వాలని ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధికి 250 కోట్లు అవసరం ఉందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి మంత్రి హరీష్ రావు వినతిపత్రం అందించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణంలో ప్రధాన సర్కిలను సుందరీకులను చేయాలని రెండు కోట్లు కేటాయించారు. ప్రతిపాదించి ఇప్పటికీ స్థానిక అంబేద్కర్ చౌరస్తా, తూప్రాన్ చౌరస్తా పూర్తి చేశారు. ముట్రాజ్ పల్లి, జాలిగామ ఎక్స్ రోడ్, ఐఓసీ భవనం, ఇంద్ర పార్క్ చౌరస్తా పూర్తి చేయవలసింది. పట్టణంలో స్ట్రీట్ లైట్లు బటర్ఫ్లై సంగాపూర్, ముట్రాజ్ పల్లి, పిడిచెడు తదితరులు ఏర్పాటు చేశారు. స్లాట్ రెండు ఎకరాల్లో రెండు కోట్ల నిధులతో ప్రతిపాదన ఏర్పాటు చేశారు. అంతేకాకుండా గజ్వేల్ పట్టణ ప్రజలకు 20 కోట్లతో మహతి ఆడిటోరియం ఏర్పాటు చేశారు. ఇది ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ప్రధాన రహదారి పై మెర్క్యూరీ లైట్లు ఏర్పాటు చేసి అందంగా తీర్చిదిద్దారు. అదేవిధంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ చుట్టూ రూ 280 కోట్లతో రింగ్ రోడ్డు ఏర్పాటు చేశారు. ఈ పనులు ఒకటి రెండు చోట్ల పూర్తయితే అందుబాటులోకి రానున్నాయి. రింగ్ రోడ్డు గజ్వేల్ కి మణిహారం గా మారుతుందని చెప్పాలి.

సీఎం కృషితోనే ఇంత అభివృద్ధి. మున్సిపల్ చైర్మన్ రాజమౌళి



ముఖ్యమంత్రి కెసిఆర్ కృషితో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఇంత అభివృద్ధి జరుగుతుంది. మంత్రి హరీష్ రావు ప్రత్యేక పర్యవేక్షణ మూలంగా పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ దశాబ్ది కాలంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టాం. నిధులు కోరత లేదు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పాలకవర్గానికి ప్రజలు ఎంతో సహకరిస్తున్నారు. ప్రజల సహకారం అందిస్తున్నారు.

అభివృద్ధి పైన దృష్టి పెట్టాం. మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధిపైనే దృష్టి పెట్టాం. పాలకవర్గం అనేక నిర్ణయాలు తీసుకొని అభివృద్ధిలో ముందుకు వెళ్తుంది. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు ప్రత్యేక పర్యవేక్షణ తో ఎంతో అభివృద్ధి సాధ్యమవుతుంది. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధుల ఇప్పటికే ప్రభుత్వానికి నివేదిక అందజేశాం.

కొడకండ్లలో తాగునీటి తండ్లాట

- నిరుపయోగంగా నీటి శుద్ధి కేంద్రం
- చోద్యం చూస్తున్న పాలకవర్గం
- ఇబ్బందుల్లో గ్రామస్తులు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ఆ గ్రామంలో సుమారుగా 3 వేల జనాభా జీవనం కొనసాగిస్తున్నారు. కొండపాక మండలానికి కూతవేటు దూరంలో మిషన్ భగీరథ నీటిశుద్ధి కేంద్రం ఉన్నప్పటికీ... నిత్యం స్థానికులు తాగు నీటి కోసం గోసపడుతున్నారు. గజ్వేల్ మండలం కొడకండ్లలో నీటిశుద్ధి కేంద్రం శిథిలావస్థకు చేరడంతో నిరుపయోగంగా మారింది. పాలకవర్గం పట్టించుకోని పరిస్థితి ప్రజలకు శాపంగా మారింది. ఇదే అదనుగా భావించి ప్రైవేట్ ప్లాంట్స్ వారు కాసులు దండుకుంటున్నారు. ఎవరిదీ ఈ పాపం.. అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాలకవర్గం పట్టించుకోవడం లేదని కన్నీటి పర్యంతమయ్యారు. నీటిగోసపై ప్రత్యేక కథనం..

గజ్వేల్ మండలంలోని కొడకండ్ల గ్రామంలో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. కొంతకాలంగా వాటర్ ప్లాంట్ శిథిలావస్థకు చేరడంతో నిరుపయోగంగా మారింది. స్థానిక ప్రజాప్రతినిధులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రైవేట్ ప్లాంట్స్ వారు డబ్బులు దండుకుంటున్నారు.



దాదాపు 2500 నుంచి 3000 జనాభా కలిగి గజ్వేల్ మండలం లోని జనాభా ప్రాతిపదికన ఉన్న పెద్ద గ్రామాల్లో కొడకండ్ల ఒకటి. పారిశ్రామిక ప్రాంతం కూడా. దాతలసహాయం తో గ్రామం లో గత 10 సం " కిందట నీటి శుద్ధి కేంద్రాన్ని గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రక్కన ఏర్పాటు చేశారు .గతం లో గ్రామ పంచాయతీ బాధ్యత తీసుకుంది.గ్రామ సభ ఏర్పాటు చేసి భహిరంగ గా వేలం వేసి ఆ వేలం పాట లో గెలిసిన వారికి నీటి శుద్ధి కేంద్రం నిర్వహణ బాధ్యతను అప్పగించేది.



వేలం లో వచ్చిన డబ్బును విడతల వారీగా వాసులు చేస్తూ గ్రామ పంచాయతీ అభివృద్ధి పనుల లో ఖర్చు చేసేది. వేలం పాటలో గెలిచిన వ్యక్తి కుటుంబం కొంత ఆర్దికంగా నిలదొక్కుకుని ఆ కుటుంబానికి ఉపాధి దొరికేది. దీనితో చుట్టూ ప్రక్కల గ్రామాలఅయిన రిమ్మనగూడ, రాయవరం, తిమ్మాపూర్, పి టి వెంకటపుర్, రామచంద్రపుర్, గ్రామాల ప్రజలకు తాగునీరు అందేవి. నేటి గ్రామ పంచాయతీ పాలక వర్గం అధికారుల నిర్లక్ష్యం కారణంగా తాగు నీటి శుద్ధి కేంద్రం ఉపయోగానికి నోచుకోకుండా శిథిల వ్యవస్థ లోకి చేరింది. గత 3 సంవత్సరాలుగా దాని పట్టించుకొనే నాథుడే కరువయ్యారు. స్థానిక పారిశ్రమలు ఇస్తున్న నిధులు ఎటు పోతున్నయో? తెలియని పరిస్థితి. అధికారుల నిర్లక్ష్యంగా గ్రామంలో ఏకంగా 3 ప్రైవేట్ తాగు నీటి శుద్ధి కేంద్రాలు పుట్టుకొచ్చాయి. ప్రభుత్వ అధికారులు, గ్రామ పంచాయతీ పాలక వర్గం ఇక నైనా మేల్కొని గ్రామంలో నీటి శుద్ధి కేంద్రాన్ని ఉపయోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజల పక్షాన నవతెలంగాణ



నవతెలంగాణ- గజ్వేల్

ప్రజల పక్షాన నవతెలంగాణ దినపత్రిక ఉంటుంది. ప్రజా సమస్యలపై నిరంతరంగా పోరాటం సాగిస్తోంది. ప్రభుత్వం దిగివచ్చేలా పత్రిక ముందుండి సమస్యను పరిష్కరిస్తుంది. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలే పరిష్కారం దిశగా పనిచేస్తుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధివిధానాలను ఎండగడుతూ ముందుకు సాగుతుంది. ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడంలో నవతెలంగాణ కీలక పాత్ర పోషిస్తోంది. సిద్దిపేట జిల్లాలో కార్మికుల, కర్షకుల పక్షాన పోరాటం సాగిస్తోంది.

– బండ్ల స్వామి, సీఐటీయూ

నిర్భయంగా రాస్తోంది



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

నిజాలను నిర్భయంగా రాసి వాస్తవాలను ప్రచురించే పత్రిక నవతెలంగాణ. స్వార్థం కోసం పనిచేసే పత్రిక నవతెలంగాణ కాదు. నవతెలంగాణ దినపత్రిక అంటే నమ్మకానికి న్యాయానికి మారుపేరు. నిజాలను నిర్భయంగా రాస్తూ సామాన్యుల సమస్యలపై నిరంతరం కృషి చేస్తోంది. పాఠకులకు చేరువలో ఉండి సమస్యలపై కథనాలను వెలుగులోకి తెస్తోంది. సమస్యలపై పరిష్కారానికి నవతెలంగాణ దినపత్రిక కృషి చేస్తోంది. నవతెలంగాణ యజమాన్యానికి, సిబ్బందికి, విలేకరులకు, శుభాకాంక్షలు.

– బాల్‌రాజు, గజ్వేల్ తహసీల్దార్

సమస్యల పరిష్కారంలో ప్రత్యేక పాత్ర



ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ తనదైన శైలిలో ప్రజాదారణ పొందింది. ప్రజా సమస్యలను వెలికితీయడంతో పాటు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తూ పరిష్కారంలో ప్రత్యేక పాత్ర పోషిస్తోంది. నిరంతరం ప్రజా సమస్యలను వెలికి తీసి పరిష్కార మార్గం చూపుతోంది. అన్ని వర్గాలకు మార్గదర్శిగా పని చేస్తోంది. నిజాలను నిర్భయంగా అందించే నవతెలంగాణ దినపత్రికకు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

**– లింగాల శ్రీనివాస్,
బీఎస్పీ మండల కార్యదర్శి బెజ్జంకి**

భావ ప్రకటన స్వేచ్ఛకు నిలువుటద్దం నవతెలంగాణ



అనుదినం ప్రజా సమస్యలను వెలికితీస్తూ ప్రజల గొంతుకగా నిలుస్తోంది నవ తెలంగాణ దినపత్రిక. ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు, పంచాయతీ కార్మికుల క్రమబద్ధీకరణ, రెవెన్యూ శాఖలో విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏల సమస్యలపై వారి గొంతుకను ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ మన్ననలు పొందుతున్న పత్రిక నవ తెలంగాణ. అంతేకాకుండా మండలంలో అంగన్వాడీ, ఆయాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంలో ముందంజలో నిలుస్తోంది. ప్రతి మనిషికి తన భావాలను వెళ్లబుచ్చుకునేందుకు నిలువుద్దంగా నిలుస్తోంది.

– కె. చంద్రన్న, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి

సమస్యల వెలికితీతలోనే పత్రికకు గుర్తింపు



ప్రజా పోరాటాల ప్రతిబింబించే విధంగా వార్తలు ప్రచురిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని కనిపెట్టే విధంగా కృషి చేస్తూ.. పాలకుల, అధికారుల దృష్టికి తీసుకు వెళ్లేందుకు నిర్దిష్టమైన అంశాలతో కథనాలను ప్రచురించినప్పుడే పత్రికలకు గుర్తింపు లభిస్తుంది. కేవలం వ్యాపారం కోసం రాజకీయ లబ్ధి కోసం వ్యక్తుల యొక్క మెప్పు కోసం కాకుండా సమాజ హితం కోరుతూ పత్రికలు పనిచేసినప్పుడే ప్రజాస్వామ్యంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది. అదే మార్గంలో నవతెలంగాణ ప్రయాణిస్తుంది అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

– పెద్ద గొల్ల. నారాయణ, కవి, రచయిత

అనుధినం జనస్వరంగా..



ప్రజా సమస్యలను విశ్లేషాత్మకంగా ప్రభుత్వానికి తెలియజేయడంలో నవతెలంగాణ దినపత్రిక తన ప్రత్యేకను చాటుతోంది. సబ్బండవర్గాల సమస్యలను తనగోంతుకగా వినపిస్తూ అనుదినం.. జనస్వరంగా విరాజిల్లుతోంది. నిష్పక్షపాతమైన ప్రజాస్వామ్యమైన వ్యవహార శైలిలో వార్తలను, కథనాలను అందిస్తూ అత్యంత ప్రజాదరణ పొందింది. మున్ముందు మరెంతో ప్రజాదారణను చూరగొని వార్త పత్రికల్లో ప్రత్యేకతను చాటాలని కోరుకుంటూ నవతెలంగాణ దినపత్రికకు 8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

**– బోనగిరి రాజ్ కుమార్,
యువజన సంఘాల మండల ఉపాధ్యక్షుడు బెజ్జంకి**

సమాజ హితం నవ తెలంగాణ లక్ష్యం



నవతెలంగాణ- దుబ్బాక

సమాజ హితం ,సామాజిక చైతన్యమే లక్ష్యంగా అనుదినం పనిచేస్తూ రైతు ,కార్మిక వర్గాల పక్షపాతిగా నవ తెలంగాణ దినపత్రిక తనదైన శైలితో ముందుకు సాగుతోంది.అనేక అంశాల్ని వెలికి తీసి వాటిని వార్తల రూపంలో ప్రచురించి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నవ తెలంగాణ దినపత్రికకు అభినందనలు.8 వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా నవ తెలంగాణ దినపత్రిక యాజమాన్యం,సిబ్బంది,విలేకరులకు మా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం దుబ్బాక తరఫున శుభాకాంక్షలు.

– శేర్ల కైలాష్, పీఏసీఎస్ చైర్మన్

ప్రతి దినం జనస్వరం



నవతెలంగాణ- దుబ్బాక

ప్రతి దినం జనస్వరమై ప్రజల పక్షాన నిలబడుతూ వారి సమస్యలకు వెలికితీస్తున్న ఏకైక పత్రిక నవ తెలంగాణ. ప్రజా, కార్మిక,రైతన్నల పక్షాన నిలబడి వారి కష్టాలను నవ తెలంగాణ పత్రిక కథనాలు, వార్తల రూపంలో తెలియపరుస్తూ అందరి ఆదరాభిమానాన్ని చూరగొంటోంది. తెలుగు దినపత్రికల్లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని నవ తెలంగాణ సంపాదించుకుంది. 8వ వార్షికోత్సవం సందర్భంగా నవతెలంగాణ యాజమాన్యం, సిబ్బంది,పత్రిక విలేకరులకు శుభాకాంక్షలు.

– గన్నె వనిత భూమిరెడ్డి, దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్

నిరంతరం ప్రజల పక్షాన నిలబడే పత్రిక



నవతెలంగాణ-చేర్యాల

నవతెలంగాణ దినపత్రిక నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తూ సమాజానికి, మానవ మనుగడకు నష్టం కలిగించే ప్రతి అంశాన్ని ప్రజలకు వివరంగా తెలియప రుస్తూ ప్రజల్లో చైతన్యాన్ని నింపుతుంది. ఎన్నో వాస్తవా లను బహిర్గతం చేస్తూ ప్రపంచ మానవాళి, సౌభాగ్యం కోసం పాటుపడుతూ, ప్రకృతి సంపదను, మానవ శ్రమ ను దోచుకునే స్వార్థపరుల గుండెల్లో గుణపంగా నిలుస్తుంది. పాఠకులకు మరింత చేరువ కావాలని ఆ రకంగా అభివృద్ధి చెందాలని కోరుతూ

– కొంగరి వెంకట మావో, సీపీఐ(ఎం)సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు

సమస్యలకు పరిష్కారం సూచించాలి



నవతెలంగాణ-మర్కుక్

సమస్యలకు పరిష్కారం సూచించాలి పత్రికల్లో వచ్చిన వార్తలను ప్రజలు చదివి నిజాలను నమ్మే విధంగా ఉండాలి. వార్తలను నిజాయితీగా రాశారనే భావన ప్రజల్లో కలగాలి. అప్పుడే పత్రికలు ప్రమాణాలు పాటిస్తాయనే నమ్మకం ప్రజల్లో ఏర్పడుతుంది. ఊహాగానాలు రాసేటప్పుడు పరిశీలించి రాయాలి. అధికారులు తమ పరిధిలో ఉన్న సమస్యలను మాత్రమే పరిష్కరించేల చొరవ చూపుతారు. తమ పరిధిలో లేని సమస్యలను అయా అధికారుల దృష్టికి తీసుకువెళ్తారు. నిజాలు నిర్భయంగా రాస్తేనే పత్రిక పటిష్టత మేరుగుపడుతోంది.

– లక్కాకుల సాహేర నరేష్, మండల కోఆప్షన్ సభ్యులు

ప్రజాపక్షపాతి



నవ తెలంగాణ – మర్కుక్

నిజాలను నిర్భయంగా రాస్తూ తెలంగాణ సమాజానికి సరైన దశ దిశను చూపుతున్న పత్రిక. అనేక సమకాలీన అంశాలను తనదైన శైలిలో వివరిస్తూ, తెలంగాణ స మాజాన్ని చేస్తున్న పత్రిక. జాతీయ, అంతర్జాతీయ అంశాల పట్ల సరైన దృక్పథాన్ని ఎంచుకోవడంలో కీలక భూమిక పోషిస్తున్నది. సమాజాన్ని జాగృతం చేయడంలో నవ తెలంగాణ ఎంచుకున్న మార్గం చాలా గొప్పది. ప్రభుత్వ నిరంకుష వైఖరిని ఎప్పటికప్పుడు ఎండగడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నవతెలంగాణకు శుభాకాంక్షలు.

– గుర్రాల స్వామి, బీసీ కూలల ఐక్య వేదిక మర్కుక్ మండల కన్వీనర్

ప్రత్యేక ఒరవడితో..



నవతెలంగాణ-మర్కుక్

జర్నలిజంలో ఒక ప్రత్యేక ఒరవడితో ముందుకు సాగుతూ విజయవంతంగా ఎనిమిది సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న నవతెలంగాణ పత్రికకు శుభాకాంక్షలు. నిర్భీతిగా, నిష్పక్షపాతంగా వార్తలను అందిస్తున్న విలేకర్లకు, యాజమాన్యానికి అభినందనలు. ఆధునిక సాంకేతిక విధానాన్ని అనుచరిస్తూ, అనుదినం జనస్వరమే ధ్యేయంగా విభిన్న రకాల పాఠకులను మెప్పిస్తున్న నవతెలంగాణ భవిష్యత్తులో మరింత ప్రజాదరణ పొందాలని కోరుకుంటున్నా. ఉన్నది ఉన్నట్లుగా నిష్పక్షపాతంగా వార్తలనందిస్తూ నవతెలంగాణ దినపత్రికకు అభినందనలు.

– ఆర్.కృష్ణయాదవ్, ఎంపీటీసిల ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు

ప్రజల మనోభావాలకు అద్దం



నవతెలంగాణ-మర్కుక్

ప్రజల మనోభావాలకు అద్దం పట్టే పత్రిక నవతెలంగాణ. ప్రజల సమస్యలను వెలికి తీసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న పత్రిక. కార్మికులు, ఉద్యోగులు, రైతులు పక్షాన ఎక్కువగా వార్తలు రాస్తుంది. రాజకీయాలకు అతీతంగా ప్రజా ప్రయోజనాల కోసమే పని చేస్తుంది. నవతెలంగాణ మరిన్ని వార్షికోత్సవాలు నిర్వహించుకోవాలి. వతెలంగాణ విలేకరులకు, సిబ్బందికి వార్షికోత్సవ శు భాకాంక్షలు.

**– డా.టి.నాగేందర్ రెడ్డి,
మండల వ్యవసాయాదికారి**

పీడిత ప్రజల గొంతుక



నవతెలంగాణ- మర్కుక్

నవ తెలంగాణ దిన పత్రిక పీడిత ప్రజల గొంతుక. ఎక్కడైతే ప్రజలు అణగతొక్కబడుతారో అక్కడ నవ తెలంగాణ పత్రిక చేరుకొని వారి సమస్యలను వెలికి తీసి పరిష్కార మార్గం చూపుతోంది. పత్రిక చేస్తున్న కృషి అభినందనీయం. ఇకముందు కూడా ఇదే కృషిని కొనసాగించాలి. అందరి నోట నవ తెలంగాణ మాట. నవతెలంగాణ పత్రికలో ప్రచురితమైన వార్తలు, వ్యాసాలు అందరికీ ఉపయోగపడే విధంగా ఉంటాయి. ఈ పత్రికలోని వ్యాసాలు చదివిన వారు రాజకీయంగా ఎదుగుతారు.

– గడ్డం ప్రవీణ్ యాదవ్, యాదవ మహాసభ మర్కుక్ మండలాధ్యక్షులు

ప్రజా సమస్యలు వెలికి తీయడమే లక్ష్యం



నవ తెలంగాణ-మర్కుక్

గజ్వేల్ అట్టడుగు ప్రజా సమస్యలు వెలికి తీయడమే నవతెలం గాణ లక్ష్యం. ప్రజల పక్షాన నిలబడి వాస్తవాలను వెలికి తీస్తోంది. ప్రభుత్వం దృష్టికి సమస్యలు. తీసుకొచ్చి పరిష్కారానికి మార్గం చూపుతోంది. అట్టడుగు వర్గాల వైపు నిలపడుతోంది. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల దరికి చేర్చేందుకు తనవంతు కృషి చేస్తోంది. గజ్వేల్ నియోజకవర్గంలో నవతెలంగాణ దినపత్రిక కు మంచి ఆదరణ ఉంది.

– అచ్చంగారి భాస్కర్, మర్కుక్ సర్పంచ్

ఉద్యమ స్ఫూర్తి నుంచి రాజకీయ ప్రస్థానం





- అనేకమార్లు బైండోవర్లు
- మరో మూడు కేసులు కోర్టులో..
- జేఏసీ పిలుపుమేరకు ఉద్యమ కార్యచరణ
- సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు కృషి మరువలేనిది
- దేశానికి దిశ దశ దిక్సూచి బీఆర్ఎస్

నవతెలంగాణ- గజ్వేల్

'భారత రాష్ట్ర సమితి పార్టీలో మా అన్న కళ్యాణ్ కిషన్ క్రియాశీలకంగా పని చేశారు. ఆయన స్ఫూర్తితోనే పూర్తి కార్యకర్తగా పని చేస్తున్నాను. తెలంగాణ ఉద్యమంలో మేము అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నాం' అని మలిదశ తెలంగాణ ఉద్యమ నేత, రాజకీయ సీనియర్ నాయకులు కళ్యాణ్కర్ నర్సింగరావు తెలిపారు. నవతెలంగాణ ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పలు విషయాలు ఆయన మాటల్లోనే...



గజ్వేల్ పట్టణానికి చెందిన కళ్యాణ్కర్ చిన్న శంకరయ్య, సత్తు బాయ్ రెండవ కుమారుడు కళ్యాణ్కర్ నర్సింగారావు 1976 జులై 6న జన్మించారు. గజ్వేల్ పట్టణంలో ఇంటర్మీడియట్ వరకు విద్యాభ్యాసం పూర్తి చేసి డిగ్రీ తూప్రాన్‌లో నలంద కాలేజీలో చదివారు. డిగ్రీ మూడో సంవత్సరం సికింద్రాబాద్లోని పద్మారావు నగర్‌లోగల ప్రభుత్వ కాలేజీలో పూర్తి చేశారు. ఎంకామ్ హైదరాబాదులోని ప్రగతి మహావిద్యాలయంలో పూర్తి చేశారు. 2001లో తన అన్న కళ్యాణ్కర్ కిషన్ భారత రాష్ట్ర సమితి పార్టీలో క్రియ శీలకంగా పనిచేస్తూ వచ్చారు. ఆయన స్ఫూర్తితోనే 2009లో తాను రాజకీయంగా క్రియాశీలకంగా రంగ ప్రవేశం చేశారు. మలిదశ తెలంగాణ ఉద్యమం ఉధృతం వేళ తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రజలను చైతన్యపరుస్తూ పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం తెలంగాణ విద్యావంతుల వేదిక ద్వారా ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్ల క్రమంలో రాష్ట్రంలో విద్యార్థుల బలిదానాలు జరిగాయి. ఈ నేపథ్యంలో బలిదానాలు వద్దు బరి గీసి నిలవాలని నినాదంతో విస్తృత కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సమితి ఎమ్మెల్యేల ముకుమ్మడి రాజీనామాలు చేసిన సందర్భంలో ప్రోత్స రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు సూచన మేరకు గజ్వేల్‌లో తెలంగాణ ఆత్మగౌరవ సభను ఏర్పాటు చేశారు. ఆయనపై అనేకమార్లు బైండోవర్లు జరిగాయి. నేటికీ మరో మూడు కేసులు కోర్టులో నడుస్తున్నాయి. జేఏసీ పిలుపుమేరకు అన్ని కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమాలు విజయవంతం చేయడానికి తనవంతు కృషి చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్‌డిపో తెలంగాణ మజ్దూర్ యూనియన్ నుండి గౌరవ అధ్యక్షులుగా రెండుసార్లు బాధ్యతలు నిర్వహించారు. ప్రభుత్వానికి ప్రజలకు వారిధిగా అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్‌రెడ్డి సహకారంతో గజ్వేల్ లో రైతు వేదిక, ఏఎన్ఎం సెంటర్లు, ఉర్దూ అకాడమీ భవనాలకు నిధులు మంజూరు చేయించారు. సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్‌ఓసి బాధిత కుటుంబాలకు అందించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో సామాజిక భవనాలు నిర్మాణాలకు నిధులు మంజూరుకు కృషి చేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్ డిపోలో 70 లక్షల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని సంగుపల్లి నుండి నేరుగా రైల్వే స్టేషన్ లైన్‌కు రూ.కోటి 70 లక్షలతో ప్రత్యేక రోడ్డు నిర్మాణానికి మంత్రి హరీశ్‌రావు కృషితో మంజూరు చేయగా పనులు జరుగుతున్నాయి. గజ్వేల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు ఇంత జరుగుతుందని ఊహించలేకపోయాం. ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నుండి ఉండడమే అభివృద్ధికి ప్రధాన కారణం. ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నుంచి రెండుసార్లు ప్రాతినిధ్యం వహించడం వల్ల కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు గజ్వేల్ నియోజకవర్గంలో జరుగుతున్నాయి. మూడోసారి కూడా రంగంలో ఉంటున్న నేపథ్యంలో లక్ష మెజార్టీ కేసీఆర్‌కు ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు, ఎంపీ ప్రభాకర్ రెడ్డి కృషి మరువలేనిది. రానున్న కాలంలో పార్టీ ప్రభుత్వం నాకు ఎలాంటి బాధ్యత అప్పగించిన చిత్తశుద్ధితో పని చేస్తా. పార్టీ ఆదేశాలను పాటించి ముందుకు వెళుతున్నారు.



ప్రత్యేక పారిశ్రామిక కారిడారును ఏర్పాటు చేయాలి

కాలేశ్వరం ప్రాజెక్టులు బాగా నిర్మించిన మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టులో భూములు ఇండ్లు కోల్పోయిన 21 గ్రామాల ప్రజలకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకున్నప్పటికీ నిర్వాసితులకు తెలియని బతుకు భయం నెలకొన్నది. ఉపాధి పనులు లేక ఇబ్బంది పడుతున్నారని ఆయన గుర్తు చేశారు. నిర్వాసితులకు భరోసా కల్పించే విధంగా గజ్వేల్ ప్రాంతంలో ప్రత్యేక పారస్రామికంగా కారిడార్ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక దృష్టి పెడతారని ఆశిస్తున్నట్లు చెప్పారు. సర్వం కోల్పోయి ప్రాజెక్టుల కోసం అన్ని త్యాగాలు చేశారని అన్నారు. అర్హులైన యువతి యువకులకు మహిళలకు అందులో ఉద్యోగా ఉపాధి అవకాశాలు కల్పించవలసిన అవసరం ఉందన్నారు. ఈ విషయంపై తాను రాష్ట్ర మంత్రి హరీష్ రావు దృష్టికి వెళ్తానన్నారు. సీఎం ప్రత్యేక దృష్టితో త్వరలో ఈ ప్రాంతంలో పారిశ్రామిక కారిడార్ను ఏర్పాటు



చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

బతుకమ్మ సంబరాలు కల్వకుంట్ల కవితక్క

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి అనంతరం వచ్చిన తొలి బతుకమ్మ సంబరాల్లో జన జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో భాగంగా గజ్వేల్ లో తొలిసారిగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకకు జన జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పాల్గొన్నట్లు గుర్తు చేశారు. కళ్యాణ్కర్ నర్సింగారావు స్వగృహం వేడుకకు వేదికైంది. వేలాది మంది మహిళలతో బతుకమ్మ పేర్చి ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు.

సీఎం కేసీఆర్ హార్ట్ ట్రిక్ సాధించాలి

గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రెండుసార్లు గెలిచి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి గజ్వేల్ నియోజకవర్గం గుర్తు చేశారు. మూడోసారి కూడా గజ్వేల్ అసెంబ్లీ నుంచి పోటీ చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ గెలిచి హాట్రిక్ సాధించాలని కోరుకుంటున్నట్లు ఆయన చెప్పారు. కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు గజ్వేల్ లో సందర్భంగా నియోజకవర్గ ప్రజలు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో లక్ష మెజార్టీ ఇచ్చి హార్ట్రిక్ ముఖ్యమంత్రిగా నిలబెడతామన్నారు.







గడ్డపోతారంలో పల్లె దవాఖాన మంజూరు చేయాలి

మంత్రి హరీశ్‌రావుకి వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



గడ్డపోతారంలో పల్లె దవాఖాన మంజూరు చేయాలని గడ్డపోతారం సర్పంచ్ పులిగిల్ల ప్రకాశ్‌చారి సోమవారం వైద్య, ఆరోగ్యశాఖ, ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రకాశ్ చారి మాట్లాడుతూ.. పారిశ్రామిక వాడ అయిన గడ్డపోతా రంలోని పేదలు, కార్మికులకు ఏదైనా అనారోగ్యానికి గురైతే నగరానికి వెళ్లాల్సి వస్తోందని.. దీనిని దృష్టిలో పెట్టుకొని పల్లె దవాఖాన మంజూరు చేయాలని మంత్రికి విన్నవించామన్నారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు.

ఋతు ప్రేమపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



ఋతు ప్రేమ అనే కార్యక్రమం పై మహిళలందరూ అవగాహన కలిగి ఉండాలని డీపీఓ దేవికా దేవి, పర్యావరణవేత్త డాక్టర్ శాంతి అన్నారు. ఋతు ప్రేమ అవగాహన సదస్సు కార్యక్రమంలో భాగంగా సోమవారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల, కిష్టసాగర్, మిట్టపల్లి, ఎల్లుపల్లి, బొగ్గులోని బండ, వెల్కటూరు, బక్రీ చెప్యాల గ్రామాలకు సంబంధించి జరిగిన అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళలకు క్లాత్ ప్యాడ్స్ వాడడం వలన కలిగే అనర్థాల గురించి.. కప్స్ వాడడం వలన కలిగే లాభాల గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ దీనిపై అవగాహన కలిగి ఉండాలని ఎటువంటి అపోహలకు తావివ్వకుండా నిర్భయంగా నిరభ్యంతరంగా మెన్సువల్ కప్స్ వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, స్థానిక సర్పంచులు తన్నీరు రేణుక శ్రీనివాస్, జయ శ్రీ రమేష్, ఎంపీటీసీ మమత యాదగిరి, ఉప సర్పంచ్ కేకే రావు, ఏ ఎన్ ఎం పద్మ ఏపీఎం చంద్రం, స్థానిక నాయకులు బాల్ రంగం ఆశా వర్కర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్



ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా తక్షణమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) శ్రీనివాస్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ మీటింగ్ హాల్‌లో జరిగిన ప్రజావాణికి 56 అర్జీలు వచ్చాయన్నారు. అందులో భాగంగా.. శిలాజీ నగర్, వెంకటగిరి తాండా వాసులు భూక్య తండ్రి లచ్చుకు సర్వే నంబర్ 670/1, ఏ.పంతులు తండ్రి దరియాకు సర్వే నంబర్ 1480/2, ఏ.రాములు తండ్రి హుస్సేన్‌కు 692/1, లంబాడి కిషన్ తండ్రి గంగయ్యకు సర్వే నంబర్ 672/1లోని ఆకారం గ్రామ శివారులో 100 ఎకరాల భూమి ఉండగా.. 1976లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం 23 మంది రైతులకు భూమిని పంపిణీ చేసి పట్టాలిచ్చింది. అదే సర్వే నంబర్ గల భూమిని 2005లో ఉన్న ప్రభుత్వం ఆకారం గ్రామస్తులకు పంచోడు చేసింది. ఒకే సర్వేనెంబర్ గల భూమిని రెండు గ్రామాలకు ఇచ్చినప్పటికీ.. శిలాజినగర్, వెంకటగిరితాండా గ్రామస్తులకు ఆన్‌లైన్‌లో వారి పైర్లపైనే ఉన్నది. దీంతో అధికారుల సూచనతో గ్రామస్తులు కూర్చొని మాట్లాడుకొని.. ఇరువురు గ్రామస్తులు అంగీకారానికి వచ్చి ఆకారం గ్రామానికి 55 ఎకరాలు, శిలాజి నగర్ వెంకటగిరి తాండాకు మిగిలిన భూములను కేటాయిస్తూ తీర్మానం రాసుకున్నారు. అయినప్పటికీ ఇప్పటివరకు కొత్త పాస్ పుస్తకాలు రాకపోవడంతో.. ఆయా గ్రామస్తులు ప్రజావాణికి దరఖాస్తు చేసుకున్నారు. ఇలా వివిధ రకాల వినతులతో వచ్చిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి స్వీకరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి నుండి అర్జీలు తీసుకోవడమే కాకుండా వాటిని పరిష్కరించి వారంలోగా రిపోర్ట్ తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ నాగరాజమ్మ, మరియు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భవాని మాత షష్టమ వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కంది

మండలంలోని కౌలంపేట్ గ్రామంలో గల భవాని మాత షష్టమ వార్షికోత్సవంలో భాగంగా సోమవారం కళ్యాణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ చింతా ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చింతా ప్రభా కర్‌ను కౌలంపేట్ సర్పంచ్ షఫీ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నరహరి రెడ్డి, జెడ్పీటీసీ కొండల్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, జైపాల్‌రెడ్డి, పట్నం మాణిక్యం, మాజీ జెడ్పీటీసీ మనోహర్ గౌడ్, పెరమాళ్ల నర్సింలు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణాలకు నాణ్యమైన ప్లాన్స్ అందించాలి

నవతెలంగాణ-గజ్వేల్



ఇంటి నిర్మాణ యజమానులకు భూములకు అనుగుణంగా ఇంజనీర్లు నాణ్యమైన ప్లాన్స్ ఇవ్వాలని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో బాలాజీ ప్లానర్స్, డ్రీమ్ హోమ్ కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గజ్వేల్ పట్టణంలో ప్లానర్స్ ఇచ్చే ఇంజనీర్లు ముందుగా భూమిని పరిశీలించి దానికి ంగా ఉండే విధంగా నిర్మాణాలు చేయాలని సూచించాలన్నారు. భవిష్యత్తులో భూకంపాలు, ఇతర సంఘటనలు ఏమైనా జరిగినప్పుడు భవనాలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నిర్మాణాలు చేపట్టిన ప్లానర్స్ వారు సూచించారు. గజ్వేల్ పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్య వహించడంతో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. స్థానిక యువకుడు గడీల సంజయ్ కుమార్ ఇంజనీరు స్వయం ఉపాధి కోసం ఏర్పాటు చేసుకున్న ప్లానర్స్ ఆఫీస్ విజయవంతంగా ముందుకు సాగాలని ఆశిస్తున్నా మన్నారు. గడీల జయరాములు ముదిరాజ్ స్థానికంగా అందరికీ సమేతంగా ఉండాలని ఆయన కుమారుడు గడీల సంజయ్ కుమార్ ప్లానర్స్ ఇంజనీర్‌గా రాణించడం సంతోషంగా ఉందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు గోపాల్ రెడ్డి, లక్ష్మి కిషన్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు బెండ మధు, మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

తాటి చెట్టు పై నుంచి పడి గీత కార్మికుడు మృతి

నవతెలంగాణ-మద్దూరు



తాటి చెట్టు పై నుంచి పడి ఓ గీత కార్మికుడు మృతి చెందిన ఘటన మండలంలోని మర్మముల గ్రామంలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఉత్కం చంద్రమౌళి(55) రోజు మాదిరిగానే తాటి చెట్టు ఎక్కేందుకు వెళ్లి.. చెట్టు పైన నుండి ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడ్డాడు. వెంటనే అతన్ని కుటుంబ సభ్యులు సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మృతునికి భార్య, ముగ్గురు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. మృతిని కుమారుడు అజయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై షేక్ యూనుస్ అహ్మద్ అలీ తెలిపారు

హాట్‌సనన్ పరిశ్రమలో కార్మికుడు మృతి

- ఈటీపీ ప్లాంట్‌ను శుభ్రం చేస్తుండగా ఘటన
- మృతదేహం దగ్గరికి వెళ్లడానికి యత్నించిన తాండా వాసులపై లాఠీ ఝులిపించిన పోలీసులు



నవతెలంగాణ-జహీరాబాద్

పరిశ్రమలోని ఈటీపీ ప్లాంట్‌ను శుభ్రం చేస్తుండగా.. ప్రమాదవశాత్తు ప్లాంట్‌లో పడి కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన మొగుడంపల్లి మండలం గోవింద్‌పూర్ గ్రామ పరిధిలోగల హాట్‌సన్ ఐస్ క్రీమ్ పరిశ్రమలో సోమవారం జరిగింది. జహీరాబాద్ సీఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మిర్జంపల్లి తండాకు చెందిన దశరథ్ దశరథ్(25) గత రెండేండ్లుగా ఈటీపీ ప్లాంట్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. సోమవారం ఉదయం 6 గంటలకు డ్యూటీకి వెళ్లిన దశరథ్.. రోజు మాదిరిగా ఈటీపీ ప్లాంట్‌ను శుభ్రపరచేందుకు దిగి ప్రమాదవశాత్తు అందులో పడి మృతి చెందాడు. ఈ వార్త తెల్సుకున్న మృతుని కుటుంబ సభ్యులు, తాండా వాసులు పెద్ద సంఖ్యలో పరిశ్రమ వద్దకు చేరుకున్నారు. మృతదేహాన్ని చూసేందుకు కుటుంబ సభ్యులు, తాండావాసులు, మీడియా ప్రతినిధులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకొని గేటు లోపటికి ఎవరినీ అనుమతించలేదు. దీంతో పరిశ్రమ ముందు యుద్ధ వాతావరణం నెలకొంది. పెద్ద సంఖ్యలో గిరిజనులు పరిశ్రమ ముందుకు వచ్చి రోదనలు చేయడంతో పోలీసులు వారిపై లాఠీ ఝులిపించారు. అనంతరం పలువురు గిరిజన సంఘం నాయకులు యజమా న్యంతో చర్చలు జరిపే మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసేందుకు అంగీకరించినట్లు తెలిసింది. దీంతో కుటుంబ సభ్యులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్‌కు తరలించారు.



విద్యాలయాలకు ఆలయం సిద్దిపేట



- దేశానికి, రాష్ట్రానికి సిద్దిపేటే రోల్ మోడల్
- మంత్రులు హరీశ్‌రావు, సబిత

నవతెలంగాణ-చిన్నకోడూరు

వైద్య, వ్యవసాయ, పశువైద్య, ఫార్మసీ, నర్సింగ్ కళాశాలలతో పాటు అన్నిరకాల విద్యను అభ్యసించడానికి సిద్దిపేటలో కళాశాలలు ఉన్నాయని.. 'విద్యాలయాలకు ఆలయంగా సిద్దిపేట' మారిందని ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలంలోని రామంచ శివారులో నూతనంగా నిర్మించిన రంగనాయక స్వామి బీ ఫార్మసీ కళాశాలను విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 8 నెలల్లో అన్ని రకాల అనుమతులు తీసు కొని కళాశాల నిర్మాణం పూర్తి చేసి.. విద్యా సంవత్సరాన్ని ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉన్నదన్నారు. హైదరాబాద్‌తో పాటు మారుమూలన ఉన్న పల్లెటూర్లు కూడా సమానంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కరెంటు కోతలు లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ప్రజలకు సేవ చేయడంలో.. రాష్ట్రాన్ని అభివృద్ధి పంతాలో నడపడంలో బీఆర్ఎస్ నాయకులు పోటీ పడుతుంట.. ప్రతిపక్ష నాయకులు తిట్టడంలో పోటీ పడుతున్నారని ఎద్దేవా చేశారు. ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడిగా ఉండటం తనకు ఆనందంగా ఉందన్నారు. కళాశాలకు అనుబంధంగా హాస్టల్ వసతి కల్పించాలని సొసైటీ కార్యవర్గాన్ని కోరారు.

పలు సామూహిక భవన నిర్మాణాలకు రూ.1.20 కోట్ల నిధులు మంజూరు.. పత్రాలు అందజేత

నవతెలంగాణ-సిద్దిపేట

నాడు ఉద్యమంలో సిద్దిపేట ప్రజలే ముందున్నారని, నేడు అభివృద్ధిలో కూడా సిద్దిపేటే రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచిందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో సోమవారం పట్టణంలోని



పలు సామూహిక భవనాల మంజూరు పత్రాలను మంత్రి అందజేశారు. పట్టణంలోని ఒకటో వార్డులో విశ్వకర్మ భవనానికి రూ.5 లక్షలు, శాలివాహన భవనానికి రూ.5 లక్షలు, 2వ వార్డులో ముదిరాజ్ భవనానికి రూ.10 లక్షలు, రెడ్డి సంఘానికి రూ.15 లక్షలు, 4 వార్డులో ఒడ్డెర సంఘానికి రూ.10 లక్షలు, 10వ వార్డులో గౌడ సంఘానికి రూ.10 లక్షలు, 12వ వార్డులో నాయీ బ్రాహ్మణ సంఘానికి రూ.20 లక్షలు, నీలకంఠ యూత్‌కు రూ.5 లక్షలు, 15వ వార్డు బీరప్ప భవన్‌కు రూ.6 లక్షలు, జంగం భవన్‌కు రూ.15 లక్షలు, 30వ వార్డులో కిచెన్‌షెడ్ నిర్మాణానికి రూ.25 లక్షల మంజూరు పత్రాలను ప్రతినిధులకు మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ రాజనర్సు, వివిధ వార్డుల కౌన్సిలర్లు, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయులకు రూ.5 లక్షల ఇన్సూరెన్స్..

ప్రయివేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు రూ.5 లక్షల విలవగల ప్రమాద ఇన్సూరెన్స్‌ను త్వరలోనే అందించనున్నట్టు మంత్రి హరీశ్‌రావు తెలిపారు. పట్టణంలోని పత్తి మార్కెట్ యార్డులో ట్రస్మా ఆధ్వర్యంలో ప్రయివేటు పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులకు గురుపూజోత్సవం సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సమాజంలో తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయుల ప్రముఖ పాత్ర కీలకం అని, ప్రతి విద్యార్థి పై ఉపాధ్యాయుల ప్రభావం జీవితాంతం ఉంటుందన్నారు. ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేస్తుండడంతో ప్రయివేటు పాఠశాల యాజమాన్యాలకు, బోధన చేసే సిబ్బందికి కొంత ఇబ్బంది కలుగుతుందన్నారు. అయినప్పటికీ సమాజంలో 50 శాతం మంది విద్యార్థులు ప్రయివేటు పాఠశాలల్లో చదువుతున్నారని, రాష్ట్ర అభివృద్ధిలో 50 శాతం వారి భాగస్వామ్యం ఉందన్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, జెడ్పి చైర్‌పర్సన్ రోజా శర్మ, ట్రస్మా మా ప్రతినిధులు రాఘవేందర్ రెడ్డి, సోమేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజు, రాజేందర్, మోహన్ కుమార్, ప్రసాద్, రవి, చిన్న తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు సిద్దిపేట పట్టణంలో నూతనంగా నిర్మించిన పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఎస్ఇ, డీఈ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ తదితరులు పాల్గొన్నారు.

నంగునూరు మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

నవతెలంగాణ-సిద్దిపేట

నియోజకవర్గంలో నంగునూరు మండలం అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నదని ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. సోమవారం సాయంత్రం నంగునూరు మండలంలో పలు అభివృద్ధి పనులు, శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. రాంపూర్ గ్రామంలో సీసీరోడ్డు, రాంపూర్ నుండి సిద్దన్నపేట వరకు రోడ్డు పనులు, మహిళా సమైక్య భవనానికి ప్రహరీ గోడ పనులకు శంకుస్థాపన చేశారు. వడ్డెర కమ్యూనిటీ హాల్, ఓహెచ ఎస్ఆర్ పనులు ప్రారంభించారు. జేపీ తండాలో గ్రామ పంచాయతీ భవనం, కల్వర్టు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఆనగోని లక్ష్మీ, బిక్షపతినాయక్, సీత బాలయ్య, ఎంపీటీసీలు ఎనగందుల నితిన్, ఎడ్లసౌజన్య-నర్సింహారెడ్డి,ఉప సర్పంచులు, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, జడ్పీటీసీ తడిసిన ఉమా, రాష్ట్ర ఆయిల్ ఫామ్ సొసైటి ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమి ఎరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు రాగుల సారయ్య,వేముల వెంకటరెడ్డి, సొసైటి చైర్మెన్లు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సిద్దిపేట రోల్ మోడల్ : మంత్రి సబిత



దేశానికి తెలంగాణ, రాష్ట్రానికి సిద్దిపేట రోల్ మోడల్ అని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. స్వల్ప కాలంలో కళాశాల నిర్మించి విద్యా సంవత్సరం ప్రారంభించిన ఎగ్జిబిషన్ సొసైటీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. మహేశ్వరానికి కూడా ఫార్మసీ కళాశాల కావాలని సొసైటి అధ్యక్షులు హరీశ్‌రావుని అడగ్గానే ఒప్పుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కేజీ టు పీజీలో అనేక విజయాల సాధించా మన్నారు. తొమ్మిది ఏండ్లలో 1000 గురుకులాలు 1450 జూనియర్ కళాశాలలో 85 డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కి దక్కుతుందన్నారు. మహిళా విద్య పట్ల ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, ఎగ్జిబిషన్ సొసైటీ చైర్మెన్ శంకర్, చిన్నకో డూరు ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి, రామంచ సర్పంచ్ సంతోష విక్రమ్, ప్రజాప్రతినిధులు, ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.



తడకపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

సిద్దిపేట అర్బన్ మండలం తడకపల్లి గ్రామంలో ముదిరాజ్, రెడ్డి, కురుమ, ఎస్సీ కమ్యూనిటీ హాళ్లకు, పల్లె ప్రకృతి వనం, స్మశానవాటిక, లైబ్రరీ భవనం, అంగన్వాడీ భవనంతో పాటు రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి హరీశ్‌రావు పాల్గొనారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో కాలేజీలు, వైద్యం, నీళ్ల రాలేదని.. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్య మంత్రి కేసీఆర్ కృషితో తెలంగాణను ఎంతో అభివృద్ధి చేసుకు న్నామన్నారు. తడకపల్లి ప్రభుత్వ పాఠశాలకు రెండు కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామంలో 50 లక్షలతో వెంకటేశ్వర స్వామి ఆలయానికి నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు. సిద్దిపేటలో దసరాకు 1000 పడ కల ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు నిర్మాణాల కోసం 300 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కేసీఆర్ ను ఆశీర్వదించాలని అన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శన పలువురిని ఎంతగానో ఆకట్టుకుంది. కార్యక్రమంలో సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ మంగ భాస్కర్, ఎంపీటీసీ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ ఎల్లం, అర్బన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎద్దు యాదగిరి, ఎంఈఓ యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి







డిమాండ్ల సాధనకు అంగన్వాడీ ఉద్యోగులు సైతం సమ్మె బాట పట్టారు. సమస్యల పరిష్కారం కోరుతూ పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోకపోవడం, సమ్మె నోటీసులు అందజేసినా ప్రభుత్వం నుంచి చలనం లేకపోవడంతో.. సోమవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె ప్రారంభించారు. ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను విరమించబోమని వారు స్పష్టం చేస్తున్నారు.

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్‌ను క్రమబద్దీకరించే వరకు సమ్మె కొనసాగుతుందని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పద్మ సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు రవికుమార్ అన్నారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం సిద్దిపేటలో మండల కార్యాలయం సమీపంలో సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం అమలు చేసి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించి తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగుతుందన్నారు.

తాళాలు పగలగొట్టిన సిబ్బంది..

సమ్మె కోసం అంగన్వాడీ ఉద్యోగులు సెంటర్లకు తాళాలు వేసుకుని వెళ్లడంతో.. సెంటర్ తాళాలను ఐసిడిఎస్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి అధికారులతో కలిసి పగలగొట్టారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమ్మె చేస్తున్న చోట గ్రామస్థాయి వీవోఏలకు బాధ్యతలు అప్పగిస్తున్నట్లు వారు తెలిపారు.



అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టడం దారుణం.

సమ్మెలో పాల్గొంటున్న అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ కు సంబంధించిన అంగన్వాడీ కేంద్రాల తాళాలను పగలగొట్టి ఇతరులకు బాధ్యతలను అప్పగించేలా వ్యవహరించడం దౌర్జన్యమే అవుతుందని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పద్మ అన్నారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసే హక్కు తమకు ఉందని.. పోరాటం చేసిన ప్రతీ ఉద్యోగి తాళాలు పగలగొట్టి విధులను ఇతరులకు అప్పగిస్తున్నారా అని ప్రశ్నించారు. ఎటువంటి నోటీస్ ఇవ్వకుండా.. ఎటువంటి హెచ్చరికలు లేకుండా తాళాలు పగలగొట్టడం చట్ట విరుద్ధమే అవుతుందన్నారు. దీనిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. సెంటర్ పరిధిలో పిల్లలకు ఎటువంటి ఇబ్బంది కలిగిన ఏం జరిగినా ప్రభుత్వం సంబంధిత సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్‌హెల్పర్స్ సీఐటీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ : కొండాపూర్ మండల కేంద్రంలో జరిగిన సమ్మెలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడీ ఉద్యోగులు పనిచేస్తున్నారన్నారు. గత 45 ఏండ్లుగా ఐసిడిఎస్‌లో పనిచే స్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. అయిప్ప టికీ వారికి కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధ సౌకర్యాలు ఏవి రాష్ట్ర ప్రభుత్వం నేటికీ కల్పించడం లేదని మండిపడ్డారు. తమిళనాడు, కర్ణాటక, పశ్చిమబెంగాల్, కేరళ, అస్సాం, తదితర రాష్ట్రంలో హెల్త్ కార్డులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్, పండగ బోనస్‌తోపాటు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ వంటి సౌకర్యాలు అమలు చేస్తున్నారన్నారు. కానీ తెలంగాణలో మాత్రం ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదన్నా రు. అంగన్వాడీ ఉద్యో గులను వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు. వారికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలన్నారు. పక్కా భవనాలు, మౌలిక వస తులు కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు పది లక్షలు, హెల్పర్లకు ఐదు లక్షలు, వేతనంలో సగం పెన్షన్ నిర్ణ యించాలని, ప్రమాద బీమా సౌకర్యం 5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి ఉద్యో గుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కొండాపూర్ మం డల కన్వీనర్ బాబురావు, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు వెంకయ్య, సంజీవులు, ఐకేపి యూనియన్ జ్యోతి, మమ్మీ శ్రీ, అన్నపూర్ణ, లక్ష్మి, అంగన్వాడి యూనియన్ నాయకులు, ఏసుమని, భ్రమరాంబ, అరుణ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ : మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన సమ్మెలో సీఐటీయూ సంగారెడ్డి జిల్లా కోశాధికారి నర్సింహరెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలతో వెట్టి చాకిరి చేయించు కుంటున్నాయన్నారు. వారికి కనీస వేతనం, ఇతర చట్టపరమైన సౌకార్యాలు కల్పించడం లేదన్నారు. అనేక సందర్భాలలో సమ్మెలు, పోరాటాలు చేసినప్పటికీ.. ప్రతీసారి హామీలిచ్చి అమలు చేయకపోవడం వల్లే సమ్మెకు దిగాల్సి వచ్చిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే పోరాటం ఉధృతం చేస్తావన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు జార్జ్,శ్రీనివాస్, టీచర్‌లు కవిత, రాణి, లక్ష్మీ, మదవి అయాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



పటాన్‌చెరు : అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు ప్రభుత్వంపై మండిపడ్డారు. సమస్యల పరిష్కారం కోసం సోమవారం పట్టణంలోని మండల పరిషత్ దుకాణాల సముదాయం ఎదుట చేపట్టిన అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెను సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 20 రోజుల క్రితం సమ్మె డిమాండ్స్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చిన స్పందన లేదన్నారు. తప్పని పరిస్థితుల్లో సమ్మె కు దిగవలసి వచ్చిందన్నారు. అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటి చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మ, ఏసుమని, విటలమ్మ ప్రమీల, రాణి, అనిత, నవనీత, మంజుల, కల్పన, విజయ లక్ష్మి,నాగలక్ష్మి, రాధిక పాల్గొన్నారు.



కేతకిలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ పూజలు

నవతెలంగాణ-ఝరాసంగం

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతికి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ ఏర్పుల నరోత్తం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ముం దుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభం, మంగళ వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. గర్భగుడిలోని పార్వతి సమేత శ్రీ సంగమే శ్వర స్వామి వారికి అభిషేకం, కుంకుమార్చన నిర్వహించి మొక్కలు చెల్లించు కున్నారు. అనంతరం ఆలయ అధికారులు శాలువా పూలమాలతో సంబంధించి తీర్థ ప్రసాదలను అందజేశారు. ఆయన వెంట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బి జగదీశ్వర్ తదితరులు ఉన్నారు.

గద్దర్.. ఓ మహోన్నత వ్యక్తి

- స్మృతి వనం ఏర్పాటు పై ప్రభుత్వానికి లేఖ రాస్తా
- కాంగ్రెస్ శాసనసభా పక్ష నేత భట్టి విక్రమార్క
- తెల్లాపూర్‌లో ప్రజాయుద్ధ నౌకకు ఘన నివాళి

నవతెలంగాణ-రామచంద్రాపురం

ప్రజా గాయకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గద్దర్ ఓ మహోన్నత వ్యక్తి అని కాంగ్రెస్ శాసనసభా పక్ష నేత భట్టి విక్రమార్క అన్నారు. తెల్లాపూర్ గద్దర్ బలగం ఆధ్వర్యంలో సంతాపసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బట్టి విక్రమార్క విచ్చేసి ప్రసంగించారు. గద్దర్ భౌతికంగా మన మధ్య లేకపో యినప్పటికీ బడుగు బలహీన వర్గాల ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపో తారన్నారు. సమాజంలోని ప్రతీ వ్యక్తి సమానంగా ఎదగాలని, సమానంగా చూడాబడాలని, సమానంగా గౌరవించబడాలని, అందరికీ అన్ని హక్కులు రావాలని కాంక్షించే గొప్ప వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. పేదలకు ఇచ్చిన భూములను నేటి పాలకులు లాక్కొని ధనవంతులకు, బడా సంస్థలకు ధారా దత్తం చేస్తున్నారని, తిరిగి వాటిని పేదలకు పంపిణీ అయ్యేలా చూడాలని ఎప్పటికీ గద్దర్ పోరాడేవారన్నారు. పేదల ఆకలి కేకలను నిలువరించేందుకు కోసం గద్దర్ తన చివరి శ్వాస వరకు పోరాటాలు చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన పాడిన పాటలు ఆటలు.. మాట్లాడిన మాటలు తెలంగాణ ప్రజలను ఎంతగానో ఆకర్షించి పోరాట ఉద్య మాన్ని మరింతగా ముందుకు పోయేల చేశాయన్నారు. తెలంగాణ సాధనలో ఆయన చేసిన పోరాటం చిరస్థాయిగా విచిపోతుందన్నారు. ప్రజా యుద్ధనౌక గద్దర్ గలానికి మరణం లేదని భౌతికంగా మాత్రమే ఆయన మన మధ్యలో లేరని తెల్లాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ కొల్లారి భరత్ అన్నారు. శబ్దాన్ని ఆపేశక్తి ఎవరికీ లేదని, శబ్దం గళం రాజకీయ పార్టీలకంటే గొప్పవని గద్దర్ చెప్పేవారన్నారు. గద్దర్‌కు చావు లేదు.. గద్దర్ అంటే పాట కాదు.. గద్దర్ అంటే 40 ఏళ్ల రాజ్యాన్ని గడగడలాడించిన వ్యక్తి అని అన్నారు. ఈ సందర్భంగా గద్దర్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాయకుడు ఏపూరి సోమన్న తన ఆటపాటలతో అక్కడికి వచ్చిన వారందరినీ ఎంతగానో ఆలరించారు. ఈ కార్యక్రమంలో గద్దర్ కుమార్తె వెన్నెల, కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ గాలి అనిల్ కుమార్, పటా న్చెరు నియోజకవర్గ ఇన్చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, కార్మిక నాయ కులు కొల్లూరి సత్య, బీఎస్పి ఇన్చార్జి బాలయ్య ప్రొఫెసర్ కంచె ఐలయ్య, ఇన్నారెడ్డి, రఘునాథ్ యాదవ్ కృష్ణ ,బుచ్చిరెడ్డి, కౌన్సిలర్లు మంజుల, పావని నాయకులు ప్రభాకర్ రెడ్డి, రవీందర్, రమేష్, బాబు గౌడ్, జహీర్, తూర్పు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఝరాసంగం

మండల ప్రజా పరిషత్ అభివృద్ధి, తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు ఐకేపీ భవన సంధానంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఉప కార్యనిర్వాహక ఇంజనీరింగ్ నూతన కార్యాలయాన్ని సోమవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం అందించిన నూతన 108 అంబులెన్స్ వాహనాన్ని పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు మండల పరిధిలోని పొట్టి పల్లి గ్రామంలో రూ. 30 లక్షలు సీడీపీ, ఎస్ డిఎఫ్ నిధులతో బీసీ కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాచయ్య స్వామి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జగదీశ్వర్, సొసైటీ చైర్మెన్ గౌసొద్దీన్, ఎంపీటీసీలు విజేందర్‌రెడ్డి, రాజు, సర్పంచులు చిన్న సంగయ్య, పరమేశ్వర్ పాటిల్, అమర్జిత్, బస్వరాజు పాటిల్, పీఆర్‌డీఈఈ ప్రవీణ్ కుమార్, ఏఈ కృష్ణ, డాక్టర్ రమ్య, డాక్టర్ సునీల్ దత్, సిహెచ్ఓ సుదర్శన్, ఏపీవో రాజ్ కుమార్, ఏపీఎం బాలకృష్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శివాలయ నిర్మాణానికి భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో జీవన జ్యోతిర్లింగ నూతన శివాలయ నిర్మాణ నేపథ్యంలో సోమవారం నిర్వహించిన భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, టీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేష్ గౌడ్, శివాలయ కమిటీ చైర్మెన్ అంతిరెడ్డిగారి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రత్యే క పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దినదిన అభివృద్ధి చెందుతున్న జిన్నారంలో భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని దేవాలయాల నిర్మాణాలకు ఆధ్యాత్మికతతో కూడిన కార్య్ర కమాలు సమిష్టిగా నిర్వహించు కోవడం సంతోషంగా ఉందన్నారు. ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నీలం సంజీవ, పార్టీ మండలాధ్యక్షుడు రాజేష్, ఉట్ల సర్పంచ్ ఆంజనేయులు, కిష్టయ్య పల్లి ఉపసర్పంచ్ పెంటేష్, బీజేపీ సంగారెడ్డి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వి. ప్రతాపరెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని గీత నగర్‌లో పారామెడిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యాలయాన్ని స్టేట్ హ్యాండ్లూమ్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మెన్ చింతా ప్రభాకర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్‌కు పారామెడిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించి, మెమోంటో అందజేశారు. కాగా కమ్యూనిటీ పారామెడిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యాలయానికి స్థలం కేటాయించాలని పారామెడిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కోరగా.. చింతా ప్రభాకర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్, హరిఫదిన్, బాలకృష్ణ, ఖాజా ఖాన్, అనిల్ వెంకట్రాంరెడ్డి, ప్రభుదాస్, హనుమంత్, సుభాష్ నాయక్, పాండు, కృష్ణారెడ్డి, కన్న య్య జిల్లాలోని వివిధ మండలాలు పట్టణాలకు చెందిన పారామెడిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



సర్వమత సామరస్యాన్ని పెంపొందిస్తున్నాం

నవతెలంగాణ-పటాన్‌చెరు

కుల మతాలకు అతీతంగా నియోజకవర్గంలో సర్వమత సామరస్యాన్ని పెంపొందిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండల పరిధిలోని ఐనోలు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న రామాలయం నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణు గోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, సర్పంచ్ పద్మ వెంకటేష్ మాజీ సర్పంచ్ శంకర్‌రెడ్డి, పంచాయతీ పాలకవర్గం సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ఆటో సౌకర్యం కల్పించిన నీలం మధు

నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల గ్రామంలోని రాంనగర్ కాలనీ నుంచి ప్రాథమిక పాఠశాల మెయిన్ రోడ్ వరకు వెళ్లడానికి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని చిట్కుల్ ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్‌కు తెలిపారు. దీంతో ఆయన వెంటనే స్పందించి.. తన సొంత డబ్బులతో ప్రతీరోజు ఆటోను ఏర్పాటు చేసి విద్యార్థులను రాంనగర్ నుంచి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల వరకు తరలించే విధంగా చర్యలు చేపట్టారు. కాగా విద్యార్థుల తల్లిదండ్రులు చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవుని చెరువు నర్సింలు, జింక గోపాల్, చింతల వీరేశ్, తుజాల్ పూర్ వీరేశ్, ఉప్పరి నాగరాజు, తుడుం శ్రీనివాస్, కుమ్మరి వెంకటేష్, కొరివి సురేష్, శ్రీకాంత్ గౌడ్, విజయ్, భద్రయ్య, విఠల్, కె ఆంజనేయులు, ప్రశాంత్, ధనుంజయ్, శ్రీకాంత్, మద్దూరి ఆంజనేయులు, దుర్గయ్య, శంకరయ్య, రవి, రాజు, శంకర్, వీరేశ్, యూసుఫ్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

ప్రతిభ స్కూల్‌కు ఉత్తమ అవార్డులు



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రంలో గల ప్రతిభ విద్యానికేతన్ హైస్కూల్ ఉపాధ్యాయులకు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందజేశారు. పటాన్చెరు నియోజకవర్గం స్థాయిలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ నేపథ్యంలో బెస్ట్ టీచర్స్ విభాగం కిందట పాఠశాలకు చెందిన మానస, కీర్తనలను శాలువాలతో సన్మానించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను బహుకరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం పాఠశాలలో ప్రత్యేకంగా విద్యా ర్థులు అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రతిభ విద్యానికేతన్ హైస్కూల్ ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎమ్మెల్యే జీఎంఆర్ చేతుల మీదుగా తమ పాఠశాల ఉపాధ్యాయులు మానస, కీర్తనలు అవార్డులు అందుకోవడం సంతోషంగా ఉందంటూ వారిని అభినందించారు. నేటి ఆధునిక పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులకు అన్ని రంగాల్లో తర్ఫీదునందిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు నిరంతర కృషిని కొనసాగించాలని పాఠశాల ఉపాధ్యాయ బృందానికి ప్రిన్సిపల్ శ్రీనివాస్ సూచించారు. విద్యార్థులు, పాఠశాల బృందం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న వారిని శుభాకాంక్షలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం సంతోష్ కుమారి, కీర్తన, మానస, సునీల్ కుమార్, స్వర్ణ, సౌమ్య, మమత, దీపిక, సౌందర్య ,విద్యార్థులు పాల్గొన్నారు.

ఇండ్లు కూలిన బాధితులకు ఆర్థిక సాయం చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలం పరిధిలోని అన్ని గ్రామాల్లో వర్షానికి కూలిపోయిన ఇండ్లకు ప్రభుత్వం తరపున మంజూరైన నష్టపరిహార చెక్కులను ఎంపీపీ సద్ది ప్రవీణ విజయ భాస్కర్‌రెడ్డి, జెడ్పీటీసీ కుమార్ గౌడ్ చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు సోమవారం అందజేసినట్టు తహసిల్దార్ గంగాభవాని తెలిపారు. మండలంలోని గుమ్మడిదల, కానుకుంట, వీరారెడ్డిపల్లి, దోమడుగు, బొంతపల్లి, అనంతారం, నల్లవల్లి, మంబా పూర్ గ్రామాల్లో మొత్తం 26 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి జిల్లా ఉన్నతా ధికారులకు నివేదికలు పంపిన అనంతరం నష్టపోయిన అర్హులైన వారికి చెక్కు లను అందజేశామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, నాయ కులు నక్క వెంకటేష్ గౌడ్, సుంచు స్వామి, ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి, దర్గా శ్రీనివాస్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

- కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలి
- రిటైర్మెంట్ వయస్సు 60 ఏండ్లుగా నిర్ణయించాలి
- నిరవధిక సమ్మెకు దిగిన అంగన్వాడీలు

సమస్యల పరిష్కారానికి అంగన్వాడీలు సైతం నిరవధిక సమ్మెకు దిగారు. జిల్లా వ్యాప్తంగా సోమవారం నుంచి తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె ప్రారంభం అయింది. ఈ సమ్మెకు పలు యూనియన్లు మద్దతు ప్రకటించాయి. కాగా ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె విరమించబోయేది లేదని వారు స్పష్టం చేస్తున్నారు.





















నవతెలగాణ-కంది

కంది మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన సమ్మెలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు పాల్గొని మాట్లాడారు. 40 ఏండ్ల నుంచి సేవలందిస్తున్న అంగన్వాడీ ఉద్యోగులను ఎందకు పర్మినెంట్ చేయడం లేదని ప్రశ్నించారు. అంగన్వాడీలు గ్రామాల్లో బాలింతలకు, పిల్లలకు పౌష్టికారాన్ని అందిస్తున్నారని, ప్రభుత్వ సర్వేలు చేపడుతున్నారన్నారు. ఇప్పటికీ అంగన్వాడీ టీచర్ రూ.13600, ఆయాలకు రూ.7800 వేతనాలు ఇస్తున్నారని.. వాటితో వారి కుటుంబం ఎలా గడుస్తుం దన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారికి రూ. 26వేల కనీస వేతనమివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు జమున, అంగన్వాడి ఉద్యోగులు వజ్రమాల, సునీత, రేణుక, కృష్ణవేణి, కవిత, లక్ష్మి, అనిత, విజయలక్ష్మి రజియా, వీరామణి తదితరులు పాల్గొన్నారు.

హత్నూర : అంగన్‌వాడీ ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేసి కనీస వేతనాలు అందించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ.. అంగన్వాడి టీచర్లకు ప్రతినెలా రూ.26వేల వేతనం చెల్లించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ. 10 లక్షలు, హెల్పర్లకు రూ.5 లక్షలు చెల్లించాలన్నారు. వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించాలన్నారు. రిటైర్మెంట్ వయస్సు 60 సంవత్సరాలు నిర్ణయించాలన్నారు. అలాగే వారి సమస్యలన్నింటిని వెంటనే పరిష్కరించాలన్నారు. లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళనా కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి రాష్ట్ర కోశాధికారి మంగ, పద్మ, కవిత, సంగమేశ్వరి, శివలక్ష్మి, సునీత, విజయ తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మెలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు పాల్గొని మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలతో వెట్టిచాకిరి చేయించుకుంటూ శ్రమ దోపిడీకి గురిచేస్తున్నాయన్నారు. ఎన్నో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలన్నారు. అంగన్వాడీల పైన పని భారాన్ని కూడా తగ్గించాలన్నారు. ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేసే కుట్రలను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అందోల్ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ అంగన్వాడీ యూని యన్ నాయకురాలు అరుణ, శేకమ్మా, లక్ష్మి, హిమబిందు, సావిత్రి, శోభారాణి, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం : స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెను సీఐటీయూ జిల్లా కోశాధికారి నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత అనేక ఏండ్లుగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి స్కీం వర్కర్లుగా పని చేస్తున్నారన్నారు. అయితే వీరికి కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పిఎఫ్, గ్రాట్యుటీ రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు కావడం లేదన్నారు. గత ప్రభుత్వాలు పోరాటాలు చేసిన అనేక సందర్భాల్లో.. అనేక హామీలు ఇచ్చినప్పటికీ.. అవేవీ అమలు చేయట్లేదన్నారు. అంగన్వాడీలు కింది స్థాయిలో ప్రభుత్వ పథకాలను అమలు చేయడం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని.. పిల్లలకు పోషక ఆహారం అందించడంలో, గర్భిణీ స్త్రీలను రక్షించడంలో ఎంతో కృషి చేస్తున్నారు. అలాంటి వారికి కనీసం ఉద్యోగ భద్రత కూడా లేకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి అంగన్వాడీల న్యాయమైన కోరికలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో కల్పన, క్షమాదేవి, మధుబాల, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : సంగారెడ్డిలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన సమ్మెలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ ఉద్యోగుల్లో మహిళలు బడుగు, బలహీనవర్గాలకు చెందిన వారే ఎక్కువమంది ఉన్నారన్నారు. ఏండ్ల తరబడి పనిచేస్తున్నా.. వారికి కనీస వేతనాలు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. పక్కనే ఉన్న తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల్లో అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాయని.. మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఎందుకు గుర్తించడం లేదన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి అంగన్వాడీ వర్కర్ పేరును టీచర్స్‌గా మార్చారని.. కానీ టీచర్లతో సమానంగా వేతనాలు, ఇతర సౌకర్యాలు ఎందుకు ఇవ్వడం లేదని మండిపడ్డారు. అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శశికళ, యూనియన్ నాయకులు రజిత, విజయ, లక్ష్మి, షాయద్, సుజాత, సంతోష, భూదేవి, పద్మ తదితరులు పాల్గొన్నారు

జహీరాబాద్ : స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన సమ్మెలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాలను నెరవేరుస్తున్న అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు రాష్ట్ర ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, గ్రాజ్యుటి ఇవ్వాలని, కానీసవేతనాలు అమలు చేయాలని, పెన్షన్ ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఎన్నడూ లేనివిధంగా ఆన్‌లైన్ యాప్స్‌తో పని చేయిస్తూ, ఆఫ్ లైన్ పనులు చెబుతూ, ఆఫ్లైన్లో రిజిస్టర్లు రాయిస్తూ పెద్ద ఎత్తున శ్రమ దోపిడీకి ప్రభుత్వం పాల్పడుతున్నదన్నారు. రిటైర్ అవుతున్న వారికి కనీసం రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఇవ్వకుండా, కనీస వేతనాలు ఇవ్వకుండా, గ్రాట్యూటీ ఇవ్వకుండా వారిని ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించకపోవడం సరికాదన్నారు.వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని.. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రాజిరెడ్డి, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) నాయకులు విజయలక్ష్మి, గౌరమ్మ, వసీమా, అంజమ్మ, నాగమణి, అనురాధ, బుజ్జమ్మ,తదితరులు పాల్గొన్నారు.

వట్‌పల్లి : తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన నిరవధిక సమ్మెలో సీఐటీయూ డివిజన్ నాయకులు విద్యాసాగర్ మాట్లాడుతూ.. అంగన్వాడీలను ప్రభుత్వం ప్రతీ పనికి వినియోగించుకుంటున్నప్పటికీ.. వారి న్యాయమైన డిమాండ్‌లను మాత్రం పరిష్కరించడం లేదన్నారు. ఎన్నికల సమయంలో అంగన్వాడీ టీచర్ల పట్ల హామీలను గుప్పిచ్చి.. తీరా ఎన్నికలు ముగిసిన తర్వాత గాలికి వదిలేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను పెంచాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఈఎస్ఐ, పిఎఫ్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జయమ్మ, భూమమ్మ, యాదమ్మ, పార్వతమ్మ, శోభ, హనుసమ్మ, తుల్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : ఖేడ్‌లో చేపట్టిన సమ్మెలో సీఐటీయూ జిల్లా నాయకులు చిరంజీవి మాట్లాడుతూ.. అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిత్య సరుకులు ధరలు విపరీతంగా పెరిగాయని, ఇంటి అద్దెలు, గ్యాస్ ధరలు, కూరగాయల ధరలు పెరిగాయని.. దీంతో ప్రస్తుతం వస్తున్న జీతం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి కనీస వేతనం రూ. 26 వేలు ఇస్తేనే కుటుంబం గడుస్తుందన్నారు. వెంటనే వారిని పర్మినెంట్ చేయాలని, ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు. ఒకవేళ స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూని యన్ అధ్యక్ష కార్యదర్శులు నాగేశ్వరి, వీణకుమారి, శాంతా బాయి స్వరూప, అనురాధ, సత్య నిర్మల, లక్ష్మి, పుణ్యవతి, శ్యామల, పద్మ అనిత, బాలమణి, యాదమ్మ స్వరూప పాల్గొన్నారు.

ఝరాసంగం : తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో సోమవారం చేపట్టిన ధర్నాలో సీఐటీయూ మండల కార్యదర్శి చంద్రన్న పాల్గొని మాట్లాడుతూ.. గత 40 ఏండ్లుగా పేద మహిళలకు, పిల్లలకు, ఐసీడీఎస్ సేవలందిస్తున్న అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయని కనీస వేతనం, గ్రాట్యూటీ సౌకర్యాలు ఇవ్వకుండానే ఇంటికి పంపించాలని కుట్ర చేస్తున్నాయన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఐసీడీఎ స్‌కు బడ్జెట్ తగ్గించడం వల్ల ఐసీడీఎస్ సేవలు పేద మహి ళలకు పిల్లలకు దూరమయ్యే ప్రమాదం ఏర్పడిందన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేలు నిర్ణయించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ పెన్షన్ల సౌకర్యం కల్పించకుంటే పోరాటాలను దేశవ్యాప్తంగా ఉధృతం చేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

మునిపల్లి : తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మెను సీఐటీయూ నాయకులు రమేష్ ప్రారంభించి మాట్లాడారు. అనేక ఏండ్ల నుంచి సేవలందిస్తున్న అంగన్వాడీలకు కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధ సౌకర్యాలేవి రాష్ట్ర ప్రభుత్వం నేటికీ కల్పించలేదన్నారు. దీనివల్ల అంగన్వాడీ ఉద్యోగులు చాలా నష్టపోతున్నారన్నారు. అంగన్వాడీ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని.. లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు నాగరాణి, లక్ష్మి, మీనాక్షి, కమల, విజయలక్ష్మి అలవేణి, వెంకటమ్మ నాగలత, పుష్పలత రజిత రేణుక తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగంలో విప్లవాత్మకమార్పులు

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



నవతెలంగాణ-పటాన్‌చెరు

విద్యారంగంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో సోమవారం ఏర్పాటు చేసిన నియోజక వర్గస్థాయి ప్రభుత్వ పాఠశాల గురుపూజోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యారంగానికి అత్యధిక నిధులు కేటాయించారన్నారు. విద్యారంగాన్ని బలోపేతం చేయడంతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాలు, రెసిడెన్షియల్ కళాశాలలో, మో డల్ స్కూల్స్ ఏర్పాటు చేసి బడుగు బలహీన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నారన్నారు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా మన ఊరు-మనబడి కార్యక్రమం ప్రారంభించి, ప్రతీ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సీట్ల కోసం ప్రతిరోజు తల్లిదండ్రుల నుండి వినతి పత్రాలు వస్తున్నా యని, ఇది సంతోషకరమైన పరిణామం అన్నారు. అనం తరం పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండ లాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న 75 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ గత 25 ఏండ్లుగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ నేతృత్వంలో ప్రతి సంవత్సరం గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయమ న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ప్రభాకర్, ఎంపీపీలు సుష్మ శ్రీ వేణుగోపాల్ రెడ్డి, ప్రవీణ విజయ భాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీలు సుప్రజా వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ప్రజాప్రతిని ధులు, వివిధ శాఖల అధికారులు, ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

డ్రయినేజీ లేక రోడ్లపైనే వర్షపు నీరు

- చెరువులను తలపిస్తున్న పరిశ్రమలు
- ఉత్పత్తుల నిలిపివేత.. రోడ్డున పడ్డ కార్మికులు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

గడ్డపోతారం పారిశ్రామిక వాడలో వర్షాలు వస్తే పరిశ్రమలు చెరువులను తలపిస్తున్నాయి. ముఖ్యంగా కొంత మంది రహదారులను కబ్జా చేయడంతో.. డ్రయినేజీ లేక రోడ్డుపైనే వర్షపు నీరు నిలిచి రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పరిశ్రమల్లో నీరు నిలవడంతో పరిశ్రమ యాజమాన్యాలు ఉత్పత్తులను నిలిపివేశాయి. యూనిసాక్స్, బూడిద పరిశ్రమ, స్టాండర్డ్ గ్లాస్సెస్, మెట్రోకెం మరికొన్ని పరిశ్రమల్లో పూర్తిగా ఉత్పత్తులను నిలిపివేశారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. దీంతో వందలాది కార్మికులు రోడ్డున పడ్డారు. ఈ విషయమై పరిశ్రమ యాజమాన్యాలు అధికారులకు మొరపెట్టుకున్నా.. స్పందించడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించి పరిశ్రమల్లో ఉత్పత్తులకు ఎలాంటి విఘాతం కలగకుండా చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



నాబార్డ్ సహకారంతో జీవనోపాధి



నవతెలంగాణ-జహీరాబాద్

గ్రామీణ చిరుధాన్యాలు పండించే రైతులకు నాబార్డు నిధులతో జీవనోపాధి కల్పిస్తున్నట్టు నాబార్డ్ ఏజీఎం వి.కృష్ణ తేజ అన్నారు. నాబార్డ్ ఆధ్వర్యంలో కేవీకేలో సోమవారం నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో కృష్ణతేజ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. చిరుధాన్యాల సాగు విధానం, వాటి నుండి వచ్చే విలువ ఆధారిత జోడింపులపైన వారం రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఉంటుంద న్నారు. ఈ శిక్షణ తీసుకోవడం వలన కలిగే లాభాలు, ఈ శిక్షణ పూర్తి అయినా తర్వాత నాబార్డ్ నుంచి ఎటువంటి సహకారం ఉంటుందో తెలిపారు. కేవీకే ఇంచార్జి హెడ్ యస్. స్నేహలత వారం రోజుల శిక్షణ నివేదికను పూర్తిగా వివరించారు. కార్యక్రమం మొదటి రోజులో భాగంగా భూసారా పరీక్ష నిపుణులు ఈ. స్వామి భూమి ఆరోగ్యాన్ని ఏ విధంగా కాపాడుకోవాలనే విషయాలపైన అవగాహన కల్పిస్తారన్నారు. పొలంలోలో పంట లేనప్పుడు మట్టి నమూనాలు సేకరించి మట్టి పరీక్ష చేయడం వలన మన భూమి ఆరోగ్యం క్షుప్తంగా అర్థం అవు తుందని.. దాని ప్రకారం యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఎండాకాలంలో పొలం చుట్టూ గెట్లు ఎత్తుగా వేసికోవడం లేక చిన్న చిన్న కాలువలు చేయడం వలన ఎక్కువ వర్షాలు పడినపుడు భూమిలో ఉన్న పోషకాలు కొట్టుకుపోకుండా కాపాడుకోవ చ్చునని వివరించారు. వి.రమేష్ శాస్త్రవేత్త సేద్యవిభాగం చిరుధాన్యాల ప్రాముఖ్యత, అవి వేయడం వలన భూమికి మనకి కలిగే లాభాల గురించి.. అవి ఏవిధంగా పండించాలి అనే విషయాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కేవీకే సిబ్బంది బి.శ్రీకాంత్, శ్రీధర్, జగన్, లక్ష్మణ్, మహిళా రైతులు పాల్గొన్నారు.

ట్రైడెంట్ కార్మికులందరికీ రీ కాల్

- 15 నుంచి తిరిగి విధుల్లోకి చేరనున్న కార్మికులు, ఉద్యోగులు
- కార్మిక నాయకులు రాములు యాదవ్



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ మండలం కొత్తూరు(బి) గ్రామ పరిధిలో గల ట్రైడెంట్ చక్కర పరిశ్రమల యాజమాన్యం కార్మికులను, ఉద్యోగులందరినీ రీ కాల్ చేసిందని.. దీంతో ఈనెల 15 నుంచి వారందరూ ఉద్యోగాల్లోకి వెళ్లనున్నట్టు కార్మిక నాయకులు రాములు యాదవ్ తెలిపారు. సోమవారం స్థానిక పరిశ్రమ ఆవరణలో కార్మికులతో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండు రోజుల క్రితం పరిశ్రమ ఎం.డితో చర్చలు జరిపి కార్మికులకు రావాల్సిన వేతనాల గురించి, పరిశ్రమలో క్రషింగ్ ప్రారంభించేందుకు, కార్మికులలో విధుల్లోకి తీసుకొని వారి బకాయి డబ్బులు చెల్లించేందుకు అగ్రిమెంట్ చేసుకున్నట్టు చెప్పారు. పరిశ్రమలో ఈ సంవత్సరం క్రషింగ్ నడవదుని, కార్మికులను విధుల్లోకి తీసుకోరని రకరకాలుగా ప్రచారాలు జరుగుతున్న తరుణంలో యజమాన్యం ముందుకు వచ్చి పరిశ్రమను నడిపించేందుకు ఉత్సాహాన్ని చూపడం హర్షించదగ్గ విషయమన్నారు. కార్మికులకు రావాల్సిన ఒక నెల జీతాన్ని కూడా యజమాన్యం చెల్లించిందన్నారు. మిగతా డబ్బులను పరిశ్రమలో క్రషింగ్ ప్రారంభం అనంతరం చెల్లించడానికి ఒప్పు కున్నారన్నారు. కార్మికులకు రావాల్సిన ఎల్ఐసి, పిఎఫ్‌ల తోపాటు ఓటి డబ్బులు ఇంకా రెండున్నర కోట్లు యజమాన్యం చెల్లించాల్సి ఉందన్నారు. పరిశ్రమను దిగ్విజయంగా నడపించి నూతన యజమాన్యానికి లాభాలు తెచ్చిపెట్టేందుకు తాము కూడా సిద్ధంగా ఉన్నామని కార్మికులు కూడా యాజమాన్యానికి తెలిపారన్నారు. ఈ చక్కర పరిశ్రమ కొనసాగితే రైతులు, కార్మికులుతోపాటు పరిశ్రమపై ఆధారపడి ఉన్న ఎంతోమందికి లాభం చేకూరుతుందని కార్మికులు కూడా విధులు నిర్వహించేందుకు ముందుకు వచ్చారన్నారు. బకాయిల ఇప్పించేందుకు కృషిచేసిన ప్రభుత్వానికి, ఎమ్మెల్యే మాణిక్‌రావుకు, కలెక్టర్, అధికారులకు రాములు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కార్మిక యూనియన్ నాయకులు రాజరత్నం, శ్రీనివాస్, రాజశేఖర్, రాజ్ కుమార్, జగదీష్ ,శేఖర్, తుకా రాం, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్మి కులు రాములు యాదవ్‌కు మిఠాయిలు తినిపించి సంబురాలు నిర్వహించారు.

ఆశా వర్కర్లు అరెస్ట్



నవతెలంగాణ-నిజాంపేట : హైదరాబాదులో ధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరుతున్న ఆశా వర్కర్లను నిజాంపేట పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. మండలంలోని అన్ని గ్రామాల ఆశా వర్కర్లను పోలీసులు వారి ఇళ్ల వద్దకు వెళ్లి అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖల ఉద్యోగస్తులను పర్మినెంట్ చేసిందని ఆశ వర్కర్లను మాత్రం రెగ్యులర్ చేయకపోవడమేమిటన్నారు. ప్రభుత్వము ఆశా వర్కర్లకు పని భారం ఎక్కువ మోపిందని, నిత్యావసర వస్తువులు కూడా ఆకాశాన్నంటాయన్నారు. చాలీచాలని జీతంతో నెట్టుకొస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.18 వేల జీతం చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన కోరికలు తీర్చే వరకు పోరాటం ఆగదన్నారు. ఇప్పటికైనా తమ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు గౌరీ బండారి అనిత, కొమ్మట బాలమణి, బండారి లక్ష్మి కానిస్టేబుల్ సునీత, శెన్నె స్వరి, తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతితో అధిక దిగుబడులు

పేట మండల వ్యవసాయ అధికారి రాజేష్ కుమార్



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట

రైతులు పత్తి పంట సాగు చేసేటప్పుడు యాజమాన్య పద్ధతి పాటించడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని పెద్ద శంకరంపేట మండల వ్యవసాయ అధికారి రాజేష్ కుమార్ అన్నారు. సోమవారం పేట మండల పరిధిలోని తిరుమలాపూర్‌లో పత్తి పంటను ఆయన పరిశీలించారు. పత్తి పంటలో ప్రధానంగా ఎర్రవల్లి తామర పురుగులు తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయని వర్షాలు అధికంగా ఉన్న సమయంలో. చలి వాతావరణంలో పంటను పాడు చేశాయని రైతులకు వివరించారు. తామర పురుగుల నివారణకు వాడాల్సిన మందుల గురించి రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు. రైతులు పంటలు సాగు చేస్తున్నప్పుడు ఏమైనా ఇబ్బందులు ఉంటే వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

రైతులకు రెండు లక్షలు రుణమాఫీ చేస్తాం



నవతెలంగాణ-చేగుంట

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేసి తీరుతామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ పేర్కొన్నారు. చేగుంట మండలం పులి మామిడి గ్రామంలో సోమవారం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలనుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో పులిమామిడి గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గ్రామ అధ్యక్షులుగా మహంకాళి రమేష్, ఉపాధ్యక్షులుగా గొర్రె మల్లేశం, మద్దూరి రాజశేఖర్ జనరల్ సెక్రెటరీ, కురుమ ఎల్లం ఫిషర్ మెన్, గ్రామ ఎస్సీ విభాగం అధ్యక్షులుగా వేణు, ఇరపట్నం రాములు, సోషల్ మీడియా గొర్రె రాజనర్సు, బూత్ లెవెల్ ఏజెంట్లుగా బండ్ల వేణు, గొర్రె అనిల్ కుమార్‌లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మాసాపేట శ్రీనివాస్, సీనియర్ నాయకులు రావి పల్లి ప్రవీణ్ రెడ్డి, పులిమామిడి గ్రామ కాంగ్రెస్ నాయకులు రావి పల్లి లక్ష్మారెడ్డి, కుమ్మరి నర్సింలు, కొమ్ము పోచయ్య, మద్దూరి బాబు, గొర్రె చంద్రం, మండల అంజయ్య, అక్కుల శ్రీకాంత్, కురుమశివులు, కురుమ బాలమల్లు, కొమ్ము రాజు, ఒగ్గు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని పరిశీలించిన ఎంపీపీ



నవతెలంగాణ-నార్సింగి

తెలంగాణ రాష్ట్ర భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ మండలి, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్‌ల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని నార్సింగి ఎంపిపి చిందం సబిత రవీందర్, బీఆర్ఎస్ పార్టీ నార్సింగి పట్టణ అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మూడు నెలల పాటు జరిగే ఈ శిక్షణ శిబిరం ఒక నెల పూర్తి చేసుకున్న సందర్భంగా పరిశీలించడం జరిగిందన్నారు. నాక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిబిరాన్ని మండలానికి తేవాలనుకున్నప్పుడు ఎవరి సహకారం లభించలేదని, తాను నార్సింగి ఎంపిడిఓ ఆనంద మేరీ, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డిల సహకారం తో తేవడం జరిగిందన్నారు. తరగతులు నిర్వహిస్తున్న భవన అద్దె తాను తన స్వంత డబ్బుతో చెల్లిస్తున్నానని తెలిపారు. శిబిరంలో మహిళలకు స్వంత కాళ్ళ పై నిలబడే విధంగా లేబర్ కార్డు ఉన్న వారికి 30 మందితో ఒక బ్యాచ్‌ను ఏర్పాటు చేసి టైలరింగ్, కుట్లు, అల్లికలు, మగ్గం లాంటి వాటి లో శిక్షణ ఇస్తున్నారని, ఒక నెల కాలం లోనే ఇక్కడ శిక్షణ పొందుతున్న వారిలో మంచి నైపుణ్యం వచ్చిందన్నారు. శిక్షణ పొందిన వారికి సర్టిఫికేట్‌లతో పాటు ఉచితంగా అత్యాధునిక కుట్టు మిషన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. పంపిణీ చేయడానికి కుట్టు మిషన్లు కేంద్రానికి చేరుకున్నాయని త్వరలోనే మిషన్లు పంపిణీ కూడా చేస్తామని అన్నారు.

ఆంజనేయ స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలి

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునితా రెడ్డి



నవతెలంగాణ-కొల్చారం

ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ ఉండాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ వాకిటి సునితారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఏడుపాయల కురువ గడ్డ ప్రాంతంలో అప్పాజీపల్లి గ్రామస్తులు నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యాక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె భక్తులనుద్దేశించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడిచినప్పుడే ప్రశాంతత ఉంటుందన్నారు. ఇక్కడి ప్రాంత ప్రజలు విగ్రహ ప్రతిష్ఠత ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గౌరీశంకర్, జడ్పీటీసీ మేఘూల సంతోష్, మాజీ సీడీసి చైర్మన్ నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి, అప్పాజీపల్లి సర్పంచ్ ఝాన్సీ లక్ష్మీ యాదగిరి, చిట్యాల యాదయ్య, కాశీనాథ్, దేవన్నగారి శేఖర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ మహంకాళి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



నవతెలంగాణ-చేగుంట

శ్రీ మహంకాళి దేవత స్థిర యంత్ర విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం చేగుంట పట్టణ కేంద్రం మెదక్ రోడ్లో మహంకాళి దేవాలయంలో సోమవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం రఘురాం పంతులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మూడవరోజు గోపూజ, శాంతి పఠనం, గర్తన్యాసం, యంత్ర ప్రతిష్ఠ, పూర్ణాహుతి, శాంతి కళ్యాణం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా సాగుతున్న అమ్మవారి ఉత్సవాలు జరుగుతున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచారు. స్థానిక సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ అమ్మవారి ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేగుంట పట్టణ ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, చిన్న పెద్ద అందరూ బాగుండాలని ఆ అమ్మవారిని వేడుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి రఘురాం, పరంజ్యోతి, శ్రీను, నగేష్, గొల్ల సత్తయ్య, స్వర్గం సిద్దిరాములు, భూపాల్, వెంకటేష్, సంతోష్, రాజేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-నార్సింగి

మండల పరిధిలోని భీంరావుపల్లి గ్రామ వార్డు సభ్యుడు బియిని భూషణం మండల తహసీల్దార్ షేక్ కరీంను తహశీల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భూషణం షేక్ కరీంతో గ్రామ రెవెన్యూ సమస్యలపై చర్చించారు. ఎమ్ఆర్ఓ కరీంకు భీంరావుపల్లి గ్రామానికి చెందిన పుల్లగళ్ల నర్సింహులుకు ఫ్యామిలీ సర్టిఫికేట్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ గ్రామంలో 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులతో ఓటరు గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేయించాలని, జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రోత్సహించాలని భూషణంకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు కండ్లకోయ యాదగిరి ఆర్ఐ నవీన్‌లు పాల్గొన్నారు.

అటకెక్కిన మన ఊరు-మనబడి పనులు

- నిధులు మంజూరైనా పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లు
- అధికారుల పర్యవేక్షణ కరువు
- శిథిలావస్థలో ఉన్న ప్రాథమిక పాఠశాల గదులు
- పనులు వెంటనే మొదలు పెట్టాలని గ్రామస్తుల వేడుకోలు

నవతెలంగాణ-నిజాంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడులను సుందరీకరణతో తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో మన ఊరు మనబడి పథకంలో భాగంగా వేలకోట్ల రూపాయలను మంజూరు చేసింది. మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రానికి చెందిన జిల్లా పరిషత్ హైస్కూల్‌కు దాదాపు రూ.20 లక్షల వరకు, ప్రాథమిక పాఠశాలకు రూ.86 లక్షల వరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసి దాదాపు ఆరు నెలలు అవుతుంది. ఇప్పటికీ కాంట్రాక్టర్లు పనులు మొదలుపెడుతలేరని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు చదువుకోవడానికి గదులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న గదులలో కూడా వర్షానికి తేమ వస్తుందని భారీ వర్షాలకు గదులు ఊరుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవుడు వరమిచ్చినా పూజారి కనుకరించడు అనే విధంగా తయారయింది పాఠశాల పరిస్థితి. పాఠశాల భవన నిర్మాణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వాలు పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లయితే కాంట్రాక్టర్లు ఎప్పుడో పనులు చేసి పెట్టే వారని, ప్రభుత్వ అలసత్వం వల్లనే పనులు జరగడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకుని పనులు మొదలు పెట్టేలా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.



నిధులు మంజూరుచేసినా ఫలితం లేదు



ప్రభుత్వం మన ఊరు-మనబడి పథకం కింద నిధులు మంజూరు చేసినామని చెప్తున్నారు తప్ప పనులు ఎక్కడ వరకు జరిగాయనే విషయాన్ని పరిశీలించే నాథుడే కరువయ్యాడు. ప్రాథమిక పాఠశాల గదులు శిథిలావస్థలో ఉన్నాయని నూతనంగా గదులు నిర్మించడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ కాంట్రాక్టర్లు పనులు మొదలు పెట్టకపోవడం బాధాకరం. ఇతర గ్రామాలలో పనులు పూర్తిగా జరిగాయి. నిజాంపేట మండలంలో పనులు చేపట్టకపోవడంలో అంతర్యమేమిటో అర్థం కావడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే మన ఊరు మనబడి పథకంలోని పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి.

-కొందేరు ప్రభాకర్, నిజాంపేట

పనులు మొదలుపెట్టేలా చర్యలు తీసుకోవాలి



జిల్లా పరిషత్ హై స్కూల్ పనులు కూడా మొదలు పెట్టడం లేదు. విద్యార్థులు తినడానికి డైనింగ్ హాలు లేక బయట చెట్ల కిందనే కూర్చొని తినే పరిస్థితి ఏర్పడింది. తెలంగాణ ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ పనులు మొదలు పెట్టకపోవడమేమిటో అర్థం కావడం లేదు. ఇతర గ్రామాలలో పనులు మొదలుపెట్టడం జరిగింది పనులు కూడా పూర్తిగా అయిపోయాయి. నిజాంపేటలో కూడా వెంటనే పనులు ప్రారంభించాలి.

- కన్నాపురం బాగా గౌడు, నిజాంపేట

అధికారులు ఎన్ని ఆటంకాలు సృష్టించినా సమ్మె ఆగదు

- ఉద్యోగులపై వేధింపులు ఆపాలి.
- లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తాం.
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మహేందర్ రెడ్డి





నవ తెలంగాణ-నర్సాపూర్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జేఏసీ ఆధ్వర్యంలో న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు ప్రభుత్వం, ఐసీడీస్ అధికారులు అత్యుత్సాహం చూపిస్తూ సమ్మె విచ్ఛిన్నం చేసే కుట్ర చేస్తున్నారని సీఐటీయూ మెదక్ జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కడారి నాగరాజులు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలో భాగంగా నర్సాపూర్‌లో సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు అనేక ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించడంలో గ్రామాలలో ప్రధాన భూమికగా పనిచేస్తున్నారన్నారు. వారి కష్టాలు తీర్చడంలో ప్రభుత్వం విఫలం చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా తమ సమస్యలు పరిష్కరించాలని అనేక సార్లు ప్రభుత్వాన్ని కోరిన సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. రాష్ట్రంలో జేఏసీగా ఏర్పడి నేటి నుంచి సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమ్మెను విచ్ఛిన్నం చేయడం కోసం సెంటర్ల తాళాలు అధికారులు పగలకొట్టి నడపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఏదిఏమైనా సమ్మె ఆపేది లేదన్నారు . ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10 లక్షలు, ఆయాకు రూ.5లక్షలు ఇవ్వాలని కోరారు. వేతనంలో సగం పెన్షన్, ప్రమాద బీమా సౌకర్యం వాటితో పాటు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెలిస్తూ సమ్మె నోటీస్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అండ్ హెల్పర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణ, విజయ, వరలక్ష్మి, ఫారీదా, సువర్ణ, ధనలక్ష్మి, విజయ, మంజుల, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని ఏపిఎంకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమని అంగన్వాడి టీచర్లు ఎల్వారుల తరపున సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సెప్టెంబర్ 11 నుంచి సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె చేయడం కొనసాగుతుందని మెదక్ జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షురాలు బాలమని అన్నారు. నిజాంపేట మండల కేంద్రంలో ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు హెల్పర్స్ సమ్మెలో కొనసాగుతున్నందున వివోలు, కార్యదర్శుల చేత అంగన్వాడి సెంటర్లో వంటలు చేపిస్తామనడం సమంజసం కాదన్నారు. దాదాపు 48 సంవత్సరాల నుంచి అంగన్వాడి టీచర్లు ఆయాలు పనిచేస్తున్నారని అంగన్వాడి వ్యవస్థను కాపాడుకుంటూ వస్తున్నామని, ప్రభుత్వం వారి డిమాండ్లను పరిష్కరించకపోవడం సమంజసం కాదన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కూడా మొండిగా వ్యవహరించిందని, ఆ ప్రభుత్వాన్ని అంగన్వాడీ టీచర్లు ఏకమై ప్రభుత్వాన్ని కూల తోయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్ల, హెల్పర్ల డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. లేనియెడల కేసీఆర్ ప్రభుత్వానికి తగిన రీతిలో గుణపాఠం చెప్తామన్నారు. ఈ కార్యక్రమంలో యశోద, రేణుక, నాగలక్ష్మి, లలిత శోభ ,దుర్గేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ట

- మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా ప్రతిష్ఠ మహోత్సవం
- సహకరించిన వారందరికి అభినందనలు తెలిపిన రాష్ట్ర నాయకులు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

మండలంలోని కోనాయిపల్లి పిటి గ్రామంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజులుగా పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధల మధ్య వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు భాషాపైన చంద్రశేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో



హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం ఉదయం 10:30 గంటలకు వేద పండితులు హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠతో పాటు శివలింగం నంది విగ్రహాలను కూడా నూతనంగా ఏర్పాటు చేశారు అలాగే ఆలయం ముందు ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు భాష బోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి సహకరించిన గ్రామ ప్రజలు, యువకులకు ఆయన అభినందనలు తెలిపారు. అందరం కలిసికట్టుగా ఉండి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని కోరారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా గ్రామ ప్రజలు హాజరై అన్న తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. విగ్రహ ప్రతిష్ఠ



మహోత్సవానికి ఉమ్మడి మండలాల పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి. రాష్ట్ర సర్పంచ్ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మైపాల్ రెడ్డి. తూప్రాన్ మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షులు, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కావేరి గారి భగవాన్ రెడ్డి. నాయకులు ఎంజాల ప్రభాకర్ రెడ్డి. రంగయ్యపల్లి సర్పంచ్ నాగభూషణంలతోపాటు అధిక సంఖ్యలో నాయకులు ప్రజలు హాజరై పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మన్నే ధర్మేందర్. నరేష్. గణేష్‌లు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వైద్యుడు మృతి

50 సంవత్సరాలు సేవలు పొందిన ప్రజలు బోరున విలపించారు



నవ తెలంగాణ-వెల్దుర్తి

చికిత్స పొందుతూ వైద్యుడు సిహెచ్ నర్సింలు సోమవారం తెల్లవారుజామున హైదరాబాదులో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. 1952 సంవత్సరంలో మండల పరిధి కుకునూరు గ్రామంలో జన్మించారు. తండ్రి శివయ్య చెట్ల మందులతో వైద్యం నిర్వహించే వారన్నారు. డాక్టర్ నరసింహులు ఏడో తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్న క్రమంలో పేదరికం అడ్డు రావడంతో చదువుకు స్వస్తి చెప్పి గత కొన్ని ఏళ్లుగా వెల్దుర్తిలో ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వరరావు చేతి కింద చిన్నా చితక పనులు నిర్వహిస్తూ మందు గోళీలు ఇస్తూ మరికొంత కాలం అనంతరం ఆర్ఎంపీగా ప్రజలకు సేవ చేయడం జరిగింది. మరికొంతకాల అనంతరం జిల్లాలోనే గుర్తింపు పొంది మండల కేంద్రంలో వెంకటేశ్వర నర్సింగ్ హోమ్ ఏర్పాటుచేసి మండల ప్రజలకే కాక అంతర్ జిల్లా ప్రజలకు సేవ చేసిన ఘనత ఈయనకే దక్కింది. ఇటు వైద్య వృత్తి, అటు సామాజిక సేవలో తలమునకలై ఉండేవారు. ఎంబీబీఎస్ డాక్టర్ చేయలేని వైద్యం ఈయన చేసి శభాష్ అనిపించుకున్నారు. అటు సామాజిక సేవలో సబ్బండ వర్గాల ప్రజలకు వారి వారి కులదేవతలను స్వయంగా డబ్బులు ఖర్చు చేసి దేవతామూర్తులను ఇప్పించిన ఘనత ఈయనకే దక్కింది. అటు వైద్య రంగంలో ఇటు ధార్మిక కార్యక్రమాలు ఎన్నో సేవలు అందించి ప్రజల మన్ననలు పొంది అకాల మరణం పొందడంతో మండలం, జిల్లా నుంచి తరలివచ్చిన జనం బోరున విలపించారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యాన్ని నింపారు. ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

- ఉపాధ్యాయులను సన్మానించడం అదృష్టం
- టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అనిల్ కుమార్

నవ తెలంగాణ-నర్సాపూర్

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని ఉపాధ్యాయులను సన్మానించడం తన అదృష్టమని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ అన్నారు. సోమవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సాపూర్‌లోని చాముండేశ్వరి కళ్యాణ మండపంలో గాలి అనిల్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాలి అనిల్ కుమార్ హాజరై ఉపాధ్యాయులకు సన్మానించి మెమెంటోలను అందజేశారు ఈ సందర్భంగా గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని అన్నారు. తల్లిదండ్రుల తర్వాత గురువునే దైవంగా భావించే సంస్కృతి మనదని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలోనే ఉంటుందన్నారు. అంతేగాక పాఠశాల తరగతి గదిలోని దేశ భవిష్యత్తు ఉంటుందని ప్రస్తుతం ఉపాధ్యాయులందరూ విద్యార్థులకు క్రమశిక్షణను నేర్పి వారు జీవితంలో ఉన్నత స్థాయికి చేరే విధంగా చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులను సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనన్నారు. ఉపాధ్యాయులు చేసిన సేవలు మరువలేనివన్నారు. నర్సాపూర్ నియోజకవర్గ ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, ఎంఈఓ బుచ్చా నాయక్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు డి ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ నాయకులు సంఘసాని నర్సింగరావు, రాధాకృష్ణ గౌడ్, శ్రీశైలం యాదవ్, రషీద్, మల్లేష్ యాదవ్, అజ్మత్ ఉదయ్ కుమార్ వివిధ మండలాల ఉత్తమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు .





విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన పెద్ద శంకరంపేట మండల పరిధిలోని జూకల్ గ్రామంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం జుగల్ గ్రామానికి చెందిన కుర్మ రాజు (35) అనే వ్యక్తి గొర్రెలను మేపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. రాత్రి సమయంలో ఇంటిలో విద్యుత్ సరి చేస్తుండగా విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య రేణుక ఇద్దరు కుమారులు ఉన్నారు. ప్రభుత్వం ఎలాగైనా మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కోరుతున్నారు.

లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వద్ద పోటెత్తిన భక్తులు



నవతెలంగాణ-మర్కుక్ : శ్రావణ మాసంలో భాగంగా మండలంలోని గణేష్ పల్లి గ్రామ శివారులో గల బాట లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రతి శని, సోమవారం రోజున ఎండ్ల బండ్లతో ఊరేగింపుగా వచ్చి స్వామి వారికి భక్తులు తెచ్చిన నూనె, పసుపు,కుంకుమ, బియ్యం, సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. అనంతరం ఆలయ పరిసరాలలో వనభోజనాలు చేస్తారు. శ్రావణ మాసంలో సోమవారం ఆఖరివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మోహన్ పంతులు, శ్రీనివాస్, సతీష్, మణికంఠ తదితరులున్నారు

పలు కార్యమాల్లో పాల్గొన్న జెడ్పీటీసీ కృష్ణా రెడ్డి

నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలో నిర్వహించిన శ్రీ రాజరాజేశ్వరి దేవాలయం (ఒంటి గుడి) 6వ వార్షికోత్సవ కార్యక్రమానికి జెడ్పీటీసీ బానాపురం కృష్ణా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా, అన్న దాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణా రెడ్డి మాట్లాడుతూ నార్సింగి గ్రామంలో ఈ ఆలయం అతి పురాతన ఆలయమున్నారు. ఆలయాన్ని 2017లో పునర్ నిర్మాణం చేసి అప్పటి నుంచి వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తారని తెలిపారు. గుడికి ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని కోరారని, తాను ఏతతో ఈ విషయమై చర్చించి నిర్మాణ అవకాశాలను పరిశీలిస్తానన్నారు. అవకాశం లేని యెడల తాను అన్ని కులస్తుల ఆర్థిక సహకారంతో ప్రహరీ గోడ నిర్మిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్టిం అశోక్ గుప్తా, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, ఉప సర్పంచ్ కాలేరు యోగి, మాజీ ఉప సర్పంచ్ మంచికట్ల విజయకుమార్, ఎల్టిం వెంకటేష్, ధర్మాకర్ నాగోజీ, గణపురం సిద్దిరెడ్డి, ఎల్టిం శంకర్, నారాయణ్ రెడ్డి స్వామి రెడ్డి, వెంకట్ రెడ్డి, ఎల్టిం దక్షిణ మూర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం నార్సింగి పట్టణం కేంద్రంలో



నిర్వహించిన మాజీ ఎంపీటీసీ ఆకుల మల్లేష్ గౌడ్ తండ్రి ఆకుల బుచ్చ గౌడ్ దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరయి బుచ్చ గౌడ్ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. అనంతరం మల్లేష్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, సొసైటీ చేర్మన్ శంకర్ గౌడ్, పార్టీ నాయకుడు సిద్ధు, యూత్ నాయకుడు రాజశేఖర్ పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వం

నవ తెలంగాణ-మిరు దొడ్డి : రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని వ్యవసాయ అధికారి మల్లేశం అన్నారు. మిరుదొడ్డి మండల వ్యాప్తంగా 5019 మంది రైతులకు రుణమాఫీ కావడం జరిగిందన్నారు. రూ.27,04,10,522 లను ప్రభుత్వం రైతుల ఖాతాలో నేటి వరకు జమ చేసిందన్నారు. లక్ష రూపాయల లోపు రైతులకు ప్రభుత్వం రుణ మాఫీ చేస్తుందని వెల్లడించారు. అనంతరం మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకును సందర్శించి బ్యాంక్ మేనేజర్‌తో మాట్లాడి రైతులకు రుణమాఫీ డబ్బులను చెల్లించాలని సూచించారు. ప్రభుత్వం మంజూరు చేసిన రుణమాఫీ డబ్బులను పాత అప్పుల కిందికి బ్యాంక్ అధికారులు జమ చేయవద్దని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సిద్దిపేట
మంగళవారం | సెప్టెంబరు 12 2023 | www.navatelangana.com

పీఎఫ్ ఉన్న ప్రతి కార్మికురాలకు ఆసరా పింఛన్ ఇవ్వాలి

హెచ్ఎంఎస్ జిల్లా అధ్యక్షుడు ఈ దారి మల్లేశం

నవతెలంగాణ-మిరు దొడ్డి



అర్హులైన బీడీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎలాంటి షరతులు లేకుండా పెన్షన్ మంజూరు చేయాలని హెచ్ఎంఎస్ జిల్లా అధ్యక్షుడు ఈదారి మల్లేశం అన్నారు. బీడీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో బీడీ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అర్హులైన బీడీ కార్మికులకు పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన బీడీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. పిఎఫ్ కలిగి ఉన్నప్పటికీ సంవత్సరాలు గడుస్తున్న పెన్షన్ ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు పెన్షన్లు మంజూరు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అనంతరం బీడీ కార్మికులతో కలిసి ఎంపీడీవో రాజిరెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ నాయకులు ఈదారి లక్ష్మణ్ గుండమ్మగారి మధు, కరుణాకర్ బీడీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదివితే మంచి ఫలితాలు

నవతెలంగాణ-నంగునూరు



విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని గ్రామ సర్పంచ్ నారోజు విజయలక్ష్మి-బ్రహ్మాచారి అన్నారు. సోమవారం నంగునూరు మండలం కొండంరాజ్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఐడీ కార్డులు, క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. దాత సిల్వని సతీష్ కుమార్ ఆర్థిక సహకారంతో వీటిని సమకూర్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పబ్బతి ప్రియాంక రాజిరెడ్డి, ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ తిరుపతి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, నర్సయ్య, స్వప్న, రజిత, రజనీత పాల్గొన్నారు.

అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

- సమగ్రంగా సర్వే నిర్వహించి అనర్హుల పేర్లు తొలగించాలి
- మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయింపు
- డబుల్ బెడ్ రూమ్ సాధన కమిటీ కన్వీనర్ సందబోయిన ఎల్లయ్య


నవ తెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ పట్టణంలోని అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని సమగ్రంగా సర్వే నిర్వహించాలని డబుల్ బెడ్ రూమ్ సాధన కమిటీ కన్వీనర్ సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గజ్వేల్ పట్టణంలో సమగ్రంగా సర్వే నిర్వహించి అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. సుమారు రెండు గంటలపాటు గేటు ముందు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇచ్చిన సర్టిఫికెట్లను రద్దుచేసి మొదటి ప్రాధాన్యతగా మీకే ఇస్తామని తెలిపి సమగ్రంగా సర్వే నిర్వహించకుండా సొంత ఇండ్లు ఆస్తులు కలిగిన వారికి స్థానికంగా గుర్తింపు కార్డు లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందజేశారని విమర్శించారు. 30 సంవత్సరాల పైబడి అద్దెకు ఉంటూ అన్ని రకాల అర్హత ఉన్న వారి పేర్లు జాబితాలో లేవని డబల్ బెడ్ రూమ్ ఎంపికలో అవినీతి జరిగిందని విమర్శించారు. గత పది సంవత్సరాలుగా ఒక్కరికి కూడా డబల్ బెడ్ రూమ్ ఇవ్వకపోగా ప్రజల మధ్య కొట్లాటలు పెట్టే విధంగా డబల్ బెడ్ రూమ్‌లో సర్వే ఉందన్నారు. గజ్వేల్ పట్టణంలో 5000 మందికి ఇల్లు ఇస్తామని తెలిపి ప్రభుత్వం ఇండ్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ పేదలందరిని మోసం చేస్తుందన్నారు. స్థానిక మున్సిపల్, రెవెన్యూ, కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరిగినా ప్రజా ప్రతినిధులకు పేర్లు రాసి ఇచ్చినా పట్టించుకోవడంలేదన్నారు. అన్నిటికీ ఆదర్శంగా ఉందని చెబుతున్న ప్రభుత్వం పట్టణంలోని ప్రజలందరికీ ఎందుకు న్యాయం చేయడం లేదని ప్రశ్నించారు. మున్సిపల్ కార్యాలయం వద్దకు వచ్చిన వైస్ చైర్మన్ జకీయొద్దీన్ మాట్లాడుతూ అర్హులకు న్యాయం జరిగే విధంగా తన వంతు కృషి చేస్తున్నానన్నారు. మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ సుధాకర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డబల్ బెడ్ రూమ్ సాధన కమిటీ నాయకులు నర్సింహులు పద్మ వెంకట చారి స్వామి గణేష్ శివయ్య సంపత్ మానస లక్ష్మి ఆయేషా, కవిత, శ్రీనివాస్, బాసయ్య తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

నవతెలంగాణ-మద్దూరు



చేర్యాల మండలంలోని అర్జున్ పట్ల గ్రామానికి చెందిన భీమ్ రెడ్డి గోపాల్ రెడ్డికి చెందిన ఇల్లు ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ కావడంతో పూర్తిగా దగ్ధమైంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం ఫ్రిడ్జ్ షార్ట్ సర్క్యూట్ కావడంతో ఇంట్లో ఉన్న సామాగ్రితో పాటు రూ.12 వేల నగదు పూర్తిగా దగ్ధమైందని, షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం కావడంతో సుమారుగా రూ.2 లక్షల నష్టం వాటిలినట్లు బాధితులు బోరున విలపిస్తూ తెలిపారు షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని సర్పంచ్ భీమ్ రెడ్డి మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ సింగపాక బాలమ్మలు కోరారు

రైతు బీమా చెక్కును అందజేసిన ఎంపీటీసీ

నవ తెలంగాణ-ములుగు



అడవిమస్జిద్‌లో ఇటీవల గ్రామానికి చెందిన శ్రీరాములు మృతి చెందగా రూ.5 లక్షల రైతు బీమా మంజూరు అయ్యింది. సర్పంచ్ శైనాజ్ నజీర్,ఎంపిటిసి మధుసూదన్ రెడ్డిల ఆధ్వర్యంలో శ్రీరాములు భార్యకు రైతు బీమా ప్రొసీడింగ్ (చెక్కు)ను వంటిమామిడి మార్కెట్ కమిటీ అధ్యక్షుడు జహంగీర్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నర్సింహారెడ్డి, జిల్లా కో అప్షన్ సభ్యుడు సలీం, యువత విభాగం ఉపాధ్యక్షుడు జుబేరు పాషాలు అందజేశారు. వారి వెంట పిఏసీఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్ గౌడ్, సీనియర్ నాయకుడు అర్జున్ గౌడ్, అలీనగర్ సర్పంచ్ భూపాల్ రెడ్డి, ములుగు ఎంపిటిసి లింగ హరిబాబు, ఏఈవో పృథ్వి, బీఆర్ఎస్ నాయకులు మహదేవుని శ్రీనివాస్ గౌడ్, శంకర్,శ్రీనివాస్, ఆసీఫ్,యూసుఫ్ పాల్గొన్నారు.

పదవ తరగతి టాపర్స్‌కు ప్రతిభ అవార్డ్స్

నవ తెలంగాణ-సిద్దిపేట



నవజీవన్ ఎంప్లాయ్ వెల్ఫేర్ సొసైటీ (న్యూస్) ఆధ్వర్యంలో పదవ తరగతి మండల టాపర్స్ కు ప్రతిభ అవార్డ్స్, పురస్కారాలను మంత్రి హరీష్ రావు చేతుల మీదు గా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తున్నామని, కేజీ టు పీజీ ఉచిత విద్యను అందిస్తున్నామన్నారు. న్యూస్ అందించే పురస్కారాలకు స్ఫూర్తి పొంది ఉన్నత స్థాయికి చేరుకొని, మంచి స్థాయిలో స్థిరపడాలన్నారు. మీ వెనుక తరం విద్యార్థినీ విద్యార్థులకు ఇలాంటి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజుల రాజనర్సు, కౌన్సిలర్లు గ్యాదరి రవీందర్, సాకి బాలలక్ష్మి ఆనంద్, చంద్రం, న్యూస్ అధ్యక్షులు ఎస్ కనకయ్య , సభ్యులు శివయ్య, పాకాల రాజయ్య ఏ రామకృష్ణ , విద్యాసాగర్, రవి, బాలరాజ్, స్వామి, నవీన్, మల్లేశం, నర్సింలు, జువ్వన్న కనకరాజు, గుర్రాల శ్రీను, బయ్యారం ఇస్తారి, పెరిక పర్శరాములు, చందులపురం రాజు పాల్గొన్నారు.

చేర్యాల న్యాయ వాదుల నూతన కార్యవర్గం ఎన్నిక

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా భూమిగారి మనోహర్



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల ప్రాంత న్యాయ వాదులు ఆదివారం రాత్రి చేర్యాల మండల కేంద్రంలోని కోర్టు కోసం కేటాయించిన ఎంపిడివో కార్యా లయ భవనం ఆవరణలో సమా వేశం నిర్వహించారు.ఈ సందర్భం గా నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయవాదుల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది భూమిగారి మనోహర్, ఉపాధ్యక్షుడిగా మెరుగు రమేష్, ప్రధాన కార్యదర్శిగా తాటికొండ ప్రణీత్, సహాయ కార్యదర్శిగా పర్వతం రాములు, కోశాధికారిగా పొన్నం సురేష్, క్రీడలు,సాంస్కృతిక కార్యదర్శిగా అంకని సురేందర్ కార్యవర్గ సభ్యులుగా నల్లగొండ సంతోష్, ఊట్కూరి అమర్, అనంతోజు వెంకట కృష్ణ, గుస్క వెంకటేష్ ఎన్నికయ్యారు. ఎన్నికైన కార్యవర్గం సోమవారం సిద్దిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు యస్. జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి చేర్యాల కోర్టును వీలైనంత తొందరగా ప్రారంభించాలని కోరారు. అనంతరం సిద్దిపేట న్యాయవాదులు నూతన కమిటీని అభినందించారు.

సరిస్కా సేవా సంస్థ అగ్రికల్చర్ సస్టైనబిలిటీ ప్రాజెక్టు ఆధ్వర్యంలో

నర్సాపూర్ గ్రామంలో పశు వైద్య శిబిరం ఏర్పాటు

నవ తెలంగాణ-ములుగు



నర్సాపూర్ గ్రామం ములుగు మండలం సిద్దిపేట జిల్లాలో ఇంటర్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సహాయ సహకారాలతో సరిస్కా సేవా సంస్థ అగ్రికల్చర్ సస్టైనబిలిటీ ప్రాజెక్టు ద్వారా నర్సాపూర్ గ్రామంలో సోమవారం పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ పశు వైద్య శిబిరం ములుగు మండల జంతు వైద్యశాఖ అధికారులు డాక్టర్ పల్లవి, డాక్టర్ బాబా, డాక్టర్ విష్ణు సరిస్క సేవా సంస్థను అధికారులు మేనేజర్ గగన్ శర్మ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సందీప్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిమచారు. ఈ క్యాంప్‌ను ప్రోత్సహించడానికి నర్సాపూర్ గ్రామ అధికారులు ఎంపీటీసీ నవ్య శ్రీ రాజేందర్ రెడ్డి సర్పంచ్ మల్లేష్ యాదవ్‌లు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు సరిస్కా సేవా సంస్థ అధికారులను అభినందించడంతో పాటు, పశు వైద్య శిబిరం విజయవంతం కావడంతో హర్షం వ్యక్తం చేశారు

రిపోర్టర్ వేణు కుటుంబానికి అండగా మంత్రి హరీష్ రావు

నవ తెలంగాణ- గజ్వేల్



రిపోర్టర్ వేణు కుటుంబానికి అండగా ఉంటానని మంత్రి తన్నీరు హరీష్ రావు హామీ ఇచ్చారని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళిలు తెలిపారు. ఇటీవల గజ్వేల్ పట్టణానికి చెందిన రిపోర్టర్ అర్కనపల్లి వేణు మాధవ్ మృతి చెందడం జరిగింది. వారి కుటుంబానికి సంతాపం తెలియచేస్తూ వారి కుటుంబ సభ్యులకు సోమవారం రూ.2 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మంత్రి హరీష్ రావు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఉండటం వలన ఆర్థిక సహాయాన్ని పంపించారన్నారు. వేణు ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమన్నారు. కష్టాలు ఎదురైనప్పుడు వాటిని ఎదిరించి అధిగమించాలన్నారు. ఆత్మస్థైర్యంతో ముందుకు నడవాలని ఓదార్పునిచ్చారు. ఈ సందర్భంగా వారి వెంట వైస్ చైర్మన్ జాకీర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బెండే మధు, టౌన్ ప్రెసిడెంట్ నవాజ్ మీరా, కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గుంటుకు రాజు, నర్సింగరావు, రవీందర్, రమేష్ గౌడ్ , మార్కెట్ డైరెక్టర్ ప్రవీణ్, నరేందర్, మోసిన్ తదితరులు ఉన్నారు.

అంగన్వాడి ఉద్యోగులకు రూ.25 వేల వేతనంగా చెల్లించాలి

అంగన్వాడి ఉద్యోగులపై అధికారుల కక్ష సాధింపు
నిరంకుశ విధానాలు మారకుంటే సమ్మె మరింత ఉధృతం చేస్తాం

నవ తెలంగాణ- దుబ్బాక



చట్ట ప్రకారం 15 రోజుల ముందే సమ్మె నోటీసు ఇచ్చిన అంగన్వాడి ఉద్యోగులపై పలు శాఖలకు సంబంధించిన ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టి సమ్మెను విచ్చినం చేసే కుట్రలు పన్నారని, ఈ దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.భాస్కర్ అన్నారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేపడుతున్న అంగన్వాడి ఉద్యోగులను వేధించడం సరికాదన్నారు. అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, వారికి కనీస వేతనంగా రూ.26 వేలు చెల్లించాలని కోరుతూ సోమవారం సిద్దిపేట జిల్లా దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సమ్మెను ప్రారంభించారు. సమ్మెకు సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మద్దతు తెలిపి మాట్లాడారు. గత 48 ఏళ్లుగా ఐసిడిఎస్‌లో పనిచేస్తూ ప్రజలకు సేవలందిస్తున్న అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ,ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధమైన సౌకర్యాలు ఏవి రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాండిచ్చేరి, తమిళనాడు రాష్ట్రాల్లో ఇప్పటికే అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం జరిగిందన్నారు. కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల్లో హెల్త్ కార్డులు మంజూరు, కర్నాటకలో సుప్రీం తీర్పు ప్రకారం గ్రాట్యుయేట్ కూడా చెల్లిస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో వీఆర్ఏ, పంచాయతీ సెక్రటరీలు, కాంట్రాక్టు ఉద్యోగులు, ఆర్టీసీ కార్మికులను పర్మినెంట్ చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినట్లే అంగన్వాడి ఉద్యోగులను సైతం పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సమ్మె డిమాండ్ల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా అంగన్వాడీ ఉద్యోగుల యూనియన్ నాయకత్వంతో చర్చించి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమ్మెలో సీఐటీయూ నాయకులు భాస్కర్, అంగన్వాడీ టీచర్లు నాగరాణి, పద్మ, విజయ, పుష్ప, భూలక్ష్మి, బసవరాణి, రమ, చంద్రకళ, మంజుల, కవిత, అంజమ్మ, వసంత, విజయ, రాణి, జ్యోతి, దేవమ్మ పలువురు పాల్గొన్నారు.



నవతెలంగాణ-తొగుట

అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేసి కనీస వేతనాలు రూ.26 వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.భాస్కర్, అంగన్ వాడి యూని యన్ జిల్లా ప్రధనకార్యదర్శి ఎం.పద్మా డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలో అంగన్వాడి ఉద్యోగుల సమ్మె ప్రారంబించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేసి కనీస వేతనాలు రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. చట్టం ప్రకారంగా సమ్మెకు వెళ్తున్న అంగన్వాడి ఉద్యోగుల పైన రాష్ట్ర ప్రభుత్వం,అధికారులు కక్ష సాధింపు చర్యలకు పోవడం నిర్బంధాలు విధించడం సరైన విధానం కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎస్.లక్ష్మి, అంగన్వాడి ఉద్యోగులు అనిత, మాదవి, వసంత, వీణ, జ్యోతి, శ్యామల, స్వప్న కనకలక్ష్మి, కవిత, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతమైన ప్లానర్స్ అందించాలి

ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

నవ తెలంగాణ- గజ్వేల్



ఇంజనీర్లు ఇంటి నిర్మాణ యజమానులకు నాణ్యతమైన ప్లానర్స్‌ను భూములకు అనుగుణంగా ఇవ్వాలని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళిలు అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో బాలాజీ ప్లానర్స్ డ్రీమ్ హోమ్ కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో ప్లానర్స్ ఇచ్చే ఇంజనీర్లు ముందుగా భూమిని పరిశీలించి దానికి అనుగుణంగా ఉండే విధంగా నిర్మాణాలు చేయాలని సూచించాలన్నారు. భవిష్యత్తులో భూకంపాలు, ఇతర సంఘటనలు ఏమైనా జరిగినప్పుడు భవనాలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నిర్మాణాలు చేపట్టాలని వారు సూచించారు. స్థానిక యువకుడు ఇంజనీర్ గడీల సంజయ్ కుమార్ స్వయం ఉపాధి కోసం ఏర్పాటు చేసుకున్న ప్లానర్స్ ఆఫీస్ విజయవంతంగా ముందుకు సాగాలని ఆశిస్తున్నామన్నారు. గడీల జయరాములు ముదిరాజ్ స్థానికంగా అందరికీ సమేతంగా ఉండాలని, ఆయన కుమారుడు గడీల సంజయ్ కుమార్ ప్లానర్ ఇంజనీర్‌గా రాణించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు గోపాల్ రెడ్డి, లక్ష్మి కిషన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలి

32 రకాల రిజిస్టర్‌లను ప్రభుత్వమే సరఫరా చేయాలి
సమస్యల పరిష్కారం కోసం "ఛలో హైదరాబాద్" కు తరలిన ఆశ వర్కర్లు

నవతెలంగాణ-దుబ్బాక



ఏళ్ల తరబడి ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్న ఆశా వర్కర్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు అమలు చేయకుండా మోసం చేస్తున్నాయని సిఐటియు జిల్లా కోశాధికారి జి.భాస్కర్ విమర్శించారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా ఆశ వర్కర్లకు కనీస వేతనంగా రూ.18 వేలు అమలు చేయాలని, 32 రకాల రిజిస్టర్‌లను ప్రభుత్వమే సరవరా చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ "హైదరాబాద్ లోని హెల్త్ కమిషనర్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నా"కు దుబ్బాక నుంచి ఆశ వర్కర్లు తరలివెళ్లారు. వీరికి సిఐటియు జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మద్దతు తెలిపి మాట్లాడారు. 2021 కి సంబంధించిన ఆరు నెలల పిఆర్సి వేతనాలను ఆశాలకు వెంటనే చెల్లించాలన్నారు. టీబి, లెప్రసీ, కంటి వెలుగు, తదితర పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు సంబంధం లేకుండా అదనపు పనులను అప్పగించడం ఉపసంహరించుకోవాలని, అలాగే వారికి ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని కోరారు. ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్, ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల, భాగ్యలక్ష్మి, భారతి, శ్యామల, శోభ, చంద్రకళ, సంతోష, అనిత, లత, వసుంధర పలువురున్నారు.

పాఠశాలకు ఫ్యాన్లు, పరీక్ష ప్యాడ్స్ పంపిణీ

అదర్శ పాఠశాల ఉపాధ్యాయుడు నరేందర్

నవతెలంగాణ-మర్కుక్



ప్రభుత్వ పాఠశాలలలో గుణనాత్మకమై విద్య లభిస్తుందని, అనేక సౌకర్యాలు, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని మర్కుక్ ఎంఈవో ఉదయ భాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అంగడి కిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలకు నాలుగు క్రామ్ టన్ సీలింగ్ ఫ్యాన్లు, 176 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పూర్వ ప్రాథమిక విద్యార్థులు 35 మంది పెన్సిల్‌లను జగదేవపూర్ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు వెలుగు నరేందర్, ఎంఈవో, గ్రామ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓంకార్ రాధ కృష్ణ, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ చల్లా బాల్ రెడ్డిలతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత అవకాశాలు ఉన్నాయని, ప్రజలందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి సదుపాయాలన్నింటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి ,మాజీ చైర్మన్ కుమ్మరి కనకయ్య, పాఠశాల ఉపాధ్యాయులు రామకృష్ణ రెడ్డి, హరిక, వివి చిన్ని కృష్ణ, విద్యార్థుల తల్లితండ్రులు, ప్రజాప్రతినిధులు , తదితరులున్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం బాగు

నవతెలంగాణ-నంగునూరు



గర్భవతులు, బాలింతలందరూ పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని గ్రామ సర్పంచ్ చౌడుచెర్ల మమతా జయపాల్ రెడ్డి అన్నారు. సోమవారం నంగునూరు మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రం-1 ను ఎంపీటీసీ కోల సునీతతో కలిసి ప్రారంభిం చారు. అనంతరం అంగన్వాడీ టీచర్ తోట పద్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎనగందుల మనీష్ కుమార్, పిల్లల తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కొమురవెల్లి దేవస్థాన సఫాయి కార్మికుల ధర్నా

62 మంది కార్మికులకు సంవత్సరమంతా పని కల్పించాలి
సీపీఎం పార్టీ కార్మికుల సమ్మెకు సంఘీభావం

నవ తెలంగాణ-కొమురవెల్లి



కొమురవెల్లి దేవస్థాన సఫాయి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంవత్సరం పొడవునా 62 మందికి పని కల్పించాలని రాజగోపురం ముందు సోమవారం కార్మికులు ఆందోళన చేపట్టారు. సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ 62 మంది కార్మికులకు సంవత్సరం పొడవునా పని కల్పించాలని డిమాండ్ చేశారు.

సీపీఐ(ఎం) పార్టీ సంఘీభావం

రాజగోపురం ముందు సఫాయి కార్మికులు చేపట్టిన ధర్నాకు సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో సంఘీభావం ప్రకటించారు ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ కోట్ల రూపాయల ఆదాయం ఉన్న మల్లన్న ఆలయానికి 62 మంది సఫాయి కార్మికులు చేస్తున్న కష్టానికి జీతాలు ఇచ్చేందుకు డబ్బులు లేవా అని ప్రశ్నించారు. 62 మంది కార్మికులకు 31 మందిని పనిలోకి తీసుకొని మరొక 31 మందికి పని కల్పించక పోవడం సరికాదన్నారు. పరిసరాలను శుభ్రపరిచే కార్మికుల పొట్ట కొట్టొద్దని అన్నారు.



ఎమ్మెల్యే హామీతో ధర్నా విరమించిన కార్మికులు

కార్మికుల ధర్నా విషయాన్ని ఆలయ ఈఓ పాలకమండలి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఆలయానికి చేరుకొని సఫాయి కార్మికుల సమస్యను ఎండోమెంట్ కమిషనర్ ఆమోదంతో పది రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సఫాయి కార్మికులతో ధర్నా విరమింప చేశారు సంఘీభావం తెలిపిన వారిలో రాంసాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్, నాయకులు తాడూరి మల్లేశం, మేకల కృపాకర్, సీఐటీయూ మండల నాయకులు ఆరుట్ల రవీందర్, కరోళ్ళ ఎల్లయ్య, తదితరులు సంఘీభావం తెలిపారు.

రెవెన్యూ డివిజన్ మంజూరుకై ఎంపీకి వినతి

నవతెలంగాణ -దుబ్బాక



ఏడేళ్లుగా తీరని కలగా ఉన్న 'దుబ్బాక రెవిన్యూ డివిజన్ ఏర్పాటు' ప్రక్రియను త్వరగా ప్రారంభించేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని, నియోజకవర్గ కేంద్రమైన దుబ్బాకను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించి మంజూరయ్యేలా కృషి చేయాలని కోరుతూ దుబ్బాక రెవిన్యూ డివిజన్(డి.డి.ఎఫ్) జేఏసీ ప్రతినిధులు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని ఆయన నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.తమ అభ్యర్థన కు సానుకూలంగా స్పందించిన ఎంపీ ప్రభాకర్ రెడ్డి దుబ్బాకను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు డి.డి.ఎఫ్ అధ్యక్షుడు మాడబోయిన శ్రీకాంత్ చెప్పారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రొట్టె రాజమౌళి,డిడిఎఫ్ జేఏసి ప్రతినిధులు రేపాక భాను,చింత సంతోష్, కడవేర్గు రాజేందర్ పలువురున్నారు.

పత్తిలో సస్య రక్షణ చర్యలు పాటించాలి

మండల వ్యవసాయ అధికారి డా.టి.నాగేందర్ రెడ్డి

నవతెలంగాణ-మర్కుక్



అకాల వర్షాల రీత్యా రైతులు ప్రత్తిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మర్కుక్ మండల వ్యవసాయ అధికారి డా.టి.నాగేందర్ రెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామములలో అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న ప్రత్తి పొలాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరు నిలువ వుండే పత్తి పొలాల్లో అత్యంత వేగంగా పెరిగే ఈ పారా విల్ట్ అనేది ఒక భౌతికమైన రుగ్మత, ఆకులు ఎండిపోవడం , రంగుమారడం దీని లక్షణాలు కనిపిస్తాయన్నారు.ఈ తెగులు విస్తరించేకొలది ఆకులు రంగు రాలిపోవడం నుంచి ఎరుపు రంగులోకి మారతాయని, పారావిల్ట్ ను "సడెన్ విల్ట్" అని కూడా పిలుస్తారన్నారు. ఇది పొలంలో చెదురు మదురుగా కొన్నిప్రాంతాలలో కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణు వర్ధన్,రైతు గడ్డం ప్రవీణ్ ,తదితరులున్నారు.

భాస్కర్ రెడ్డికి రూ.1లక్ష చెక్కు అందజేత



నవ తెలంగాణ-దుబ్బాక : రోడ్డు ప్రమాదంలో కాలును కోల్పోయి నడవలేని స్థితిలో ఉన్న దుబ్బాక మండల పరిధిలోని రగోత్తంపల్లి గ్రామానికి చెందిన కద్దూరి భాస్కర్ రెడ్డికి దుబ్బాక ఎమ్మెల్యే అండగా నిలిచాడు. మూడు చక్రాల మోటార్ సైకిల్ కోసం ఎమ్మెల్యే రఘునందన్ రావు తన సొంత ఖర్చులతో రూ.1లక్ష సాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. సోమవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రఘునందన్ రావు చేతుల మీదుగా బాధితుడు భాస్కర్ రెడ్డికి ఈ చెక్కును అందజేశారు. బీజేపీ నాయకులు చింత సంతోష్ కుమార్, అంబటి బాలేష్ గౌడ్, ఎస్ఎన్ చారి, అరిగే కృష్ణ, సుంకోజు ప్రవీణ్ కుమార్, మచ్చ శ్రీనివాస్, పుట్ట వంశీ పలువురున్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-మర్కుక్ : మండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన లింగని నర్సయ్య(68)అనారోగ్యంతో సోమవారం ఉదయం మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న రైతు బంధు సమితి మర్కుక్ మండలాధ్యక్షులు సాయిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి భాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మర్కుక్ మాజీ సర్పంచ్ కర్రోళ్ళ నర్సింలు, నాయకులు గడ్డల సత్యం, ఇసకంటి నర్సింలు, తదితరులున్నారు.

జనగామ నియోజకవర్గం ప్రజలు భారీ మెజార్టీతో గెలిపిస్తారు



నవ తెలంగాణ కొమురవెల్లి: రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో జనగామ నియోజకవర్గ ప్రజలు తనను భారీ మెజార్టీతో గెలిపిస్తారని, మూడవ సారి సీఎంగా కేసీఆర్ కావడం ఖాయమని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. సోమవారం కొమురవెల్లి మండలంలో ఆయన పర్యటించారు. పోసాన్ పల్లి లో రూ.12 లక్షలతో ఎస్సి కమ్యూనిటీ హాల్‌కు భూమి పూజ, అనంతరం సర్పంచ్ పచ్చిమడ్ల స్వామితో కలిసి రసూలబాద్ లో రూ.13.60 లక్షలతో నిర్మించిన అంగన్ వాడీ కేంద్రాన్ని, రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి, మండలంలోని 27 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈసారి అసెంబ్లీ ఎన్నికలలో జనగామ నియోజకవర్గం ప్రజలు తనను బారి మెజార్టీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. తహసీల్దార్ లక్ష్మినారాయణ, ఎంపీపీ తలారి కీర్తన, ఎంపీడీఓ అనురాధ, ఆర్ఐ శ్రీనివాస్, వైస్.ఎంపీపీ రాజేందర్ రెడ్డి, జడ్పిటిసి సిద్ధప్ప, చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేశం, వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ సురేష్, కార్యదర్శి కిరణ్, వార్డు సభ్యులు రాములు, శ్రవణ్, వరలక్ష్మి, సునీత, ఖాజాబి పాల్గొన్నారు.

పంచాయతీ భవన నిర్మాణం కోసం తీర్మానం

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలం కేశనాయక్ తండా గ్రామంలో నూతన పంచాయతీ భవన నిర్మాణం కోసం సోమవారం గ్రామ సభ నిర్వహించారు. గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సర్పంచ్ బానోతు రవిందర్ నాయక్ సభాధ్యక్షత వహించిన గ్రామ సభకు ముఖ్య అతిథిగా ఎంపిఓ కవికుమార్ హాజరయ్యారు. గ్రామంలోని క్రీడా ప్రాంగణం సమీపంలో సర్వే నంబరు 465లో నాలుగు గుంటల్లో భవనం నిర్మించేందుకు పాలకవర్గం తీర్మానం చేసింది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేష్ రెడ్డి, వార్డు సభ్యులు భూక్య రమేష్, గుగులోతు కిషన్, బండి రవిందర్, ప్రమీల, అక్కన్నపేట మాజీ ఎంపిటిసి బండి సమ్మయ్య. తండా వాసులు భూక్య లింగం, రాజు, బానోతు రామో, భూర్య గోవ్య భీమా, వీరన్న, సీతారం, బండి సారయ్య, రాజు య్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

రేబర్తిలో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి సర్పంచ్ నాంపల్లి సవిత చంద్రశేఖర్ సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణం కోసం ప్రభుత్వం 15వ ఫైనాన్స్ నుండి 20 లక్షల నిధులు మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ డాకురి లక్ష్మి వెంకట్ రెడ్డి ,వార్డ్ సభ్యులు గోవిందు రాజు,మల్లారెడ్డి ,మల్లమ్మ, చంద్రమౌళి,ధనంజయ ,పంచాయతి కార్యదర్శి మాధవ్ జాదవ్,పల్లె దవాఖాన డాక్టర్ ప్రతిభ ఏఎన్ఎం మల్లీశ్వరి, ఆశ కార్యకర్తలు యశోద, కనక లక్ష్మీ,కవిత అంగన్వాడీ కార్యకర్తలు జ్యోతి, నిర్మల, అనురాధ పాల్గొన్నారు

ఐసెట్ ధ్రువపత్రాల పరిశీలన

నవతెలంగాణ-నంగునూరు

ఎంబీఏ,ఎంసిఏ కోర్సుల్లో ప్రవేశం కోసం ఐసెట్లో అర్హత సాధించి స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థులకు రాజగోపాల్ పేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ కొనసాగిందని కళాశాల ప్రిన్సిపాల్ సూర్యనారాయణ తెలిపారు. రెండవ రోజు 240 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. అధ్యాపకులు సారంగ పాణి, నితిన్ పవర్, రాజు,శ్రీనివాస్, వైదోయి, జ్యోతి పాల్గొన్నారు,

నిత్యం భయపడి బతుకుతున్నాం

నవ తెలంగాణ రాయపోల్

గత ఐదు సంవత్సరాలుగా భయపడుతూ బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నామని వడ్డేపల్లి గ్రామానికి చెందిన డబుల్ బెడ్ రూమ్ బాధితులు సామాజిక పరివర్తన పాదయాత్ర బృందానికి తమ గోడు వినిపించారని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. దళిత బహుజన ఫ్రంట్, బహుజన క్రాంతి ఆధ్వర్యంలో మోర్చా, రాష్ట్రీయ మూల్ నివాసి సంఘ్ కొనసాగుతున్న పాదయాత్ర సోమవారం రెండవ రోజు రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల క్రితం ప్రారంభించిన డబుల్ బెడ్ రూములు మధ్యలోనే ఆగిపోవడంతో స్లాబ్‌ల కింద నివసిస్తున్న బాధితులను సామాజిక పరివర్తన పాదయాత్ర బృందం పరామర్శించింది. బాధితులు శ్యామల, లక్ష్మి, పోచవ్వ, కిష్టవ తదితరులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు కింద మా గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ లో నిర్మాణము మొదలుపెట్టి ఏడు ఇండ్లకు మాత్రమే స్లాబుల్ పోసి వదిలివేశారని వివరించారు. మిగతా ఇళ్ళకు పిల్లర్లు పొయడానికి సాలకులు బిగించి వదిలేశారన్నారు. వెంటనే పాదయాత్ర బృందం నేత పి.శంకర్ గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఫోన్ చేసి మంచి నీటి కనెక్షన్లను ఇవ్వాలని కోరారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తే నెల రోజులైనా కూలి వేతనాలు రాలేదని మహిళా కూలీలు తెలిపారు. పాదయాత్రలో సురేందర్ సింగ్, వేణుడిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి ,రవి, స్వామి,చిరంజీవి,శ్రీ శైలం, డిబిఎఫ్ రాష్ట్ర నేతలు దాసరి ఎగొండ స్వామి పాల్గొన్నారు.

టీయుడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శిగా కృష్ణా గౌడ్

నవతెలంగాణ-తొగుట

సిద్దిపేట జిల్లా టీయుడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శిగా తొగుట మండలం బంజెరుపల్లికి చెందిన సీనియర్ జర్నలిస్టు అల్వాల కృష్ణాగౌడ్‌ను ఎన్నుకున్నారు.ఆదివారం సిద్దిపేటలో జరిగిన టీయుడబ్ల్యూజే జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులుగా చెరుకు నరేష్ రెడ్డిలు ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం సీనియర్ సభ్యులు జీడిపల్లి రాం రెడ్డి, మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉల్లెంగుల సాయికుమార్, సంఘం సభ్యులు అనిమెల్ల బాలనర్స య్య, జూపల్లి నర్సిం లు,మాదాసు నాగరాజు,ఎండీ. షఫీ,చెరుకు లక్షారెడ్డి,మహేష్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

రుణమాఫీ జమ అయిన రైతులకు కొత్త పంట రుణాలు

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో గల బ్యాంకులో పంట రుణం తీసుకొని చెల్లించని రైతులకు రుణమాఫీ డబ్బులు జమవుతున్నాయని ఇప్పటివరకు మండలంలో 2826 మంది రైతులకు రూ. 13 కోట్లు రుణమాఫీ డబ్బులు జమయ్యాయని మండల వ్యవసాయ అధికారి యు వసంతరావు సోమవారం తెలియజేశారు. రుణమాఫీ అయిన రైతులు తమకు సంబంధించిన బ్యాంకుల్లో పంట రుణాలు పొందొచ్చని తెలియజేశారు.

ఆర్టీసీ అద్దె బస్సును దొంగలించడానికి ప్రయత్నం

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట ఆర్టీసీ డిపో పరిధిలో ఆర్టిసి అద్దె బస్సును దొంగలించడానికి ప్రయత్నించారు గుర్తు తెలియని వ్యక్తులు. బస్సు ఓనర్ స్వామి తెలిపిన వివరాల ప్రకారం తన సొంత బస్సును గత కొంతకాలంగా సిద్దిపేట ఆర్టీసీ డిపోలో అద్దె బస్సుగా నడుపుతున్నారు. రోజువారి మాదిరిగానే ట్రిప్పులు ముగియడంతో ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో బస్సును సిద్దిపేట హౌసింగ్ బోర్డ్ కమాన్ వద్ద పార్కు చేసి డ్రైవర్ ఇంటికి వెళ్లిపోయాడు. ఉదయం 6 గంటలకు వచ్చి చూసేసరికి అక్కడ బస్సు కనిపించలేదు. అసలు బస్సు ఎక్కడకు వెళ్లిందని ఆరా తీస్తున్న సమయంలో సిరిసిల్లాకు చెందిన ఆర్టీసీ సిబ్బంది బస్సు ఓనర్‌కు ఫోన్ చేసి మీ బస్సు జిల్లెల్ల క్రాసింగ్ వద్ద ఉందని చెప్పగా ఓనర్ అక్కడికి వెళ్లి వివరాలు ఆరా తీశారు. తనకు ఆశ్చర్యకరమైన విషయాలు తెలిసినట్లు ఓనర్ తెలిపారు. దొంగిలించడానికి ప్రయత్నించిన వ్యక్తి బస్సును ఎటో తీసుకొని వెళ్లకుండా సిద్దిపేట నుంచి వేములవాడ బస్టాండులో బస్సు నిలిపి అక్కడ ప్రయాణికులను ఎక్కించుకొని సిరిసిల్లా బస్ స్టాప్‌లో డ్రాప్ చేసి అక్కడ ప్రయాణికులను ఎక్కించుకొని సిద్దిపేటకు వస్తుండగా మార్గమధ్యమంలో డీజిల్ అయిపోవడంతో బస్సును వదిలి పోయినట్లు తెలిసిందని ఓనర్ తెలిపారు. బస్సును దొంగలించిన వ్యక్తి తెలియని చోటుకి తీసుకు వెళ్లకుండా బస్టాండ్‌లో పెట్టి ప్రయాణికులను ఎక్కించుకొని ఎందుకు ట్రిప్పులను నడిపినట్లు అర్థం కావడం లేదని అసలు ఇది ఎలా జరిగిందో పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి న్యాయం జరిపించాలని బస్సు ఓనర్ స్వామి కోరారు.

రెవెన్యూ డివిజన్ కోసం ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం

దీక్షలను ప్రారంభించిన జేఏసీ చైర్మన్

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం ఆమరణ నిరాహార దీక్షలకు కూడా సిద్ధమని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్, నాయకులు ఆముదాల మల్లారెడ్డి, మాజీ జెడ్పిటిసిలు దాసరి కళావతి, కొమ్ము నర్సింగరావు, అందె అశోక్ తెలిపారు. చేర్యాలను రెవిన్యూ డివిజన్‌గా ప్రకటించాలని కోరుతూ సోమవారం జేఏసీ ఆధ్వర్యంలో చేర్యాల పట్టణ కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలను జేఏసీ చైర్మన్ పరమేశ్వర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ దీక్షలను చేర్యాల ప్రాంత ప్రజల ఆత్మగౌరవ పోరాటంగా గుర్తించాలని కోరారు. ప్రభుత్వం ఏమాత్రం కాలయాపన, వివక్ష, నిర్లక్ష్యం చేయకుండా ఇప్పటికీ జరిగిన నష్టాన్ని తక్షణమే పూడ్చే కార్యక్రమంలో భాగంగా వెంటనే రెవెన్యూ డివిజన్‌ను ప్రకటించి చేర్యాల ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. చేర్యాల కేంద్రంగా చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూలిమిట్ట మండలాలను కలుపుకుని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని, గత నాలుగైదు సంవత్సరాల నుంచి నిరసన కార్యక్రమాలు, వినతిపత్రాలు, గ్రామ పంచాయతీ తీర్మానాల కాపీలను ప్రభుత్వానికి అందించినప్పటికీ ఎమ్మెల్యేతో పాటు ప్రభుత్వ పెద్దలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అనేది ఈ ప్రాంత అభివృద్ధి మాత్రమే కాదని చేర్యాల ప్రాంతం యొక్క ఔన్నత్యం, విశిష్టత, చేర్యాల ప్రాంత ప్రజల ఆత్మ గౌరవం ఇమిడి ఉన్నదనే అంశం ప్రభుత్వ పెద్దలు గ్రహించాలన్నారు. ఉమ్మడి కరీంనగర్,మెదక్ జిల్లాలలోని కాటారం, రామాయంపేట, తూప్రాన్ మండలాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించి చేర్యాలను ప్రకటించక పోవడంలో అంతర్యం ఏంటని ప్రశ్నించారు. రెవెన్యూ డివిజన్ విషయంలో ప్రజలు రాజకీయపరమైన నిర్ణయం తీసుకొకముందే విపక్షాలకు రాజకీయ అంశంగా మారకముందే ప్రభుత్వం చేర్యాలను వెంటనే రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలన్నారు. ఈ సందర్భంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ దీక్షలకు పలు పార్టీలతో పాటు బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు భీమ లక్ష్మణ్ మద్దతు తెలిపి రెవెన్యూ డివిజన్ అంశాన్ని మంత్రులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కో చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి, జేఏసీ నాయకులు ఉడుముల భాస్కర్ రెడ్డి,రాళ్లబండి శశిధర్, సర్పంచ్ లు కూకట్ల బాలరాజు యాదవ్, ఆలేటి రజిత-యాదగిరి, ఎంపీటీసీ ఇర్రి రాజేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్ చెవిటి లింగం, మంచాల చిరంజీవులు, అవుశర్ల యదయ్య, కూరారం బాలనర్సయ్య, బస్వగల్ల సిద్దయ్య, బొమ్మగోని అంజయ్య గౌడ్, తడక లింగం, బుట్టి సత్యనారాయణ, బుట్టి భిక్షపతి, కొంగరి వెంకట మావో, మంజ మల్లేశం, రాగుల శ్రీనివాస్ రెడ్డి, బిజ్జ రాము, చంద శ్రీకాంత్, మిట్టపల్లి నారాయణరెడ్డి, దాసరి ప్రశాంత్, గూడెపు సుదర్శన్, బండి సుదర్శన్, రామడుగు బాలరాజు, గూడ రాజిరెడ్డి, లకావత్ యాదగిరి, ఆముదాల రంజిత్ రెడ్డి, బండకింది అరుణ్ కుమార్, కొంగరి వెంకట స్వామి, చింతల విజయ్ కుమార్, బద్దిపడగ కృష్ణారెడ్డి, బోయిని మల్లేశం, పచ్చిమడ్ల వెంకటయ్య, మేడిపల్లి చందు, పోతుగంటి ప్రసాద్, కూరెళ్ల యాదగిరి, గొర్రె శ్రీనివాస్, కాశెట్టి ఉపేందర్, నర్ర కేశవులు, మల్లం ప్రదీప్ కుమార్, ఎండి. కరీం, సుంచు సంజయ్, గజ్జల సురేందర్, సత్యరాజ్ పాల్గొన్నారు.

మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

నవ తెలంగాణ-మిరు దొడ్డి

ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని ఎంపీపీ సాయిలు, జెడ్పీటీసీ లక్ష్మీ లింగం అన్నారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన మండల పరిషత్ కార్యాలయాన్ని సోమవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అనుకూలంగా నూతనంగా ప్రభుత్వ కార్యాలయాలను ప్రభుత్వం ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 10 సంవత్సరాల క్రితం శిథిలావస్థలో ఉన్న భవనాన్ని కూల్చివేయడంతో, నూతన కార్యాలయ భవనానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కార్యాలయాలను ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. మంత్రి హరీష్ రావు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో నూతన మండల పరిషత్ కార్యాలయ భవనం నిర్మాణం జరిగిందన్నారు. మండల ప్రజల పక్షాన మంత్రి హరీష్ రావు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, ఎంపీటీసీ నర్సింలు, శ్రీనివాస్, లక్ష్మి, సర్పంచ్ రాములు, వెంకటరెడ్డి, ఎంపీడీవో రాజిరెడ్డి, సూపరింటెండెంట్ నారాయణ, రాధాకృష్ణ బైరయ్య మల్లయ్య పాల్గొన్నారు.

ట్రాఫిక్ రోడ్డు నిబంధనలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటిస్తే 50 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గించవచ్చునని గజ్వేల్ ట్రాఫిక్ సీఐ తిరుపతి అన్నారు. సోమవారం గజ్వేల్ గీతాంజలి స్కూల్ విద్యార్థులకు ప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రతి విద్యార్థిని విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్ చేస్తే చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు. పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేతా ఆదేశానుసారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మైనర్‌డ్రైవింగ్ ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు నడపవద్దని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించిన సిగ్నల్స్ నిబంధనలు ఎలా పాటించాలనే అంశంపై సిగ్నల్స్ చూపిస్తూ అవగాహన కల్పించారు. స్పీడ్ లేజర్ గన్ ఏ విధంగా పనిచేస్తుంది, డ్రంక్ అండ్ డ్రైవ్ మిషన్ ఏ విధంగా పనిచేస్తుంది ప్రాక్టికల్ గా చూపించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ మధుసూదన్ రెడ్డి,అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు, ట్రాఫిక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జీవితంపై విరక్తి చెంది వ్యక్తి మృతి

నవతెలంగాణ దుబ్బాక రూరల్

ఏ పని లేక ఖాళీగా తిరుగుతున్నావ్ కొత్తగా పెళ్లైంది. పని చేసుకుని కుటుంబాన్ని పోషించాలని తల్లిదండ్రులు మందలించడంతో అవమానంగా భావించిన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన దుబ్బాక మండల పరిధిలోని హబ్సిపూర్ సోమవారం చోటు చేసుకుంది. దుబ్బాక ఎస్ఐ గంగరాజు తెలిపిన వివరాల ప్రకారం... హబ్సిపూర్ గ్రామానికి చెందిన గుర్రం ఆనంద్ (29) భార్య భారతి, తల్లిదండ్రులతో కలిసి జీవిస్తున్నాడు. గ్రామంలో దొరికి దొరకని కూలీ పని చేస్తుండేవాడు. గత 5 నెలల క్రితం భారతి తో ఆనంద్ కి వివాహమైంది. ఆ తర్వాత ఏ పని లేకుండా ఇంట్లో ఆనంద్ ఉండటంతో కొత్తగా పెళ్లయింది ఇంట్లో ఉంటే ఎలా ఏదైనా పని చేసుకోమని ఆనంద్‌ని మందలించిన తల్లిదండ్రులతో గొడవపడ్డాడు. ఆవేదనకు గురైన ఆనంద్ సోమవారం పొలం వద్ద వెళ్లి వస్తామని చెప్పి మంగళి బిక్షపతి బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. మతి స్థిమితం లేక జీవితంపై విరక్తి చెందడంతో ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి భార్య భారతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవ తెలంగాణ రాయపోల్

పురుగుల మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని రాంసాగర్ గ్రామానికి చెందిన మైసని కుమార్ (29) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. గత కొద్దిరోజులను క్రితం నుండి కుమార్ మద్యానికి బానిస అయ్యాడు. తరచూ మద్యం సేవించి ఇంటికి వచ్చి భార్య, కుటుంబ సభ్యులతో గొడవలు పడుతుండేవాడు. ఏప్పటిలాగే ఈ నెల 5 వ తేదీన మధ్యాహ్నం మద్యం సేవించడానికి డబ్బులు కావాలని భార్య పావనితో గొడవపడగా, నా దగ్గర డబ్బులు లేవు అని పావని డబ్బులు ఇవ్వకపోయేసరికి, వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి పురుగుల మందు సేవించాడు. అనంతరం కుమార్ పురుగుల మందు సేవించానని స్థానికులకు ఫోన్ ద్వారా సమాచారం అందించడంతో వారి వ్యవసాయ పోలం వద్దకు వెళ్లి కుమార్ ని చికిత్స కోసం హుటాహుటిన గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కుమార్ ఆదివారం రాత్రి మృతి చెందాడు.

బీజేపీలో చేరిన పులిమామిడి రాజు

- సంగారెడ్డి గడ్డపై బీజేపీ జెండా ఎగరేస్తాం
- ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి గడ్డపై బీజేపీ జెండా ఎగరేస్తామని ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం పీఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బీజేపీలో చేరుతున్న సందర్భంగా అంబేద్కర్ స్టేడియంలో విజయ సంకల్ప సభ నిర్వహించారు. ఐబీ నుంచి అంబేద్కర్ స్టేడియం వరకు డప్పు చెప్పులు కోలాటాలు, బోనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల, మేనేజ్మెంట్ హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావులను గజమాలతో సత్కరించారు. పులిమామిడి రాజు తన అనుచరులకు కిషన్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ దేశ అభివృద్ధికి పాటుపడుతున్న నరేంద్ర మోడీ ఆశయాలను గౌరవిస్తూ భారతీయ జనతా పార్టీలో చేరానని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ముదిరాజులకు ఒక్క సీటు ఇవ్వలేదన్నారు. సంగారెడ్డి జిల్లాలో ఐదు నియోజకవర్గాలలో బిజెపి జెండా ఎగరడం ఖాయమన్నారు. కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల, ఈటల రాజేందర్, కిషన్ రెడ్డి, రఘునందన్ రావు మాట్లాడుతూ దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి సీఎం కేసీఆర్ మాట తప్పాడన్నారు. ముదిరాజులు ఆత్మ అభిమానం కలిగినవారన్నారు. సంగారెడ్డి గడ్డపై బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డి, జయశ్రీ, రంగారెడ్డి, పోచారం రాములు విష్ణువర్ధన్ రెడ్డి, శివరాజ్ పాటిల్, విజయ్ పాల్ రెడ్డి, నందీశ్వర్ గౌడ్, కొండాపురం జగన్, శ్రీకాంత్ గౌడ్, బాబు మోహన్, సంగప్ప,శేఖర్, గోదావరి అంజిరెడ్డి, పిట్టల రమేష్ పాల్గొన్నారు.

హంగూ ఆర్భాటమే..

బీజేపీ విజయ్ సంకల్ప సభలో ఖాళీ కుర్చీలే

నవతెలంగాణ-సంగారెడ్డి



పులిమామిడి రాజు బీజేపీలో చేరుతున్న సందర్భంగా సంగారెడ్డిలోని అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన విజయ్ సంకల్ప బహిరంగ సభ ఖాళీ కుర్చీలతో దర్శనమిచ్చింది. హంగూ ఆర్భాటమే తప్ప జన సమీకరణలో పూర్తిగా విఫలం చెందారు. ఓ పక్క ఈటెల రాజేందర్ మాట్లాడుతుండగా జనం లేచి వెళ్లారు. రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కేంద్రమంత్రి పురుషోత్తం రూపాల మాట్లాడక ముందే జనం పల్చబడ్డారు. అనుకున్న స్థాయిలో బిజెపి సభ జరగలేకపోయింది.

వంద ఆరోగ్య మహిళా క్లినిక్‌లు ప్రారంభం

నవ తెలంగాణ - సిద్దిపేట

రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య మహిళా క్లినిక్‌లు మరో 100 సెంటర్లను మంగళవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు ప్రారంభించనున్నారు. సిద్దిపేట జిల్లాలో ప్రస్తుతం 13 సెంటర్లలో ఆరోగ్య మహిళా క్లినిక్ లు ఉన్నాయి. పి హెచ్ సి గట్ల మల్యాల, కోహెడ, కాలకుంట కాలని బస్తి దవాఖాన లో కొత్తగా ఆరోగ్య మహిళా క్లినిక్ సెంటర్లు ప్రారంభం కానున్నాయి. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రల లోని రెఫర్ అయిన మహిళలకు గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి సిద్దిపేట ఒక్కటే రెఫరల్ సెంటర్ లో మాత్రమే సేవలు అందేవి, దూర ప్రాంతాల నుండి రావడానికి ఇబ్బందిగా ఉన్న సమస్యను దృష్టి లోకి తీసుకొని మంత్రి రేపటి నుండి గజ్వేల్ జిల్లా ఆసుపత్రిలో 2 వ ఆరోగ్య మహిళా రెఫరల్ సెంటర్ ను ఏర్పాటు చేసెందుకు అనుమతులు ఇవ్వనున్నారు.

అందుబాటులో యూరియా ఎరువు

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవ్ పూర్ మండలం పరిధిలో రైతులకు సరిపడ యూరియా ఎరువులు అందుబాటులో వుంచడం జరిగినదని మండల వ్యవసాయ ఆధికారి వసంతరావు సోమవారం తెలియజేశారు. రైతులు ఎవరు యూరియా దోరకడంలేదని ఆందోళన పడవద్దన్నారు. మండలంలోని అన్ని ఎరువుల దుకాణాలను సందర్శించి ఈ పాస్ మిషన్, భౌతిక నిల్వలను పరిశీలించారు. మండలంలో ఇప్పటికీ 85 (1890 బస్తాల) మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, కావున రైతులు ఎవరు యూరియా దోరకడం లేదని అధైర్య పడవద్దని తెలిపారు.

ఆటోను ఢీ కొట్టిన కారు

నవ తెలంగాణ-కొండపాక

ఆటోను కారు ఢీకొట్టడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన దుద్దెడ శివారులో కలెక్టర్ కార్యాలయం సమీపంలో రాజీవ్ రహదారిపై సోమవారం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. బందారం దర్గా నుంచి సిద్దిపేటకు వైపు వెళ్తున్న ఆటో యూటర్న్ తీసుకుంటున్న క్రమంలో హైదరాబాద్ నుంచి సిద్దిపేటకు వెళ్తున్న కారు అజాగ్రత్తగా అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ఆటోలో ప్రయాణం చేస్తున్న. బందారం దర్గా స్వీటీ 19 ఆమె తండ్రి రాములుకు గాయాలయ్యాయి. ఇదే సమయంలో హైదరాబాద్ నుంచి సిద్దిపేట వెళుతున్న డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి సంఘటనను చూసి అంబులెన్స్‌లో పంపించే ఏర్పాట్లు చేశారు.108 అంబులెన్స్ సిబ్బంది గణేష్ శ్రీనివాస్ ప్రథమ చికిత్స చేసి సిద్దిపేట ఆసుపత్రిలో చేర్పించారు. స్వీటీ అనే అమ్మాయి కళాశాలలో అడ్మిషన్ పొందడం కోసం వెళ్తుంది. మధ్యలో ఈ ప్రమాదం జరిగింది.

ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

నవ తెలంగాణ-సిద్దిపేట

ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని తహసిల్దార్ దిలీప్ సూచించారు. సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం, ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఫలితంగా, భారత రాజ్యాంగం ద్వారా ఒక మనిషి, ఒక విలువ, ఒక ఓటు సూత్రంతో అందరికీ సమాన విలువైన ఓటు హక్కును ప్రజలకు అందించారన్నారు. 18 సంవత్సరాల కనీస వయసు కలిగిన ప్రతి యువతీ యువకుడు ఓటరుగా తమ పేరును నమోదు చేసుకొని, రాబోయే ఎన్నికల్లో తమకు నచ్చిన అభ్యర్థిని తమ ఓటు ద్వారా ఎన్నుకునే అవకాశాన్ని పొందవచ్చన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.ఎస్ ప్రసాద్, ఎలక్టోరల్ లిట్రసిక్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ కె హుసేన్, ఉపన్యాసకులు డాక్టర్ కే భవాని, డాక్టర్ సుజాత పాల్గొన్నారు.

బ్లడ్ క్యాన్సర్ బాధితురాలు ఆర్థిక చేయూత

నవతెలంగాణ-కొండపాక

బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న చిన్నారికి చైతన్య యూత్ అసోసియేషన్ సభ్యులు ఆర్థిక సహాయం అందించారు. మండల పరిధిలోని దుద్దెడ గ్రామానికి చెందిన పల్లె రవి మౌనికల కుమార్తె అమూల్య శ్రీ బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని సోమవారం చైతన్య యూత్ అసోసియేషన్ సభ్యులు రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించారు. చైతన్య యూత్ అసోసియేషన్ అధ్యక్షులు వైద్యుల నందకుమార్, ప్రధాన కార్యదర్శి గోనె రమేశ్, కోశాధికారి పెద్దంకుల నాగరాజు, గౌరవ సలహాదారు గోనె శ్రీనివాస్, సభ్యులు జగదీశ్వర్, భాస్కర్, అనిల్ కుమార్,గున్నాల వెంకటేశ్, శీలం రాజు, స్వామిచరణ్ ,పబ్బోజు శివ, సాయికిరణ్ పాల్గొన్నారు.

ఇంకుడు గుంత పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలోని వైకుంఠదామంలో జాతీయ ఉపాధి హామీ చట్టంలో మంజూరైన సామూహిక ఇంకుడు గుంత పనులను సర్పంచ్ జనార్దన్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని వైకుంఠ దామంలో మురుగునీరు రావడంతో జాతీయ ఉపాధి హామీ చట్టంలో 60 వేలతో ఇంకుడు గుంత నిర్మాణం కోసం శంకుస్థాపన చేసినట్లు ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ఈసీ పరశురాం, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, టిఏలు, తదితరులు పాల్గొన్నారు

ఎస్సై షేక్ యూనిస్ అహ్మద్ అలీ

నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు ఎస్సైగా షేక్ యూనిస్ అహ్మద్ అలీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బదిలీల్లో భాగంగా కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం నుంచి మద్దూరు ఎస్సైగా బదిలీపై వచ్చినట్లు ఆయన తెలిపారు. మద్దూరు దూల్మిట్ట మండల ప్రజా ప్రతినిధులు ప్రజల సహకారంతో శాంతిభద్రతల రక్షణకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

రేపు మత్స్యకారుల సదస్సు

నవతెలంగాణ-బెజ్జంకి

మానకొండూర్ మండల కేంద్రంలోని పంక్షన్ హాల్‌లో ఈ నెల 13న నిర్వహించనున్న మత్స్యకారుల చైతన్య సదస్సును విజయవంతం చేయాలని మత్స్యకారుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు పెసరు కుమారస్వామి కోరారు. సోమవారం మండల కేంద్రంలోని పెద్దమ్మ దేవాలయ అవరణం వద్ద ముధిరాజ్ సంఘం మండలాధ్యక్షుడు అక్కరవేణి పోచయ్య అధ్వర్యంలో నిర్వహించిన ముధిరాజ్ సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశానికి కుమారస్వామి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

ఎంపీపీ కార్యాలయం ప్రారంభోత్సవానికి కనబడని సర్పంచులు

నవతెలంగాణ మిరుదొడ్డి: మండల పరిషత్ కార్యాలయ ప్రారంభోత్సవానికి సర్పంచులు ఎక్కడ కూడా కనబడలేదు. మండల పరిషత్ నిర్వహించే విధుల్లో సర్పంచులు ఒక భాగమై ఉండగా సోమవారం ప్రారంభోత్సవం చేసిన మండల పరిషత్ కార్యాలయానికి సర్పంచ్‌లు దూరంగా ఉండడంతో ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలకు ప్రథమ పౌరులైన సర్పంచులు మండల పరిషత్ కార్యాలయం ప్రారంభోత్సవానికి వెళ్లకపోవడమేందని ప్రజలు అయోమయంలో పడ్డారు. దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యే రఘునందన్ రావు ప్రతిపక్షం కావడంతో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అధికార పార్టీ నాయకులతో కలిసిమెలిసి ఉంటూ అందరినీ ఏకం చేయాలని ఉద్దేశంతో ఉంటే మొదటి మండలం మాత్రం గ్రూప్ రాజకీయాలతో ప్రారంభమైంది.

ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించాలి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ

నవ తెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని 29 ఏళ్లుగా మాటలు చెబుతూ ఆచరణలో మోసం చేసిన బిజెపి మాదిగలకు చిరకాల ద్రోహిగా మిగిలిపోతుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ఈ నెల 18 జరుగుతున్న ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ఆమోదించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిద్దిపేట జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ముంద్రాతి కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష ప్రారంభమైంది. ఈ దీక్షను ప్రారంభించిన గోవింద నరేష్



మాదిగ మాట్లాడుతూ బీజేపీ మాటలు కోటలు దాటుతాయి, ఆచరణ మాత్రం అడుగు కూడా ముందుకు పడన్నారు. వర్గీకరణ చేయకపోతే దక్షిణ భారతదేశంలో ఉన్న కోట్లాదిమంది మాదిగ ప్రజలు బిజెపి శాశ్వతంగా దూరమవుతారన్నారు. తెలంగాణలో ఉన్న నాలుగు ఎంపీ పదవులు కూడా కోల్పోతారన్నారు. వర్గీకరణ సాధన కోసం ఉద్యమం ఆగదని అన్నారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు తీసుకొచ్చి ఇచ్చిన మాటను బిజెపి నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మైసరాములు మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్క పల్లి రాజు, మహాజన సోషలిస్టు పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పేర్కా పర్శరాములు,మాదిగ విద్యార్థి సమాఖ్య జిల్లా ఇంచార్జి సామ్రాట్ ప్రకాష్, సీనియర్ నేత కొలిమి మల్లేష్,పోతగళ్ళా లింగం , దకాని యాదగిరి,ప్రశాంత్, రాజు, విజయ్, తదితులున్నారు.

అంబేద్కర్ కలలను నిజం చేస్తున్న కేసీఆర్

గజ్వేల్ మండల జెడ్పీటీసీ పంగ మల్లేశం



నవతెలంగాణ-గజ్వేల్

బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ కలలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిజం చేస్తున్నారని గజ్వేల్ మండల జెడ్పీటీసీ పంగ మల్లేశం అన్నారు. సోమవారం గజ్వేల్ మండలం పిడిచెడ్ గ్రామంలో అంబేద్కర్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత గజ్వేల్ మండలంతో పాటు గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. మంత్రి హరీష్ రావు, ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి గజ్వేల్ మండల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టడం వల్ల ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామంలో పిడిచెడు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం నిర్మాణానికి అందరూ సహకరించాలని ఆయన కోరారు. గ్రామముఖ ద్వారం వద్ద ఏర్పాటు చేస్తున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు రమేష్, ఉపాధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, సంఘం సభ్యులు నీలయ్య, ప్రభాకర్, స్వామి, భాను ప్రసాద్, రవి తదితరులు పాల్గొన్నారు.

బాధితున్ని పరామర్శించిన మండల నాయకులు



నవతెలంగాణ-తొగుట

మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన ఎంగలి లింగం ఆదివారం రోడ్డు ప్రమాదంలో కాలు విరిగింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జిడిపల్లి రాంరెడ్డి సోమవారం సిద్దిపేటలోని శుశ్రుత ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నా బాధితున్ని పరామర్శించారు. మనోధైర్యం కల్పించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు డాక్టర్ మురళీ కృష్ణ తో మాట్లాడారు.

మృతుడి కుటుంబానికి సాయం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి కొలుగురి వీరయ్య అనే వృద్ధుడు అనారోగ్యం తో మరణించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గద్దుల రమేష్ వారి కుటుంబాన్ని పరామర్శించి, దహన సంస్కారాల కోసం రూ.5000లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎవరు మరణించిన తప్పనిసరిగా రూ.5000లు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, మంద కొమురయ్య, కోలుగురి మల్లయ్య, కొలుగూరి మైసయ్య, హనుమంతు, కనుకయ్య, రాజయ్య శ్రీను, అజయ్, రాజేష్, నాగరాజ్, కారోబార్ పరుశురాం, సిబ్బంది శ్రీను, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సంగుపల్లిలోని ద్వారక వెంచర్‌లో నూతన గృహ ప్రవేశానికి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి పాల్గొన్నారు. సోమవారం వెంచర్‌లో మల్లేశం దంపతులను నూతన గృహప్రవేశం చేశారు. అనంతరం దంపతులను చైర్మన్ శాలువాతో సన్మానించి, ఆశీర్వదించారు. గృహంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు ఆరిఫ్, విష్ణు, కొమురవెల్లి ప్రవీణ్, వెంకటేష్, వినయ్ రెడ్డి, మల్లేశం కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన గజ్వేల్‌ను ఏర్పాటు చేస్తాం

నవ తెలంగాణ- గజ్వేల్

ఆరోగ్యవంతమైన గజ్వేల్‌ను తీర్చిదిద్దాలని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. సోమవారం ముఖ్యమంత్రి మినీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం వైద్యరంగంతో పాటు ఆరోగ్య గజ్వేల్ గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి లక్ష్యమని ఆయన అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో గజ్వేల్ మున్సిపాలిటీ, తూప్రాన్ మున్సిపాలిటీ, ప్రజల అవసరాల నిమిత్తం ,ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూస్తున్నమన్నారు.



ప్రజలు ఆరోగ్యంగా ఉండడానికి గజ్వేల్ మున్సిపాలిటీకి తూప్రాన్ మున్సిపాలిటీకి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను , ఒక్కొక్క ఆరోగ్య ప్రాథమిక కేంద్రానికి 1 కోటి43 లక్షల రూపాయలతో మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కి కృతజ్ఞతలు తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రానికి రోల్ మోడల్ గా మారిందన్నారు. అభివృద్ధికి అన్ని రకాలుగా సాయం అందిస్తున్నామన్నారు..

ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి నేత్ర దానం



నవతెలంగాణ వర్గల్

మండలంలోని మజీద్ పల్లి గ్రామానికి చెందిన బబ్బూరి రాజు గౌడ్ (38) బ్రెయిన్ స్ట్రోక్ తో ఆదివారం రోజున గాంధీ ఆసుపత్రిలో మరణించాడు. మృతుడి నేత్రాలను ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి దానం చేసినట్లు మృతుడి కుటుంబసభ్యులు తెలిపారు. చిన్న వయసులో మృతి చెందిన తన తమ్ముడి కళ్ళతో మరొకరికి చూపు లభిస్తుందని మృతుడి సోదరుడు శివరాం గౌడ్ అన్నారు.

పేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి కొండంత అండ

గత ప్రభుత్వాలు పేదల సంక్షేమం మరిచారు
హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కళ్యాణ లక్ష్మి పథకం పేద కుటుంబాలకు కొండంత అండ అని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. సోమవారం హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో హుస్నాబాద్ అక్కన్నపేట మండలాల కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే సతీష్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హుస్నాబాద్ మండల పరిధిలోని 35మంది లబ్ధిదారులకు 35లక్షల 4 వేల60 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, అక్కన్నపేట మండలంలో 20 మంది లబ్ధిదారులకు 20 లక్షల 2 వేల320 రూపాయల కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశామన్నారు. హుస్నాబాద్ మండలంలో ఇప్పటి వరకు 1621 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 15 కోట్ల 43 లక్షల 74 వేల36 రూపాయల చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అక్కన్నపేట మండలంలో 1598 మంది లబ్ధిదారులకు 10 కోట్ల 76 లక్షల 50వేల రూపాయల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం పని చేస్తుందని స్పష్టం చేశారు.తెలంగాణ లో పెళ్లి చేసుకునే ఆడపిల్లలకు మేనమామ కట్నంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని ఉన్నారు. పేద మధ్య తరగతి కుటుంబాలకు పెళ్లి ఖర్చులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఒక లక్ష నూట పదహారు రూపాయలు ఎంతగానో ఉపయోగపడుతుందని, పేదింటి ఆడబిడ్డల పెండ్లిళ్ల భారం కావొద్దనే సీఎం కేసీఆర్ ఈ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఆసరా ఫించన్ , రైతుల కోసం రైతుబంధు. రైతు భీమా, 24 గంటలు ఉచిత కరెంట్ ,



షాదీ ముబారక్ , కళ్యాణ లక్ష్మి వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం గురించి ఆలోచించలేదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కళ్యాణ లక్ష్మి, ఆసరా పెన్షన్లు, రైతుబంధు, రైతు బీమా, 24గంటల ఉచిత కరెంటు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ రాజారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి, ఎంపీపీలు లకావత్ మానస సుభాష్, మాలోతు లక్ష్మీ బిల్లు నాయక్, జెడ్పిటిసి భూక్యమంగా శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రమాదకర గుంతలు పూడ్చిన ఆటో డ్రైవర్లు

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్ : హుస్నాబాద్ మండలంలోని గాంధీనగర్, తోటపల్లి గ్రామాలలోని ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా మారిన గుంతలను సోమవారం హుస్నాబాద్ జాన్ విల్సన్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శ్రమదానంతో పూడ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ చింతల ఐలయ్య సెక్రటరీ చుంచు అనిలకుమార్, సభ్యులు.పోలు సంపత్, పుదరి సతీష్, రాయికుంట మహేష్. పోలు సునీల్ ,గుళ్ల రఘు, దాసరి రఘు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు జై కొట్టిన తిమ్మారెడ్డిపల్లి ముదిరాజ్ గౌడ సంఘం

నవ తెలంగాణ కొండపాక : గజ్వేల్ నియోజకవర్గం నుంచి పోటీ చేసే కేసిఆర్ కు పూర్తి మద్దతునిస్తూ కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ గౌడ సంఘం సభ్యులు ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. తీర్మాన కాపీలను మంత్రి హరీష్ రావు కు అందజేశారు. తమ గ్రామంలోని ఓట్ల అన్నింటిని కెసిఆర్ కె వేస్తామని తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, ఆత్మ కమిటీ డైరెక్టర్, ముదిరాజ్ సంఘం యూత్ మండల అధ్యక్షులు సున్నం భాస్కర్, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కాశిరెడ్డి మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ బూరుగోజు బాల బ్రహ్మం, సీనియర్ నాయకులు అనంతుల నరేందర్, అంబటి భాను చందర్ గౌడ్, వార్డు సభ్యులు సాధుపల్లి కనకసేన, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కోలా స్వామి, గౌడ సంఘం అధ్యక్షులు ఘనమైన కనకయ్య గౌడ్, ఉపాధ్యక్షులు సాదుపల్లి నర్సింలు గౌడ్ ,ట్కతుబంధు సమితి అధ్యక్షులు పిట్ల దర్గయ్య, సాదు పల్లి కిష్టయ్య, పాండుగౌడ్ తో పాటు ముదిరాజ్ సంఘం సభ్యులు మరియు గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

తాళ్ళపల్లి యువతకు లెర్నింగ్ లైసెన్సులు పంపిణీ

నవతెలంగాణ-దుబ్బాక రూరల్ : దుబ్బాక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు తాళ్లపల్లి గ్రామానికి చెందిన 25 మందికి యువతకు సోమవారం ఉచిత లెర్నింగ్ లైసెన్సులను బీజేపీ నాయకులు గొపరి యాదగిరి అందజేశారు. అదేవిధంగా చిట్టాపూర్ గ్రామానికి చెందిన 49 మంది అర్హులకు సిద్దిపేట ఆర్టీవో కార్యాలయంలో ఉచిత లైసెన్స్ పత్రాలను బీజేపీ నాయకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో బీజేపీ 6 కార్యక్రమాల ముఖ్య ప్రముఖ్ పూర్ణ, 57వబూత్ అధ్యక్షుడు మొనగరి సంతోష్,58వబూత్ అధ్యక్షుడు ఇరుకోటి పర్ష రాములు,57వ జనరల్ సెక్రటరీ జంగి సాయి కుమార్,58వ జనరల్ సెక్రటరీ గుజ్జెటి బాలకిషన్, 57వ యువ ప్రముఖ్ ఎదగని రాజు తదితరులు ఉన్నారు.

బాట లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న సర్పంచ్

నవతెలంగాణ-మర్కుక్ : మండలంలోని గణేష్ పల్లి గ్రామ శివారులో గల బాట లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని అంగడి కిష్టాపూర్ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్ సోమవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసంలో చివరి వారం కావడం స్వామి దర్శించుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం తమవంతు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వకులు సర్పంచును శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మోహన్ పంతులు,శ్రీనివాస్,సతీష్,మణికంఠ,తదితరులున్నారు

వయోజనులైన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ కొండపాక : ఓటు హక్కు ఎంతో విలువైనదని 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని కొండపాక తహసిల్దార్ చల్ల శ్రీనివాస్ అన్నారు. కొండపాకలోని మోడల్ స్కూల్, సత్యసాయి కళాశాల, జూనియర్ కళాశాల తదితర విద్యాసంస్థల్లో సోమవారం ఓటర్ నమోదు పై అవగాహన కల్పించారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-చేర్యాల : మద్దూరు మండల కేంద్రానికి చెందిన రాచకొండ ప్రభు-కవిత లది నిరుపేద కుటుంబం కావడంతో జీవనోపాధి కోసం హైదరాబాద్ కు వలస వెళ్లి కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.ఇటీవల కవితకు అకస్మాత్తుగా ఆరోగ్యం క్షీణించడంతో ఆసుపత్రికి తరలించే లోపు మృతి చెందింది. సొంత గ్రామం మద్దూరు లో నివాసం లేకపోవడంతో తన తల్లిగారి గ్రామం అయిన చేర్యాల మండలం చుంచనకోటలో దహన సంస్కారాలు నిర్వహించినట్లు చుంచనకోట ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ తాంద్ర నవీన్ రెడ్డి సోమవారం తెలిపారు.ఈ విషయాన్ని వైస్ ఎంపీపీ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి కి సమాచారం అందించడం తో వెంటనే స్పందించి మానవతా దృక్పథంతో రూ.10 వేల ఆర్థిక సాయాన్ని వైస్ ఎంపీపీ ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆదిరాజు, పొట్టి నాగయ్య, పెద్దల్లో లింగయ్య, జంగని మహేష్, చీర్ల నర్సింలు, లచ్చినారి, పండుగ మహేష్, లక్ష్మినర్సు, పోశయ్య, బింగి రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

నూతన పంచాయతీరాజ్ డివిజన్ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట మండలం లోని ఎంపీపీ ఆఫీస్ ప్రాంగణంలో నూతన పంచాయత్ రాజ్ డివిజన్ ఆఫీసు రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ చింత ప్రభాకర్ సోమవారం ప్రారంభి ంచారు. సదాశివపేట, కొండాపూర్ మండలాలను కలుపుకొని ఈ ఆఫీసు ప్రజా ప్రతినిధులకు చాలా ఉపయోగ పడు తుందని.. ప్రతి పనికి సంగారెడ్డి వెళ్లకుండా ఇక్కడనే ఆఫీస్ పనులు పూర్తి చేసుకోవచ్చని చింతా ప్రభాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జగదీశ్వర్, ఎంపీపీ తొంట యాదమ్మ కిష్టయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ సడాకుల కృప కుమార్, వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, కొండాపూర్ ఎంపీపీ మనోజ్‌రెడ్డి, కొండాపూర్ జెడ్పిటిసి నాగలక్ష్మి, పండరి, సదాశిపేట రైతుబంధు అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, సొసైటీ చైర్మెన్ రత్నాకర్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న వరప్రసాద్ రెడ్డి



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఆహ్వానం మేరకు వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రారం భోత్సవంలో బీఆర్టీయూ రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ప్రజలం తా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. పూజ కార్యక్రమాలు అనంతరం వేద పండితుల ఆశీర్వచ నాలు అందుకు న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మెన్ గండ్ర జ్యోతి, గండ్ర గౌతమ్, మహేష్ యాదవ్, వాసు, శంకర్ , నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నరేందర్ గౌడ్



నవతెలంగాణ-జిన్నారం

మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా యనగండ్ల నరేందర్ నియామకమయ్యారు. ఈ మేరకు మండల కేంద్రమైన జిన్నారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మం డల పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ నేతృత్వంలో జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్, ఎంపీపీ ఉపాధ్యక్షులు గంగు రమేష్, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ సమక్షంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నరేందర్ గౌడ్‌కు యువజన కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలను అప్పగించారు. ఈ కార్యక్రమంలో అండూర్ పంతులు సత్య నారాయణ, పలువురు నేతలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నరేందర్ గౌడ్‌ను అభినందించారు.

జూనియర్ నేషనల్ రెజ్లింగ్ పోటీలో రజతం



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ పెద్ద కుమారుడు అభిషేక్‌గౌడ్ కొడుకు మహదేవ్ గౌడ్ హర్యానాలో ఈనెల 8 నుంచి 11 వరకూ జరిగిన సబ్ జూనియర్ నేషనల్ రెజ్లింగ్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచి రజతం సాధిం చాడు.హర్యానా ఎంపీ భూషణ్ శరణ్‌సింగ్ చేతుల మీదుగా మహదేవగౌడ్ సోమ వారం రజత పతకం అందుకున్నాడు. నందీశ్వర్‌గౌడ్ మాట్లా డుతూ తన మనవడు రెజ్లింగ్ లో రజతం సాధించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. మరిన్ని విజయాలు సాధించి పటాన్‌చెరు నియోజకవర్గానికి తెలంగాణ రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-అమీన్‌పూర్

నిరుపేద కుటుంబాలకు ఆడపిల్లల వివాహం భారం కా కూడదన్న సమున్నత లక్ష్యంతో సీఎం కేసీఆర్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకా లను ప్రవేశ పెట్టారని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండు రంగారెడ్డి, జెడ్పీటీసీ గంగుల సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం అమీన్‌పూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. అమీన్పూర్ మున్సిపాలిటీతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన తొమ్మిది మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన తొమ్మిది లక్షల రూపాయల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఎమ్మెల్యే గూడెం మహి పాల్ రెడ్డి సహాయ సహకారాలతో.. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ దేవానంద్, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రసిద్ధ పర్యాటక కేంద్రంగా సింగూరును తీర్చిదిద్దుతాం

- ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్
- రూ.5కోట్ల50లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- కాంగ్రెసోళ్లే మిమ్మల్ని ఛీ కొడుతున్నరు
- సీఎం కేసీఆర్‌ను విమర్శించే స్థాయి దామోదర్‌కు లేదు
- మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం



నవతెలంగాణ-మునిపల్లి

రాష్ట్రంలో ప్రసిద్ధ పర్యాటక కేంద్రంగా సింగూరు ప్రాజెక్టు పరిసర ప్రాంతాన్ని తీర్చిదిద్దుతామని అందోలు శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ అన్నారు. బుదేరా నుండి సింగూరు ప్రాజెక్టు వరకు గల రోడ్డు మరమ్మతు పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సింగూరు ప్రాజెక్టు పరిసర ప్రాంతానికి కర్ణాటక మహారాష్ట్ర నుండి పర్యాటకులు వస్తున్నందున రోడ్డును యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు పను లను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా బేలూరు నుండి ఛీలపల్లి వరకు, తక్కడపల్లి నుండి లోనికుర్దు వరకు, మునిపల్లి నుండి చందా పూర్ వరకు రోడ్లు వెంటనే ప్రారంభిస్తామన్నారు. మేళసంఘం వద్ద బ్రిడ్జి నిర్మాణ పనుల కోసం నిధులు మంజూరు అయ్యాయాన్ని త్వరలోనే ఆ పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ సం దర్భంగా సోమవారం నాడు మునిపల్లి మండలం బుసారె డ్డిపల్లి నుంచి మునిపల్లి చౌరస్తా వరకు పంచాయతీరాజ్ రూ.4కోట్ల50లక్షల నిధులతో బీటీ రోడ్డు పనులకు, మునిపల్లిలో సీసీ రోడ్డు పనులు, మన ఊరు మన బడి కింద రూ.కోటితో పాఠశాలలో చేపట్టే అభివృద్ధి పనులకు శంకు స్థాపనలు చేశారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే మిమ్మల్ని ఛీ కొడుతున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్‌ను ఉద్దేశించి అన్నారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా.. రాబోయే ఎన్నికల్లో గెలిచేది తానేనని ధీమా వ్యక్తం చేశారు. తాను నాలుగేళ్ల పాలనలో రూ.13 కోట్లతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు గుర్తు చేశారు. గ్రామాలను అభివృద్ధి చేస్తుంటే అడ్డుకునేందుకు దామో దర్ రాజనర్సింహ్మ ప్రయత్నిస్తున్నారన్నారు. అలాంటిదే జోగిపేటలో అతి పెద్ద గోడౌన్ నిర్మించేందుకు కృషి చేస్తుంటే దానిని అడ్డుక ునేందుకు స్టే తీసుకవచ్చారని, లింగంపల్లి గ్రామ సమీప ంలో ఏర్పాటు చేసే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను అడ్డుకు నేందుకు కోర్టుకు వెళ్లాంన్నారు. ఇలా ప్రజల బాగోగుల కోసం అభివృద్ధి చేస్తుంటే కోర్టుకు వెళ్లి అడ్డుక ంటున్నది.. నీవు కాదా అని దామోదర్‌ను ప్రశ్నించారు. అలాగే భూక బ్జాలు చేశారని తమ కుటుంబంపై వస్తున్న ఆరోపణలను నిరూపిస్తే ఏ చర్చకైనా సిద్దమని సవాల్ విసిరారు. ఆరోపణలు రుజువు చేయకుంటే నేలకు ముక్కు రాస్తావా అని దామోదర్‌ను ప్రశ్నించారు. గత కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధిపై శ్వేతపత్రాన్ని విడుదల రాజనర్సింహ విడు దల చేయాలని.. తాను చేసిన అబివృద్ధిపై శ్వేత పత్రాన్ని విడుదల చేస్తానన్నారు. అందులో అభివృద్ధి ఎవరో చేశారో ప్రజలకే తెలుస్తుందన్నారు. అదే విధంగా మునిపల్లి నుంచి బుసారెడ్డిపల్లి (సింగూరు రోడ్డు) వరకు రోడ్డు పనులు పూర్తి అయితే సింగూరు ప్రాజెక్టు టూరింజంగా మారే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా అభివృద్ధికి సహకరించాలి తప్ప.. ఆరోపణలు చేసి అభివృద్ధిని అడ్డుకోవద్దని హితవు పలికారు. ఈ సమావేశంలో ఎంపీపీ శైలజ, జడ్పీటీసీ మీనాక్షి, బీఆ ర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్, మండల అధ్యక్షుడు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి శశికుమార్, సర్పంచులు రమేష్, స్వప్న, శ్రీనివాస్, శంకర్, ఎంపీటీసీలు శివకుమార్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఇష్టారీతిన భవన నిర్మాణాలకు అనుమతులు

- 6 ఎకరాల పై చిలుకు భూమిలో 63 భవన నిర్మాణాలు
- ఇంటికి లక్ష చొప్పన వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు



నవతెలంగాణ-గుమ్మడిదల

మండల పరిధిలోని అన్నారంలో ఇష్టారీతిన భవన నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారని.. దీంతో గ్రామంలోని ప్రకృతి వనం 199 సర్వే నంబర్ గల 6 ఎకరాలు పై చిలుకు భూమిలో 63 భవన నిర్మాణాలు జరిగాయని స్థానికులు చెబుతున్నారు. అలాగే వెంకట్ సాయి వెంచర్‌లో ఒక్కో భవనానికి లక్ష చొప్పున వసూళ్లకు పాల్పడుతూ.. అనుమతులు ఇస్తున్నట్టు స్తానికంగా పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయమై సంబంధిత పంచాయతీ కార్యదర్శి వివరణ కోరగా.. తాను విధుల్లో చేరినప్పటి నుం చి ఇప్పటి వరకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని.. అద నంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను నిలిపి వేయాలని పంచాయతీ జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాలతో నోటీసులు కూడా జారీ చేశామన్నారు. ఇదే విషయమై ఎంపీవో దయాకర్‌రావును ఫోన్‌లో వివరణ కోసం ప్రయత్నించగా.. అందుబాటులోకి రాలేదు. కాగా అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుక ోని.. వసూళ్లకు పాల్పడుతూ ఇంటి అనుమతులు ఇస్తున్న అ ధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో నీలం మధు



నవతెలంగాణ-గుమ్మడిదల

శ్రావణమాసం సందర్భంగా మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో పోచమ్మ తల్లికి ఘనంగా బోనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ హాజరు కాగా.. ఆయనకు మహిళలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కనకరాజు,యాదగిరి,అశోక్, అర్జున్, సందీప్, సంతోష్, శేఖర్, గణేష్, కృష్ణ, వెంకట్, అరుణ్, ప్రశాంత్, శివ, శ్రీకాంత్, భాస్కర్, బాల కృష్ణ, గారెల మల్లేష్,గోపాల్, వీరెష్, వెంకటేశ్, శంకర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

జంగంపేటలో భక్తుల సౌకర్యార్థం షెడ్డు నిర్మాణం



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని జంగంపేట పంచాయతీలో గల స్థానిక రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకరార్థమై ఎమ్మెల్యే జీఎంఆర్ సొంత నిధులు రూ.5 లక్షల వ్యయంతో ఓ ప్రత్యేకమైన షెడ్డును నిర్మిస్తున్నట్టు జంగంపేట పంచాయతీ పాలకవర్గం, ఆలయ కమిటీ బృందం ప్రకటించారు. ఈ మేరకు సోమవారం దేవాల యం వద్ద భక్తుల వసతి కోసం నిర్మించ తలపెట్టిన షెడ్డుకు భూమిపూజ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో షెడ్డు నిర్మాణం కోసం బీఆర్ఎస్ రాష్ట్ర నేత వెంకటేష్ గౌడ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేయడంతో.. వెంటనే స్పందించి నిదులు ప్రకటించి భూమి పూజ కార్యక్రమాలు చేపట్టాలని సూచించడం సంతోషంగా ఉందంటూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జోగు వెంకటయ్య, ఉపసర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ శంకర్ రెడ్డి, వార్డు సభ్యులు శంకరప్ప నర్సారెడ్డి, దుర్గయ్య, నర్సింలు మల్లారెడ్డి, ఈశ్వరయ్య గ్రామస్తులు పలువురు భక్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్టేజి నిర్మాణానికి పూర్వ అధ్యాపకుల విరాళం



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్టేజి నిర్మాణానికి పూర్వ అధ్యాపకులు లక్షా పదివేల విరాళాన్ని అందించారని కళాశాల ప్రిన్సిపల్ సుమ రాణి తెలిపారు. గత కొన్నేండ్లుగా స్థానిక జూనియర్ డిగ్రీ కళాశాలలో విద్యను బోధించిన అధ్యాపకులు ప్రిన్సిపల్స్ రిటైర్డ్ అయిన వారు కళాశాలలో స్టేజి నిర్మాణం కోసం రూ.1,10,000 చెక్కును అందించారన్నారు. మరికొంత మంది అధ్యాపకులు మరో రూ.90 వేలు ఇచ్చేందుకు హామీ ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ దాతలను పూలమాల శాలువాలతో సన్మానించారు. కళాశాల విద్యార్థులు పూర్వ అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రిన్సిపల్స్, అధ్యాపకులు గోవింద్ రెడ్డి, చంద్రమౌళి, ఆనందయ్య, సుగుణ చారి, దశరథ్ ,వివిఎస్ ప్రసాద్, వెంకటేష్, వెంకటేశ్వరరెడ్డి, శంకర్ నాయక్, బషీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రవీణ్ అంతక్రియల్లో పాల్గొన్న చంద్రశేఖర్‌రెడ్డి



నవతెలంగాణ-కంగ్టి

మండల కేంద్రమైన కంగ్టిలో కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు హాలిగే ప్రవీణ్ అకాల మరణం చెందారు. ఈ విషయం తెలిసి డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్రెడ్డి ప్రవీణ్‌కు నివాళ్లర్పించారు. అనతి కాలంలోనే పార్టీ కోసం అనేక సేవలు అందించి.. అందరి మన్ననలు పొందిన వ్యక్తి దూరమవడం బాధాకరమన్నారు. చిన్న వయసులోనే యువ నాయకుడు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలు ముకున్నాయి. ఈ కార్యక్రమంలో కర్ణం శ్రీనివాష్, కాలే రాజు, శ్రీనివాస్‌రెడ్డి, సిర్గాపూర్ కృష్ణ, రాజా రాం తాండా పరుశరామ్ తదితరులు పాల్గొన్నారు.